


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 132 పేజీలు: 10+4 వెల: 6.50


మోడీ సర్కారులో ఏడుగురు మహిళా మంత్రులు

షేక్ హసీనాతో సోనియా కుటుంబం భేటీ

5లో

## పంట రుణమాఫీకి విధివిధానాలు



### పూర్తి డేటా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

### ఆగస్టు 15లోగా కచ్చితంగా అమలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్10:** రుణమాఫీకి సంబంధించి విధివిధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. పంట రుణమాఫీ,ఇతర అంశాలపై వ్యవసాయ,సహకార శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. రూ.2లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. పూర్తి స్థాయిలో బ్యాంకర్ల నుంచి రైతుల వివరాలు సేకరించి అర్హులను గుర్తించాలని తెలిపారు. కటాఫ్ డేట్ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా,పిఏసీఎస్ నుంచి పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలను అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసేందుకు పూర్తి స్థాయి వివరాలతో పాటు అవసరమైన అంచనా వ్యయాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. రుణమాఫీకి సంబంధించి విధివిధానాలను రూపొందించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ఆగస్టు 15లోగా పంట రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి అధికారులకు తేల్చి చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## హరీష్‌కు కీలక బాధ్యతలు?

### కెటిఆర్‌ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ నుంచి మార్చే అవకాశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్10:** బిఆర్ఎస్ ప్రక్షాళన దిశగా ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కసరత్తు ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లోనూ భారీ ఎదురు దెబ్బ తగిలింది. కాంగ్రెస్, బిజెపి ఎనిమిది స్థానాలు చొప్పున గెలిచాయి. కెసిఆర్ సొంత

>>7



సోమవారం ఢిల్లీలో సమావేశమైన కేంద్ర కేబినెట్

## దేశంలో అదనంగా 3 కోట్ల పక్కా ఇళ్లు

## కొత్త కేబినెట్ ఆమోదం

### కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాగా 1,39,751 కోట్లు విడుదల

### ప్రధాని మోడీ 3.0 మంత్రివర్గం తొలి భేటీ

**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధాన మంత్రిగా మూడోసారి పాలనపగ్గాలు చేపట్టిన తర్వాత తొలిఫైలు పిఎంకిసాన్ సమ్మాన్‌నిధిపై సంతకం చేసిన మోడీ అనంతరం మొట్టమొదటి కేబినెట్‌సమావేశం నిర్వహించారు. 20 వేల కోట్లరూపాయలు 18వ విడత పిఎంకిసాన్‌కింద రైతులకు చెల్లించేందుకు విడుదలచేసారు. తర్వాత జరిగిన కేబినెట్ సమీక్షలో దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద అదనంగా మూడుకోట్లగ్రామీణ,పట్టణస్థాయిలో ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. అందుబాటులో పక్కా గృహాలను సామాన్య ప్రజలకు అందించాలన్నదే తమ లక్ష్యంగా మోడీ చెప్పారు. అర్హత కలిగిన కుటుంబాలు పెరుగుతున్నందున అదనంగా మరో మూడు కోట్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రికి లోక్‌కల్యాణ్ మార్గ్‌లో ఉన్న నివాసంలో తొలికేబినెట్ భేటీ జరిగింది. 2015-16 నుంచి కేంద్రం పక్కాగృహనిర్మాణ పథకాన్ని ప్రోత్సహిస్తోంది. అర్హత కలిగిన పట్టణ గ్రామీణ కుటుంబాలకు ఇళ్లను నిర్మించి కనీసవసతులు వారికికల్పించే లక్ష్యంతో ఈపథకం

>>2

## 'పిఎం కిసాన్ నిధి'పై మోడీ తొలి సంతకం



ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తున్న మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 10:** మూడోసారి బాధ్యతలు స్వీకరించిన నరేంద్రమోడీ తొలిసంతకం చేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లోని పీఎంఓ కార్యాలయంలో మూడో దఫా తన విధుల్ని మొదలు పెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్‌నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది.

'మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుంది' అని సంతకం చేసిన తర్వాత మోడీ వెల్లడించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగానికి,కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుంది' అని సంతకం చేసిన తర్వాత మోడీ వెల్లడించారు.

## కిషన్‌రెడ్డికి బొగ్గు గనులు, రామ్మోహన్‌కు పౌరవిమానయానం

2లో

కొత్త మంత్రులకు శాఖలు కేటాయించిన మోడీ



**రాజ్‌నాథ్**
రక్షణ మంత్రి



**అమిత్‌షా**
కేంద్ర హోం శాఖ



**నిర్మల**
కేంద్ర ఆర్థిక శాఖ



**గడ్కరీ**
కేంద్ర రోడ్లు, రవాణ



**జయశంకర్**
విదేశీ వ్యవహారాలు

### సీనియర్స్‌కు మళ్లీ అవే!

కొందరికి మారిన శాఖలు

7లో



## జులై 10న 13 అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు

**న్యూఢిల్లీ, జూన్ 10:** సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసిన రోజుల వ్యవధిలోనే మరోసారి ఎలక్షన్‌కు ఎన్నికల సంఘం సిద్ధమైంది. మొత్తం ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు జులై 10న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 10 చోట్ల ఎమ్మెల్యేల రాజీనామాలు, మూడు చోట్ల ప్రజాప్రతినిధుల మృతితో బైపోల్స్ అనివార్యమయ్యాయి. జులై 15 లోపు ఈ ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉందని ఇసి వెల్లడించింది. రుపౌలీ, రాయ్‌గంజ్, రాణాఘాట్‌దక్షిణ, బాగ్దా, మానిక్‌తలా, విక్రవాండీ, అమర్‌వాడా, బద్రీనాథ్, మంగ్లౌర్, జలంధర్ వెస్ట్, డెహ్రా హమీర్‌పుర్, నాలాగఢ్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో

>>2

## తెలంగాణ టిడిపి అధ్యక్షుడుగా మాజీ మంత్రి మల్లారెడ్డి?



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్10:** తెలంగాణ తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ముఖ్య అనుచరులతో గత రెండు రోజులుగా మల్లారెడ్డి సమావేశం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తిరిగి సొంత గూటికి చేరే ఆలోచనలో మల్లారెడిడన ఉన్నట్లు సమాచారం. 2014 వరకు మల్లారెడ్డి టిడిపిలో ఉన్న విషయం తెలిసిందే. టిడిపిలో ఎంపీగానూ పనిచేశారు. ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో బిఆర్ఎస్‌లో చేరి మంత్రిగా పనిచేశారు. మల్లారెడ్డి సంస్థల చైర్మన్‌గా ఆయన కొనసాగుతున్నారు. ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణలో ఆ

>>2

## విద్య, వ్యవసాయ కమిషన్లు త్వరలో




సోమవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

### 11వేల టీచర్ల భర్తీకి మెగా డిఎస్సీ ఇచ్చాం

### ప్రభుత్వ బడుల నిర్వహణ మహిళా సంఘాలకు

### పరిశీలనలో సెమీ రెసిడెన్షియల్ విధానం

### టెన్త్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూన్ 10 ప్రభాతవార్త:** గత ప్రభుత్వ శ్రద్ధతగ్గి ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమైపోయాయని, టీచర్లు లేరని విద్యార్థులు రాకపోవడం, విద్యార్థులు లేరని ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం.. ఇది కోడిముందా గుడ్డుముందా అన్నచందంగా ఉందని, ప్రభుత్వం టీచర్లను పెట్టకపోతే విదార్థులు రారని, విదార్థులు లేరని సింగిల్ టీచర్ పాఠశాలలు మూసేసే దుస్థితి, సమస్యను దృష్టిలో పెట్టుకొని తక్షణమే రాష్ట్రంలోని 11వేల పైచిలుకు ఖాళీ టీచర్ల నియామకానికి మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. సింగిల్ టీచర్ స్కూళ్ల మూసివేయకూడదు, విద్యను అందుబాటులోని తీసుకొచ్చి మారుమూల ప్రాంతాల్లో పేదల తల్లిదండ్రులకు భారముండకుండా చూడాలని నిర్ణయించామన్నారు. మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడం వల్ల ఈ గందరగోళానికి కారణమన్నారు.

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సోమవారం మధ్యాహ్నం తెలంగాణ ప్రభుత్వ నిర్వహణలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో 10 తరగతి పరీక్షల్లో 10/10 జీపిఎస్ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకు విద్యార్థులు సైతం అత్యద్భుత ఫలితాలను సాధించి రాణించగలరని చెప్పడానికి స్ఫూర్తిదాయకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చేయడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదని, ప్రభుత్వ బాధ్యతను వందేమాతరం ఫౌండేషన్ ఘనంగా నిర్వహించి ప్రభుత్వ బాధ్యతను గుర్తుచేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు వేటికన్నా తీసిపోవని, ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి తమ ప్రతిభను ప్రదర్శించి నిరూపించడం గర్వకారణమన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటిన ఈ విద్యార్థులు మా ప్రభుత్వ పాఠశాలల్లో మట్టిలో మాణిక్యాలుగా రాణించడం మా గౌరవానికి గుర్తింపన్నారు. దేశంలోని 90శాతం ఐఎఎస్, ఐపిఎస్, ఐఎస్ఎఫ్‌లయినా తదితర

>>2



## కాళేశ్వరంపై 54 ఫిర్యాదులు

### ప్రాజెక్టు కట్టిన ఏజెన్సీలకూ నోటీసులు ఇచ్చాం

### విచారణకు హాజరైన మురళీధర్‌రావుతో పాటు మరో ఏడుగురు

### మరో 18 మందికి నోటీసులు జారీ

### వేగంగా విచారణ సాగిస్తున్న జస్టిస్ చంద్ర ఘోష్ కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్10:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై జస్టిస్ పి.చంద్రఘోష్ కమిటీ విచారణను వేగవంతం చేసింది. ప్రాజెక్టును ఇప్పటికే చంద్రఘోష్ కమిటీ సందర్శించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక విషయాలపై ఈ కమిటీ దృష్టి సారించింది. కమిటీకి ఈ ప్రాజెక్టులపై పలు ఫిర్యాదులు అందడంతో విచారణను ముమ్మరం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై చేపడుతున్న న్యాయ విచారణ కొనసాగుతోందని జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు. మేడిగడ్డ,సుందిళ్ల,అన్నారం బ్యారేజీలను పరిశీలించామని పేర్కొన్నారు. బ్యారేజీల ఇంజనీర్ల నుంచి వివరాలు తీసుకున్నామని,నిర్మాణ సంస్థల ప్రతినిధులను విచారణకు పిలుస్తామని స్పష్టం చేశారు. లోపాలు ఎక్కడున్నాయో తెలుసుకుంటున్నామని, పూర్తిగా నిర్ధారణకు వచ్చాకే నివేదిక ఇస్తామని వెల్లడించారు. సోమవారంనాడు బిర్కేఆర్ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పనిచేసిన ఇంజనీర్లతో ఆయన సమావేశమయ్యారు. రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్‌రావు కూడా పిసి ఘోష్ కమిషన్ ముందు హాజరయ్యారు. సోమవారంనాడు 7 మందికి విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని చెప్పారు. మంగళవారంనాడు 18 మంది విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని తెలిపారు. మొన్నటి వరకు తెలంగాణలో ఎలక్షన్ కోడ్ ఉందని, అందుకే కొంత ఆలస్యం అవుతుందని అన్నారు. అన్ని విషయాలు రానున్న రోజుల్లో బయటకు వస్తాయని స్పష్టం చేశారు. విచారణకు వచ్చే అధికారులకు నోటీస్ ఇచ్చామన్నారు.ప్రాజెక్టు అవకతవకలపై 54 ఫిర్యాదులు వచ్చాయని, విచారణ ముమ్మరం చేస్తామన్నారు. ఫిర్యాదులో నష్ట పరిహారానికి సంబంధించినవి కూడా వచ్చాయని పేర్కొన్నారు. ప్రాజెక్టును కట్టిన ఏజెన్సీలకు విచారణకు రావాలని నోటీసులు జారీ చేశామని తెలిపారు. నిజాలు తెలుసుకునేందుకు అందరి వద్ద ఉన్న సమాచారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు. మేడిగడ్డ సహా

>>2

## ఆ గొర్రెలన్నీ అక్రమమే!

### కొనుగోలు, పంపిణి అంతా గోల్‌మాల్

### కొంత సబ్సిడీ ఇచ్చి సొమ్ము కాజేసిన దళారులు, అధికారులు, నాయకులు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ సర్కారు ఏలుబడిలో వెలుగుచూసిన గొర్రెల కొనుగోలు, పంపిణీ స్కాంలో తవ్వినకొద్దీ అక్రమాలు వెలుగు చూస్తూనే వున్నాయి. రెండు కోట్ల పది లక్షల రూపాయల కుంభకోణంగా భావించి విచారణ చేబట్టిన ఎసిబి అధికారులు దీనిపై లోతుగా ఆరా తీయగా ఈ స్కాం 700 కోట్ల రూపాయలకు చేరడం అధికారులనే విస్మయ పరచడం తెలిసిందే. ఇప్పటి వరకు పది మంది నిందితులుగా తేలిన ఈ కేసులో ఆరుగురు అరెస్టవగా పరారీలో వున్న మిగతా నలుగురు నిందితుల కోసం గాలింపు చేబట్టారు. అయితే ఈ స్కాంలో తాజాగా అరెస్టయిన పశు సంవర్ధక శాఖ మాజీ సీఈఓ సభావత్ రాంచందర్‌నాయక్, మా జీ ఓఎస్‌డి కల్యాణ్ కుమార్‌లను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్న ఎసిబి అధికారులకు అందుతున్న సమాచారం మేరకు ఈ స్కాంలో నిందితుల సంఖ్య పదుల సంఖ్యలో వుండే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో గత ఏడాది నవంబర్‌లో వెలుగు చూసిన గొర్రెల కొనుగోలు, పంపిణీ గోల్‌మాల్ కేసులో ఎసిబి విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగు చూడసాగాయి. ఎపిలోని కొందరు రైతుల వద్ద గొర్రెలు ఖరీదు చేసి వారికి రెండు కోట్ల పది లక్షల రూపాయలను ఎగ్గొట్టినందుకు నమోదైన చీటింగ్ కేసు ఆ తరువాత భారీ స్కాంగా మారడం ఎసిబి అధికారులను సైతం ఆశ్చర్య పరుస్తోంది.

>>7



### ఎసిబి కస్టడీలో ఇద్దరు నిందితులు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన గొర్రెల పంపిణీ స్కాం విచారణను ఎసిబి అధికారులు వేగవంతం చేశారు. 700 కోట్ల రూపాయల ఈ స్కాంలో ఇటీవల అరెస్టు చేసిన పశు సంవర్ధక శాఖ మాజీ సీఈఓ సభావత్ రాంచందర్ నాయక్, మాజీ ఓఎస్‌డి కల్యాణ్ కుమార్‌లను మూడు రోజుల కస్టడీ నిమి త్తం సోమవారం నాడు ఎసిబి అధికారులు చంచ ల్‌గూడ జైలు నుంచి తమ అదుపులోకి తీసుకున్నారు. ఉదయం పది గంటల సమయంలో వీరిని జైలు నుంచి కస్టడీ లోకి తీసుకున్న ఎసిబి అధికారులు వెంటనే బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి తరలించారు. వీరిని మూడు

>>2

## రేపటి నుంచి వయనాడులో రాహుల్ పర్యటన



**తిరువనంతపురం, జూన్ 10:** సార్వత్రిక ఎన్నికల్లో రెండునియోజకవర్గాలనుంచి భారీ మెజార్టీతో గెలుపొందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ 12వ తేదీనుంచి వాయనాడు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ముగిసిన పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి అన్నీరాజాపై సుమారు 3,64,422 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. అదే విధంగారాయ్‌బరేలిలో కూడా గెలిచిన రాహుల్‌గాంధీ వాయనాడు సీటును వదిలేస్తారని వస్తున్న అంచనాలతో వాయనాడులో రాహుల్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీకి రాయ్‌బరేలి సీటు ఎంతో ముఖ్యం అయినందున

>>2



సోమవారం ఢిల్లీలో బిజెపి అగ్రనేత అద్వానీ ఆశీస్సులు అందుకుంటున్న కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

# ఎసిబి కస్టడీలో ఇద్దరు నిందితులు

>> రోజుల పాటు విచారించేందుకు నాంపల్లి కోర్టు అనుమతించింది. మొదటి రోజు ఇద్దరు నిందితులను ఆరు గంటలకు పైగా వివిధ అంశాపై ఎసిబి అధికారులు విచారించారు. ఈ కేసులో మొత్తం పది మంది నిందితులు వుండగా ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేయగా మిగతా వారు పరారీలో వున్నారు. కాగా రాంచందర్ నాయక్, కల్యాణ్ కుమార్‌ల కస్టడీ విచారణలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తే నిందితుల సంఖ్య పెరిగే వీలుంది. ఇదే సమయంలో మరికొందరు అరెస్టయ్యే వీలుంది. కాగా ఎసిబి కస్టడీలో వున్న ఇద్దరిని బుధ వారం నాడు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలిస్తారు.

# జులై 10న 13 అసెంబ్లీ సీట్లకు ఉపఎన్నికలు

>> ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. మానిల్‌తాలా, విక్రవాండీ, మంగ్లౌర్ స్థానాల్లో ఎమ్మెల్యేలు మృతిచెందగా మిగతా చోట్ల రాజీనామా చేశారు. నోటిఫికేషన్ విడుదల: జూన్ 14. నామినేషన్లకు చివరి తేదీ జూన్ 21. నామినేషన్ల పరిశీలన: జూన్ 24. ఉపసంహరణ గడువు జూన్ 26. పోలింగ్ తేదీ జులై 10. ఓట్ల లెక్కింపు జులై 13.

# టిడిపి అధ్యక్షుడుగా మాజీ మంత్రి మల్లారెడ్డి?

>> పార్టీకి జోష్ వస్తుందని మల్లారెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. తనపై కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి దాడులు తగ్గాలంటే అధికారంలో ఉన్న పార్టీలో చేరుతానని తన అనుచరులతో మల్లారెడ్డి చెబుతున్నట్లు తెలుస్తోంది. టిటిడిపి అధ్యక్ష పదవి ఖాళీగా ఉండటంతో మల్లారెడ్డి ఆ పదవిపై దృష్టి పెటినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతోనూ ఆయనకు మంచి సంబంధాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. చంద్రబాబుతో ఉన్న పరిచయాలతో ఆయన టిడిపిలోకి వెళ్లనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ టిడిపి పుంజుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# దేశంలో అదనంగా 3 కోట్ల పక్కా ఇళ్లు

>> అమలవుతోంది. గడిచిన దశాబ్దకాలంగా 4.21 కోట్ల పక్కాగృహాలను నిర్మించామని, వివిధ పథకాలకింద వీటిని నిర్మించి పంపిణీచేసినట్లు గృహనిర్మాణశాఖ వెల్లడించింది. ప్రధానమంత్రి ఆవాస్‌యోజనకింద నిర్మించే ఇంటికి ఎల్పీజీ కనెక్షన్లు, విద్యుత్, ఇంటివద్దనే టాయిలెట్లు వంటి అన్ని వసతులతో నిర్మిసున్నారు. ఈ సౌకర్యాలన్నింటినీ ఆయా రాష్ట్రప్రభుత్వాల సహకారంతో అమలుచేస్తున్నారు. అలాగే కేంద్రం రాష్ట్రాలకు పన్నుల్లో వాటాగా కొత్తప్రభుత్వం 1,39,750 కోట్లరూపాయలు విడుదలచేసింది. ఈ మొత్తంతో మొత్తంగా రాష్ట్రాలకు 2,79,500 కోట్లరూపాయలు విడుదలచేసినట్లు వెల్లడించింది. 2024-25 తాత్కాలిక బడ్జెట్‌లో 12,19,783 కోట్లరూపాయలు విడుదలచేసారు.

ఈ మొత్తంతో 2024 జూన్ పదో తేదీనాటికి మొత్తం 2,79,500 కోట్లు విడుదలచేసినట్లయిందని ఆర్థికశాఖ వివరించింది. ఈ పన్నుల్లో వాటా కింద ఆంధ్రప్రదేశ్‌కు 5655.72 కోట్లు, అరుణాచల్‌ప్రదేశ్‌కు 2455.44 కోట్లు, అస్సాంకు 4371.38, బీహార్‌కు 14,056.12కోట్లు ఛత్తీస్‌ఘర్‌కు 4761.309 కోట్లు, గోవాకు 539.42కోట్లు, గుజరాత్‌కు 4860.56 కోట్లు, హర్యానాకు 1527.48 కోట్లు, హిమాచల్‌కు 1159.92 కోట్లు, జార్ఖండ్‌కు 4621.58 కోట్లు, కర్నాటకకు 5096.72క ఓట్లు, కేరళకు 2690.20 కోట్లు, మధ్యప్రదేశ్‌కు 10970.44 కోట్లు, మహారాష్ట్రకు 8828.08 కోట్లు, మణిపూర్‌కు 1000.60 కోట్లు, మేఘాలయకు 1071.99=0కోట్లు, మిజోరమ్‌కు 698.78 కోట్లు, నాగాలాండ్‌కు 795.20 కోట్లు, ఒడిశాకు 6327.92 కోట్లు,పంజాబ్‌కు 2525.32 కోట్లు, రాజస్థాన్‌కు 8421.32కోట్లు,సిక్కింకు 542.22కోట్లు, తమిళనాడుకు 5700.44కోట్లు, తెలంగాణకు 2937.58 కోట్లు, త్రిపురకు 989.44కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు 50,069.88కోట్లు,ఉత్తరాఖండ్‌కు 1562.44కోట్లు, పశ్చిమబెంగాల్‌కు 10,513.46 కోట్లు విడుదలచేసారు. మొత్తం 139750.92 కోట్లు రూపాయలువిడుదలచేసినట్లుకేంద్రం ప్రకటించింది.

# విద్య, వ్యవసాయ కమిషన్లు త్వరలో

>> ఎంతోమంది ఉన్నతాధికారులు, ముఖ్యహోదాల్లోని ప్రముఖ రాజకీయ నాయకులు భారత ప్రధాని నరేంద్రమోడీ, ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రిని అయిన తానూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారమేనన్నారు. తాము ఈ అత్యున్నతస్థాయి రావడానికి కారణం ఆయా పాఠశాలల్లో చదువులు చెప్పిన గురువులేనని అన్నారు. రాష్ట్రంలో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నించేందుకు 2వేలకోట్లతో పనులు ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించామని, గ్రీన్‌ఛానల్ ద్వారా నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సెమీరెసిడెన్షియల్ విధానం అమలుచేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. విద్యపై ప్రభుత్వం పెట్టేది ఖర్చుకాదని, సర్వతోముఖాభివృద్ధికి పెట్టుబడి, ఇది సమాజానికి ఎంతో లాభాన్ని చేకూరుస్తుందన్నారు. త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్లను ఏర్పాటుచేసి నిరంతరం సమస్యలను పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తమ ప్రజాప్రభుత్వమని, ఏవిధమైన భేషజాలకు తావులేదని, సరైన సలహాలు ఎవ్వరిచ్చినా స్వీకరిస్తామని స్పష్టం చేశారు. 10వ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో కూడా గొప్పగా రాణించాలని ఆకాంక్షించారు. చివరిగా ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలలో 10/10 జీపిఎస్ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానంచేసి ఎంతగానో అభినందించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులతోపాటు ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, మాజీ అడ్వొకేట్ జనరల్ ప్రకాష్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ దేవసేన, టీజీఆర్టీసి ఎండి సజ్జనార్, వందేమాతరం ఫౌండేషన్ రవీందర్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:10/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 487988
2nd Prize Rs.7000/- 07504
3rd Prize Rs.3500/-
00601 04713 18908 29087 31544
53076 55278 78663 84972 95720
4th Prize Rs.200/-
1065 1161 1432 1455 1719 2638 5104
5922 7313 9105
5th Prize Rs.100/-
2068 4016 5804 6497 6644 8199 8503
8563 9161 9414
6th Prize Rs.50/-
0005 1002 2084 3385 5885 6884 8423
0069 1145 2097 3416 5963 6942 8429
0123 1213 2098 3525 5991 7082 8783
0135 1343 2544 4013 6050 7116 8822
0348 1501 2623 4102 6124 7195 9095
0384 1511 2649 4109 6186 7349 9096
0410 1551 2813 4303 6272 7397 9181
0449 1612 2838 4321 6442 7472 9321
0519 1708 2926 4766 6456 7490 9538
0554 1807 3026 4883 6485 7825 9991
0662 1817 3080 5195 6532 7992
0665 1850 3096 5331 6571 8210
0791 1863 3136 5523 6641 8352
0812 1914 3265 5553 6709 8406
0824 2006 3282 5647 6808 8417

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 979712
2nd Prize Rs.7000/- 59281
3rd Prize Rs.3500/-
01159 01505 10409 19420 25715
36736 56412 60197 63018 76690
4th Prize Rs.200/-
1107 2561 3675 4491 5177 6210 6509
7486 8456 9443
5th Prize Rs.100/-
0989 1468 2025 2105 3979 5286 6508
6842 7951 9566
6th Prize Rs.50/-
0217 1257 3022 4977 6609 7901 9394
0232 1263 3088 5087 6684 7987 9410
0353 1800 3139 5101 6703 8023 9439
0464 1924 3299 5307 6825 8421 9680
0595 1949 3464 5532 6932 8534 9771
0721 1984 3481 5753 6936 8622 9823
0735 2214 3524 5902 6940 8635 9838
0752 2221 3551 6027 6979 8743 9842
0779 2305 3667 6144 7180 8843 9881
0806 2437 4100 6172 7198 8861 9963
0817 2536 4133 6207 7275 8878
0921 2541 4174 6243 7497 8884
1102 2619 4352 6296 7536 8956
1201 2630 4499 6378 7637 9063
1219 2923 4546 6393 7801 9186

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:10/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 455655
2nd Prize Rs.7000/- 88545
3rd Prize Rs.3500/-
04898 07598 09262 27255 40086
41657 53330 64525 71942 77070
4th Prize Rs.200/-
0703 0856 3178 5528 6263 6270 6430
6503 6717 6948
5th Prize Rs.100/-
2316 3417 5103 7004 7172 7877 8019
9009 9383 9800
6th Prize Rs.50/-
0179 2618 4254 5879 6998 8346 9267
0211 2637 4402 5967 7050 8348 9354
0292 2800 4419 5975 7106 8487 9454
0395 2846 4503 6030 7118 8754 9689
0399 3042 4564 6059 7470 8834 9752
0622 3379 4632 6236 7512 8865 9827
0717 3435 4651 6413 7522 8875 9841
0919 3464 4763 6591 7750 8986 9881
1149 3554 4880 6613 7811 9039 9904
1418 3560 4919 6638 7989 9077 9959
1473 3567 5356 6690 7996 9122
1714 3782 5464 6700 8026 9152
2415 3985 5519 6711 8064 9161
2610 4001 5630 6726 8179 9205
2616 4179 5709 6793 8328 9253

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 833864
2nd Prize Rs.7000/- 65425
3rd Prize Rs.3500/-
31367 35348 42873 43221 47614
54255 65924 79233 82729 84805
4th Prize Rs.200/-
0602 1974 3671 4472 4708 4751 5844
6110 6378 6477
5th Prize Rs.100/-
0830 1699 3500 4089 4185 4305 7273
7401 9132 9875
6th Prize Rs.50/-
0121 1803 3930 5535 6696 8068 9229
0218 1892 4201 5558 6805 8162 9362
0277 2056 4345 5580 6930 8195 9406
0312 2220 4499 5612 6941 8256 9467
0489 2229 4573 5723 6962 8486 9497
0504 2296 4644 5756 7180 8497 9656
0576 2534 4657 5896 7185 8543 9659
0596 2752 4739 6138 7238 8580 9695
0611 2797 4777 6205 7381 8589 9748
0668 3194 4819 6210 7432 8848 9874
1083 3249 4937 6266 7554 8859
1400 3280 5236 6335 7816 8949
1458 3372 5453 6433 7873 9044
1464 3578 5468 6497 8028 9065
1503 3656 5528 6624 8052 9185

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:10/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 261311
2nd Prize Rs.7000/- 33226
3rd Prize Rs.3500/-
08858 10514 11275 17704 18896
52643 55122 58708 80518 99273
4th Prize Rs.200/-
0923 1468 4361 4982 5099 5658 6278
6512 7382 8823
5th Prize Rs.100/-
0817 3061 3132 4922 5513 6035 6236
6776 8929 9545
6th Prize Rs.50/-
0024 1962 3574 4738 6636 7772 9233
0072 2142 3610 4899 6685 7912 9448
0172 2196 3725 5023 6769 7961 9490
0244 2248 3931 5231 6772 7990 9492
0526 2334 3987 5298 6963 8103 9528
0577 2521 4034 5551 7106 8215 9547
0801 2553 4056 5578 7173 8259 9635
0963 2798 4089 6020 7186 8561 9834
1013 2846 4150 6031 7331 8602 9878
1135 2871 4191 6033 7586 8731 9963
1146 3107 4209 6096 7631 8810
1201 3124 4256 6116 7663 8813
1728 3323 4426 6526 7672 8818
1833 3483 4430 6546 7692 8841
1955 3506 4687 6633 7765 9164

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 386534
2nd Prize Rs.7000/- 51140
3rd Prize Rs.3500/-
44856 47691 66401 73173 77751
79397 81237 83204 84691 88761
4th Prize Rs.200/-
0123 0250 0420 2673 2881 4522 4531
5807 6764 9401
5th Prize Rs.100/-
2273 2337 4651 4703 6563 8242 8277
8324 8505 8533
6th Prize Rs.50/-
0079 1470 2869 4213 5921 7194 9019
0112 1604 3026 4361 5930 7320 9231
0193 1920 3078 4485 5938 7439 9270
0219 1973 3283 4549 6156 7465 9288
0294 2113 3443 5008 6277 7762 9307
0335 2157 3454 5017 6357 7918 9358
0377 2370 3463 5175 6429 7950 9512
0437 2491 3573 5350 6458 8027 9601
0497 2553 3578 5424 6459 8087 9617
0625 2653 3643 5472 6460 8470 9883
0722 2681 3671 5540 6589 8484
0770 2711 3721 5553 6643 8602
0950 2767 3758 5767 6782 8609
1116 2813 4117 5828 6880 8708
1216 2853 4206 5894 6989 8995

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:10/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 116969
2nd Prize Rs.7000/- 27742
3rd Prize Rs.3500/-
14320 17916 25931 43035 53310
58270 62076 80994 83628 92555
4th Prize Rs.200/-
0281 1761 2898 3858 4018 5623 6159
6244 6309 9148
5th Prize Rs.100/-
0059 0189 0287 0806 1406 1475 1556
4914 7519 8673
6th Prize Rs.50/-
0084 2048 3797 5105 6601 7679 9279
0472 2080 3849 5245 6664 7805 9368
0572 2154 3879 5281 6681 7853 9401
0627 2186 3924 5334 6689 7860 9473
0774 2209 3941 5472 6762 7891 9534
0791 2219 4021 5488 6775 7929 9884
1241 2549 4171 5542 6861 8094 9918
1256 2845 4273 5577 7167 8101 9922
1292 2866 4296 5774 7168 8207 9974
1409 3050 4610 5922 7195 8238 9995
1455 3168 4871 6011 7268 8443
1538 3350 4909 6061 7283 8707
1722 3507 4923 6192 7292 8900
1934 3565 4974 6307 7315 8960
1955 3670 5002 6424 7357 9096

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 697382
2nd Prize Rs.7000/- 05489
3rd Prize Rs.3500/-
08178 17789 21919 39952 70083
83570 83657 85258 93615 98482
4th Prize Rs.200/-
0113 1090 2299 2568 3434 4952 5238
6211 7870 9521
5th Prize Rs.100/-
0815 2161 3226 4115 5275 5708 6183
7626 8201 8956
6th Prize Rs.50/-
0010 1142 2590 4297 5321 7173 8774
0087 1269 2685 4348 5439 7486 8804
0198 1400 2728 4387 5498 7680 8855
0210 1522 2761 4424 5542 7801 9122
0227 1526 2868 4474 5582 7973 9343
0293 1645 2902 4520 5795 8105 9472
0388 1783 3008 4567 5934 8106 9633
0397 1820 3117 4599 6212 8161 9659
0471 1858 3267 4772 6312 8400 9757
0567 1872 3525 4935 6874 8414 9963
0576 1940 3646 5068 7041 8509
0685 1970 3820 5136 7128 8638
0750 2000 3861 5228 7133 8639
0915 2280 4197 5252 7151 8694
0943 2514 4243 5301 7165 8767

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:10/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 544178
2nd Prize Rs.7000/- 33652
3rd Prize Rs.3500/-
04284 06356 10405 16677 29206
33988 65297 65486 81897 93766
4th Prize Rs.200/-
1024 2560 3927 3951 4551 5293 6179
6639 8989 9851
5th Prize Rs.100/-
3268 4351 5152 5175 5272 6110 6382
7385 7573 7976
6th Prize Rs.50/-
0064 1771 2772 4138 5281 6744 8496
0108 1830 2811 4279 5333 6989 8527
0150 1852 2917 4376 5640 7044 8911
0305 1888 3143 4382 5728 7070 8949
0444 1913 3194 4412 5780 7202 9175
0506 2061 3301 4498 5911 7531 9198
0544 2154 3330 4575 6050 7650 9211
0651 2302 3420 4594 6173 7889 9525
0928 2308 3433 4686 6214 7926 9782
0964 2337 3472 4735 6238 8118 9808
0985 2382 3714 4797 6315 8135
0999 2399 3832 4818 6344 8155
1301 2461 3929 4864 6522 8188
1497 2498 3959 5059 6591 8253
1744 2577 4076 5228 6739 8421

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 762930
2nd Prize Rs.7000/- 45815
3rd Prize Rs.3500/-
22378 27991 39904 47339 48702
75294 84898 84983 86646 96926
4th Prize Rs.200/-
0333 1481 3760 5137 5650 5709 6562
7674 7807 8792
5th Prize Rs.100/-
1266 2377 2614 3439 3586 5004 5344
5469 6780 8556
6th Prize Rs.50/-
0025 0904 2638 4185 5143 6217 8395
0038 1086 2820 4235 5158 6260 8405
0258 1087 2914 4333 5167 6570 8487
0338 1128 2948 4451 5291 6597 8668
0349 1240 3013 4452 5432 6857 8874
0350 1380 3095 4454 5465 7140 9151
0379 1396 3244 4462 5534 7405 9380
0402 1544 3350 4501 5572 7537 9599
0435 1810 3393 4589 5597 7693 9684
0436 1869 3397 4596 5720 7764 9838
0512 1926 3683 4622 5721 7775
0539 2002 3727 4802 5839 8038
0541 2202 3970 4847 5991 8137
0584 2376 4136 5031 6020 8290
0771 2522 4158 5061 6022 8376

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:10/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 965231
2nd Prize Rs.7000/- 98834
3rd Prize Rs.3500/-
19189 19850 21326 21803 32759
43169 54654 65976 76841 87423
4th Prize Rs.200/-
0589 1641 2150 3019 4344 4871 5767
7151 8580 9440
5th Prize Rs.100/-
1132 2462 2795 2893 3074 4935 6707
6825 6891 7318
6th Prize Rs.50/-
0170 1078 2986 4215 5817 7690 9049
0215 1152 3180 4248 6184 7707 9235
0231 1696 3191 4265 6202 7791 9381
0314 1738 3320 4370 6225 7931 9424
0316 1896 3406 4496 6268 7975 9488
0319 1914 3415 4630 6423 8083 9629
0479 2053 3444 4776 6490 8238 9660
0515 2066 4000 4835 6710 8242 9735
0586 2295 4001 4895 6740 8284 9840
0590 2309 4004 4972 6912 8296 9967
0622 2411 4024 5067 6991 8343
0827 2500 4031 5102 7048 8581
0960 2576 4062 5419 7433 8655
0979 2735 4071 5509 7498 8760
1057 2985 4079 5555 7550 8877

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 153154
2nd Prize Rs.7000/- 75110
3rd Prize Rs.3500/-
18942 29229 31553 42232 53888
64733 75521 86110 86912 97677
4th Prize Rs.200/-
2363 2571 2869 3081 3540 4200 5118
5649 5752 6435
5th Prize Rs.100/-
0121 0596 0747 5472 6156 6505 7103
7821 8213 9516
6th Prize Rs.50/-
0311 2395 3751 5052 6250 7512 8806
0354 2539 3818 5105 6425 7624 9124
0531 2645 3831 5213 6483 7685 9307
0814 2653 3892 5462 6574 7728 9550
1295 2715 3923 5570 6590 7920 9616
1309 2876 4074 5596 6679 7935 9747
1325 3014 4108 5655 6894 7989 9748
1376 3016 4205 5865 6970 8064 9759
1384 3026 4257 5904 6997 8147 9860
1455 3211 4362 6010 7016 8305 9903
1760 3234 4407 6119 7182 8327
1796 3324 4681 6151 7208 8351
1889 3509 4704 6153 7362 8475
1985 3630 4773 6223 7369 8744
2385 3640 4848 6236 7467 8785

# కిషన్‌రెడ్డికి బొగ్గు గనులు, రామ్మోహన్‌కు పౌరవిమానయానం

## కొత్త మంత్రులకు శాఖలు కేటాయించిన మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 10:** మూడోసారి దేశప్రధాన మంత్రిగా నరేంద్రమోడీ సోమవారం ప్రధాని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు పిఎంఒ సిబ్బందితో సమావేశం అయిన మోడీ తదనంతరం మొట్టమొదటి కేబినెట్ సమావేశం నిర్వహించారు. రైతులకు ఇచ్చే 18వ విడత పిఎం కిసాన్ నిధులను విడుదలచేసే ఫైలుపై సంతకం చేసారు. ఆ తర్వాత కేబినెట్ పోర్టుఫోలియోలు, మార్పులుచేర్పులు కూర్పులు వంటివాటిపై విస్తృత చర్చలు జరిగిన తర్వాత సీనియర్లు పాత కేబినెట్‌లో పనిచేసిన మంత్రులకు ఈ కేబినెట్‌లో కూడా అవే మంత్రిత్వశాఖలను కేటాయించారు. పాతమంత్రులు ప్రాతినిధ్యం వహించిన శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ప్రధానంగా కేబినెట్‌లోన ంబర్‌టూగా వ్యవహరించిన అమిత్‌షాకు మళ్లీ అదేశాఖనుకేటాయించారు. పాత కేబినెట్‌లో ఉన్న శాఖల మంత్రుల వివరాలిలా ఉన్నాయి.

| | |
|---|---|
| నరేంద్ర దామోదర్‌దాస్‌మోడీ | ప్రధానమంత్రి, వ్యక్తిత్వ నియామకాలు, ప్రజాఫిర్యాదులు, పింఛన్లు, అణుఇంధన శాఖ, అంతరిక్షవ్యవహారాలు, అన్ని కీలక పాలసీ అంశాలు. మంత్రులకు కేటాయించని ఇతర పోర్టుఫోలియోలు |
| అమిత్‌షా | హోంశాఖ |
| రాజ్‌నాథ్‌సింగ్ | రక్షణశాఖ |
| నిర్మలా సీతారామన్ | ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలశాఖ |
| ధర్మేంద్రప్రధాన్ | విద్యాశాఖ |
| ఎస్.జైశంకర్ | విదేశాంగ శాఖ |
| నితిన్‌జైరామ్ గడ్కరీ | రోడ్డురవాణా హైవేలు మంత్రిత్వశాఖ |
| జగత్‌ప్రకాష్ నడ్డా | వైద్య ఆరోగ్యశాఖ |
| శివరాజ్‌సింగ్ చౌహాన్ | వ్యవసాయం,రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి |
| మనోహర్‌లాల్‌ఖట్టర్ | విద్యుత్, గృహనిర్మాణం పట్టణాభివృద్ధి, |
| పియూష్ వేద్‌ప్రకాష్ గోయల్ | వాణిజ్య మంత్రిత్వశాఖ |
| అశ్వినివైష్ణవ్ | రైల్వేలు, సమాచార ప్రసారాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలమంత్రి |
| భూపేంద్రయాదవ్ | పర్యావరణం |
| జితన్‌రామ్ మాంఝీ | సూక్ష్మమధ్యచిన్నతరహా పరిశ్రమలు |
| గజేంద్రసింగ్ శకావత్ | సాంస్కృతికం |
| చిరాగ్‌పాశ్వాన్ | ఆహారశుద్ధిపరిశ్రమశాఖ |
| శరబానందసోనోవాల్ | ఓడరేవులు, షిప్పింగ్ |
| కింజరాపు రామ్మోహన్‌నాయుడు: | పౌరవిమానయానశాఖ |
| కిరణ్ రిజిజు | పార్లమెంటరీ వ్యవహారాలు, మైనార్టీ వ్యవహారాలు |
| హర్‌దీప్‌సింగ్ పూరి | పెట్రోలియం శాఖ |
| సిఆర్‌పాటిల్ | జలశక్తి |
| మన్సుక్ మాండవీయ | కార్మికశాఖ, |
| హెచ్‌డి కుమారస్వామి(జెడిఎస్) | భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ |
| రాజీవ్‌రంజన్‌సింగ్ అలియాస్ లలన్‌సింగ్ | పంచాయతీరాజ్, మత్స్య,పశుసంర్థక, డైయిరీ పరిశ్రమలు |
| డాక్టర్ వీరేంద్రకుమార్ | సామాజిక న్యాయం, సాధికారత శాఖలు |
| ప్రహ్లాద్‌జోషి | వినియోగ వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ, పునరుత్పత్తి విద్యుత్‌శాఖ |
| జువల్ ఓరామ్ | గిరిజన వ్యవహారాలు |
| గిరిరాజ్‌సింగ్ | చేనేత వస్త్రపరిశ్రమ |
| జ్యోతిరాదిత్య సింధియా | కమ్యూనికేషన్స్, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధిశాఖ |
| అన్నపూర్ణాదేవి | మహిళా శిశు అభివృద్ధిశాఖ |
| జి.కిషన్‌రెడ్డి | బొగ్గు, గనులశాఖ మంత్రి |

**సహాయ మంత్రులు స్వతంత్ర ప్రతిపత్తి**

| | |
|---|---|
| డాక్టర్ జితేంద్రసింగ్ | సైన్స్ టెక్నాలజీ, ఎర్త్‌సైన్స్, పిఎంఒ, పింఛన్లు, ప్రజాఫిర్యాదులు, అణు ఇంధనశాఖ, అంతరిక్ష పరిశోధన వ్యవహారాలు |
| రావ్ ఇంద్రజీత్‌సింగ్ | అర్థగణాంకశాఖ, పథకఅమలు కార్యాచరణశాఖలు |
| అర్జున్‌రామ్ మేఘవాల్ | కేంద్ర న్యాయశాఖ, పార్లమెంటరీ వ్యవహారాలు |
| జాదవ్ ప్రతాప్‌రావ్ గణపతిరావ్ | ఆయుష్, ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ |
| జయంత్ చౌదరి | వృత్తినైపుణ్యం ఔత్సాహిక పారిశ్రామిక, విద్యాశాఖలో సహాయ మంత్రి |

**సహాయ మంత్రుల శాఖలు**

| | |
|---|---|
| జితిన్‌ప్రసాద | వాణిజ్యశాఖ, ఎలక్ట్రానిక్స్,ఐటిశాఖలు |
| శ్రీపాద్ యశోనాయక్ | విద్యుత్, సాంప్రదాయేతర ఇంధన వనరులశాఖ |
| పంకజ్ చౌదరి | ఆర్థికశాఖ |
| కృషన్‌పాల్ | సహకారశాఖ |
| రామ్‌దాస్ అథవాలే | సామాజిక న్యాయం, సాధికారత |
| రామ్‌నాథ్ ఠాకూర్ | వ్యవసాయం రైతు సంక్షేమం |
| నిత్యానందరాయ్ | హోంశాఖ |
| అనుప్రియ పటేల్ | ఆరోగ్య కుటుంబ సంక్షేమం, రసాయనాలు ఎరువులు |
| వి.సోమన్న | జలశక్తి, రైల్వేలు |
| డా.చంద్రశేఖర్ పెమ్మసాని | గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్‌శాఖలు |
| ప్రొఫెసర్ ఎస్‌పి సింగ్ బాఘేల్ | మత్స్యపశుసంవర్థకశాఖలు, డైయిరీ, పంచాయితీరాజ్ |
| సుశ్రీ శోభా కరంద్లజే | ఎంఎస్‌ఎంఇశాఖ, కార్మిక ఉపాధి కల్పన |
| కీర్తివర్ధన్‌సింగ్ | పర్యావరణం, అటవీ, వాతావరణం మార్పులు, విదేశాంగ వ్యవహారాలు |
| బి.ఎల్.వర్మ | వినియోగ వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, సామాజిక న్యాయం, సాధికారత |
| శంతను ఠాకూర్ | ఓడరేవులు,షిప్పింగ్ జలవనరులు |
| సురేష్‌గోపి | పెట్రోలియం సహజవాయువు, పర్యాటకశాఖ |
| డా.ఎల్.మురుగన్ | సమాచార ప్రసారశాఖలు, పార్లమెంటరీ వ్యవహారాలు |
| అజయ్ తంటా | రోడ్డురవాణా, హైవేలు |
| బండి సంజయ్‌కుమార్ | హోంశాఖ సహాయ మంత్రి |
| కమలేష్ పాశ్వాన్ | గ్రామీణాభివృద్ధిశాఖ |
| భగీరథ్‌చౌదరి | వ్యవసాయం రైతు సంక్షేమం |
| సతీష్‌చంద్రదూబే | బొగ్గు, గనులశాఖ |
| సంజయ్‌సేథ్ | రక్షణశాఖ |
| రవ్‌నీత్‌సింగ్ | ఆహారశుద్ధి, రైల్వేలు |
| దుర్గాదాస్ ఉయికే | గిరిజన వ్యవహారాలు |
| రక్షా నిఖిల్ ఖద్సే | యువజన వ్యవహారాలు క్రీడలు |
| సుకాంత మజుందార్ | విద్య, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి |
| సావిత్రి ఠాకూర్ | మహిళాశిశుసంక్షేమం అభివృద్ధి |
| తోకన్‌సాహు | గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాలు |
| రాజ్‌భూషణ్ చౌదరి | జలశక్తి |
| భూపతిరాజు శ్రీనివాస వర్మ | భారీపరిశ్రమలు, ఉక్కు శాఖ |
| హర్ష్‌మల్హోత్రా | కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డురవాణా, హైవేలు |
| నిముబాయ్‌జయంతిబాయ్ బంబానియా | వినియోగ వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ |
| మురళీధర్ మహోల్ | సహకారశాఖ, పౌరవిమానయానశాఖ |
| జార్జికురియన్ | మైనార్టీ వ్యవహారాలు, మత్స్యశాఖ, పశుసంవర్థక,డైయిరీ |
| పవిత్ర మార్గరీటా | విదేశాంగ వ్యవహారాలు, టెక్స్‌టైల్స్ |



సోమవారం రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు

# కాళేశ్వరంపై 54 ఫిర్యాదులు

>> కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి లోపాలు ఎక్కడున్నాయో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని విచారణ కమిషన్ చైర్‌పర్సన్ జస్టిస్ పీసీ ఘోష్ చెప్పారు. సాంకేతిక అంశాలపై విచారణ తర్వాత ఆర్థిక అంశాలపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. విచారణ ప్రక్రియ కొనసాగుతోందని, మూడు ఆనకట్టలను తాను స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. విచారణ ప్రక్రియలో భాగంగా రిటైర్డ్ ఈఎన్సీలు మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు, నరేందర్‌రెడ్డి,సీఈ చంద్రశేఖర్,ఎస్ఈ బసవరాజు,ఈఈలు యాదగిరి,ఓంకార్ సింగ్ సోమవారం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై వారి నుంచి వివరాలు తీసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో వివిధ అంశాలపై ఘోష్ ఆరా తీశారు. డిజైన్లు,నిర్మాణం,నమూనా అధ్యయనాలు,నిర్వహణ,తదితరాల గురించి తెలుసుకున్నారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులను కూడా పిలుస్తానన్నారు. పూర్తిగా నిర్ధారణకు వచ్చాకే నివేదిక ఇస్తామని తెలిపారు. నెలాఖరులోగా గడువు ముగిసే అంశాన్ని ప్రభుత్వం చూసుకుంటుందని జస్టిస్ చెప్పారు. జూన్ 30వ తేదీలోపు విచారణ పూర్తి కాదని, ఇంకా సమయం పడుతుందని చెప్పారు. అసలు విషయాలు,నిజాలు తెలుసుకోకుండా పూర్తి నివేదిక ఇవ్వలేమని అన్నారు. టెక్నికల్ అంశాల విచారణ పూర్తి అయ్యాక,రెగ్యులర్,ఆర్థిక అంశాలపై విచారణ మొదలు అవుతుందన్నారు. ప్రభుత్వం నుంచి రిపోర్టులు అన్ని అందాయని, వాటి పరిశీలన జరుగుతోందని పేర్కొన్నారు. అనకట్టలను పరిశీలన చేసిన నిపుణుల కమిటీ కూడా నివేదిక ఇస్తుందని వివరించారు. కమిషన్‌కు వచ్చిన ఫిర్యాదుల్లో చాలా అంశాలు ఉన్నాయని భూసేకరణ,పరిహారం అంశాలను కూడా కొందరు పేర్కొన్నారని వెల్లడించారు. కమిషన్‌కు సంబంధం లేని అంశాలపై ప్రభుత్వానికి సూచనలు చేస్తామని చెప్పారు. విజిలెన్స్ విభాగం అన్ని వివరాలు ఇచ్చిందని, వాటిని కూడా పరిశీలిస్తానని అన్నారు. కమిషన్ పని కాకపోయినా ప్రజల కోసం తగిన రక్షణ చర్యలు,మరమ్మతులు చేయాలని చెప్పానని అందుకు అనుగుణంగా ఇంజనీర్లు,సంస్థలు పనులు చేస్తున్నాయని జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు.

# రేపటి నుంచి వయనాడులో రాహుల్ పర్యటన

>> అక్కడికే ప్రాతినిధ్యం వహిస్తారని, ఎన్నికల్లో తాను ఓటమి చెందిన అమేథిని కూడా తిరిగి సాధించుకోవడంతో కుటుంబానికి పెట్టని కోటగా ఉన్న రాయ్‌బరేలికే ప్రాధాన్యత ఇస్తారని వాయనాడును వదులుకుంటారని చెపుతున్నారు. రాహుల్ పర్యటనకు వస్తున్నందున ఈనెల 12వ తేదీ నిర్వహించ తలపెట్టిన నిరసన ప్రదర్శనను యుడిఎఫ్ వాయిదా వేసింది. మద్యం పాలసీ వివాదానికి సంబంధించి పినరయి విజయన్ ప్రభుత్వంపై విపక్షం నిరసన ర్యాలీలకు పిలుపునిచ్చింది. అయితే రాహుల్ వస్తున్నందున తన నిర్ణయాన్ని పునరాలోచనచేసింది. బార్ యజమానులకు మేలుచేసేవిధంగా రాష్ట్రంలోని మద్యం పాలసీని సవరణలుచేయాలని అధికార ప్రభుత్వం నిర్ణయించిందని విపక్షాలు ఇప్పటికే గగ్గోలు పెడుతునానయి. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఫ్రంట్ వెంటనే పర్యాటక, ఎక్సైజ్ మంత్రులను రాజీనామాచేయాలని డిమాండ్‌చేస్తున్నది. యుడిఎఫ్ కన్వీనర్ ఎంఎం హసన్ ర్యాలీని వాయిదా వేసినట్లు వెల్లడించారు. 12వ తేదీ నిర్వహించతలపెట్టిన కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, అసెంబ్లీ వద్దకు నిరసన మార్చ్ రెండింటినీ వాయిదా వేసామని, వాయనాడుకు రాహుల్‌గాంధీ వస్తున్నందున ఫ్రంట్‌నేతలందరూ ఆయనతో పాల్గొనాల్సి ఉందని అందుకే వాయిదావేసినట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 11-06-2024, మంగళవారం, శ్రీ క్రోధి నామ సంవత్సరం, జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం, గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పంచమి సా.5.27, ఆశ్లేష రా.11.38, వర్జ్యం ఉ.11.30-1.14, దు.ఉ.8.19-9.12, 2) రా.12.06-12.59 శుభ సమయం : ఉ.10.30-11.18, సా.5.30-6.30 రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** ముఖ్యమైన పనుల్లో విజయం సాధిస్తారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** దూరపుబంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వివాహ ఉద్యోగ యత్నాలు సాగిస్తారు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు వుంటాయి. నూతన కార్యక్రమాలు చేపడతారు.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. శ్రమకు తగిన ఫలితం పొందుతారు.

**వృశ్చికం:** అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** ఋణాలు తీరుతాయి. మానసిక ప్రశాంతత పొందుతారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** పయాణాలు లాభసాటిగా సాగుతాయి. దూరపు బంధువులను కీలక సమాచారం, అందుతుంది.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఐపిఎస్‌ల బదలీలపై సర్కారు కసరత్తు

**కీలక పోస్టుల్లో కొత్తవారికి స్థానం**
**కొందరికి పదోన్నతులు**
**మరికొందరికి స్థానచలనం**
**డిజిపి రవిగుప్తాసహా పలువురిని**
**మారుస్తున్నట్లు ఊహాగానాలు**
**శివధర్‌రెడ్డికి కీలక బాధ్యతలు?**

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియడంతో బ్యూరోక్రాట్ల బదలీలపై సర్కారు దృష్టి సారించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఐఎ ఎస్ అధికారులతో పాటు ఐపిఎస్‌లను కూడా బదిలీ చేయాలని సర్కారు భావిస్తున్నట్లు సమాచారం. ఐఎఎస్‌ల విషయం ఎలావున్నా ఐపిఎస్ అధికారుల బదిలీలపై పోలీసు శాఖలో ఇప్పటికే కసరత్తులు మొదలయ్యాయని సమాచారం. ఇందులో భాగంగా కొందిరికి పదోన్నతులు ఇవ్వడంతో పాటు మరికొందరికి స్థాన చలనం వుండ నుందని వార్తలు వస్తున్నాయి. బదిలీల వరకు వస్తే డిజిపి కార్యాలయంలో కీలక స్థానాల్లో వున్న కొందరిని బదిలీ చేసి వారి స్థానంలో కొత్త వారిని నియమించే వీలు ఒదని తెలుస్తోంది. ఇందులో డిజిపి రవి గుప్తా సహా కీలక స్థానాల్లో వున్న కొందరిని మారుస్తున్నట్లు సచివాలయంతో పాటు డిజిపి కార్యాలయంలోనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. గత ఏడాది డిసెంబర్ నెలలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఒకసారి ఐపిఎస్‌ల బదిలీలు జరగడం తెలిసిందే. అప్పట్లో భారీగా బది లీలు వుంటాయని అనుకున్నా కుదరలేదు. ఈలోపు పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడడం, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఈ బదిలీలు ఆగిపోయాయి. అయితే ఎన్నికల వేళ ఆరోపణలు వున్న వారిని ఎన్నికల కమిషన్ ఉన్నపళంగా బదిలీ చేసి వారి స్థానాల్లో ఇతరులను నియమించడం విదితమే. ఇక ప్రస్తుత విషయానికి వస్తే ఎన్నికల కోడ్ ముగిసింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులతో పాటు బదిలీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో పోలీసు శాఖలో కీలక పోస్టుల్లో కొత్త వారిని నియమించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో డిజిపి పోస్టులు రెండు ఖాళీగా వున్నాయి. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ రాజీ వ్ రతన్ గత ఏప్రిల్ నెల తొమ్మిదవ తేదీన గుండెపోటుతో మరణించగా, తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టిఎస్ నాబ్) డైరక్టర్ సందీప్ శాండిల్యా గత నెల 31 వ తేదీన పదవీ విరమణ చేశారు. వీరిద్దరు డిజి హోదాలో వున్నవారు కావడం గమనార్హం.

సందీప్ శాండిల్యకు యేడాదిపాటు పదవీ పొడిగింపు ఇచ్చి అదేపోస్టులో నియమించినా ఆయనకు ఎక్స్ కేడర్ హోదా, యూనీఫాం లేని విధులు కేటాయించారు. వీరిలో రాజీవ్ రతన్ 1991 బ్యాచ్ అధికారి కాగా సందీప్ శాండిల్యా 1993 బ్యాచ్ అధికారి. వీరిద్దరి స్థానాల్లో ఇద్దరు అధికారులకు డిజిలుగా పదోన్నతులు ఇచ్చేందుకు సర్కారు సిద్దంగా వున్నట్లు సమాచారం. సీనియారిటీ ప్రకారం 1994 బ్యా చ్‌లో హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డిలు ముందు వరుసలో వున్నారు. వీరిద్దరికన్నా ముందు ఇదే బ్యా చ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే సీనియర్ కావడం గమనార్హం. అయితే కేంద్ర సర్వీసులో వున్న ఆప్టే తెలంగాణకు ఇప్పటికిప్పుడు వచ్చే అవకాశాలు లేనందున శ్రీనివాస్ రెడ్డి, శివధర్ రెడ్డిలకు డిజిలుగా పదోన్నతులు లభించేందుకు ఎలాంటి అడ్డంకులు లేవు. ఇందులో శ్రీనివాస్ రెడ్డికి వచ్చే ఏడాది ఆగస్టు వరకు సర్వీసు వుండ గా, శివధర్ రెడ్డికి 22 నెలల సర్వీసు వుంది. వాస్తవానికి రాష్ట్రానికి మూడు కేడర్ డిజి పోస్టులు మరో మూడు ఎక్స్ కేడర్ డిజి పోస్టులను కేంద్రం మంజూరు చేసింది . ప్రస్తుతం డిజి హోదాలో 1990 బ్యాచ్‌కు చెందిన డిజిపి రవి గుప్తా, ఇదే బ్యాచ్‌కు చెందిన రోడ్ సేఫ్టీ విభాగం డిజి అంజనీ కుమార్, 1991 బ్యాచ్‌కు చెందిన ఎసిబి డిపి సి.వి ఆనంద్, 1992 బ్యాచ్‌కు చెందిన హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్‌లు వున్నారు. వీరిలో రవి గుప్తాకు వచ్చే ఏడాది డిసెంబర్ వరకు, అంజనీ కుమా ర్‌కు రెండేళ్లు, జితేందర్‌కు 15 నెలల సర్వీసు వుంది. డిజిపి రవి గుప్తా, ఎసిబి డిజి ఆనంద్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్‌లు కేడర్ డిజి పోస్టులో వుండగా రోడ్ సేఫ్టీ విభాగం డిజి అంజనీ కుమార్ ఎక్స్ కేడర్ డిజి పోస్టులో వున్నారు. ఖాళీగా వున్న మరో రెండు డిజి పోస్టుల ను సిటీ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డిల చేత భర్తీ చేసేందుకు సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. విశ్వస నీయ సమాచారం మేరకు, సచివాలయం, డిజిపి కార్యాలయంలో కొన్ని రోజులుగా వెలువడుతున్న వార్తల ప్రకారం డిజిపి రవి గుప్తాను బదిలీ చేసేందుకు సర్కారు నిర్ణయించినట్లు తెలిసింది. ఆయన స్థానంలో నిఘా విభాగం అదనపు డిజిగా వున్న శివధర్ రెడ్డిని డిజిగా పదోన్నతి కల్పించి నియమించేందుకు సర్కారు నిర్ణయించిందని కూడా వార్తలు వస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన డిసెంబర్ మూడవ తేదీన అప్పటి డిజి అంజనీ కుమార్ అప్పటి పిసిసి అధ్యక్షుడుగా వున్న రేవంత్ రెడ్డిని ఆయన ఇంటికి వెళ్లి కలవడంతో ఆ గ్రహించిన ఎ న్నికల సంఘం వున్న పళంగా సస్పెండ్ వేయడం తెలిసిందే. ఆయన స్థానంలో అందరికంటే సీని యర్‌గా వున్న రవి గుప్తాను డిజిగా నియమించడం విదితమే. రాష్ట్రంలో డిజిపిగా వున్న ఒక సీనియర్ ఐపిఎస్ అధికారిని ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అయితే వారం రోజుల తరువాత ఈ సస్పెండ్‌ను తొలగించడంతో ఆయనకు రోడ్ సేఫ్టీ విభాగం డిజిగా సర్కారు నియమిం చింది. డిజిపిగా ఏడు నెలల క్రితం విధుల్లో చేరిన రవి గు ప్తా వివాదరహిత అధికారిగా పేరొందడం గమనార్హం. ఆయన బదిలీపై ఊహాగానాలు వెలువడుతున్న నేపథ్యంలో సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి ్స వుంది. దీంతో పాటు కొందరు కమిషనర్లు, ఇంకొందరు డిఐజిలు, ఎస్‌పిల బదిలీలు కూడా జరగనుందని వార్తలు వస్తున్నాయి.



సోమవారం న్యూఢిల్లీలో బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనాతో విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ భేటీ దృశ్యం

# విభజన చట్టంలోని అంశాల అమలు కోసం కృషి చేయండి

**తెలుగు రాష్ట్రాల కేంద్రమంత్రులకు**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 10:** కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ఆదివారం సాయంత్రం మంత్రివర్గం కొలువు దీరింది. రాష్ట్రపతిభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానిసహా 72 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి మోడీ మంత్రివర్గంలో చోటు దక్కిన విషయం తెలిసిందే. వారిలో తెలంగాణకు చెందిన వారు ఇద్దరు, ఎపి నుంచి ముగ్గురు ఉన్నారు.

ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐదుగురు మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్(ట్విట్టర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతి రాజు శ్రీనివాసవర్మకు శుభాకాంక్షలు తెలిపారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రంనుంచి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధుల విడుదల కోసం కృషి చేయాలని కోరారు. పథకాలు, ప్రాజెక్టుల సాధ నకు కృషి చేయాల్సిందిగా కోరారు.

ఈ మేరకు సిఎం రేవంత్ ట్వీట్ చేశారు. కాగా, మోడీ మంత్రి వర్గంలో తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి (కేబినెట్‌మంత్రి), బండి సంజయ్(సహాయ మంత్రి) చోటుదక్కించుకు న్నారు. అలాగే ఎపి నుంచి రామ్మోహన్‌నాయుడు కేబినెట్ మినిస్ట్రీ దక్కిం చుకోగా... పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మలకు సహాయమంత్రుల పదవులు దక్కాయి.

# డిజిపి పేరుతో పాతబస్తీ యువకుడికి ఫేక్‌కాల్

**సైబర్ క్రైం పోలీసుల విచారణ**

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఆగడం లేదు. ఇప్పటి వరకు అనేక రకాల మోసాలకు పాల్పడుతున్న ఈ నేరగాళ్లు కొన్నిసార్లు కలెక్టర్లు, జిల్లాల ఎస్‌పిలు, ఇతర ఉన్నతాధికారుల ఫోటోలు ఎదుటి వ్యక్తి ఫోన్‌లో వచ్చేలా చూస్తూ బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దండుకుంటుండడం తెలిసిందే. తాజాగా పాత బస్తీలోని ఓ యువకుడికి డిజిపి రవి గుప్తా ఫోటోతో ఒక ఫోన్ వచ్చింది. ఫోన్‌చేసిన వ్యక్తి తాను డిజిపి రవిగుప్తా మాట్లాడుతు న్నానని, నీ తమ్ముడు డ్రగ్స్ కేసులో దొరికిపోయాడు. వెంటనే లక్ష రూపాయలు ఆన్‌లైన్‌లో పంపాలి. లేకుంటే నీ తమ్ముడిపై కేసు నమోదు చేసి చిత్ర హింస లకు గురిచేస్తాం అని చెప్పాడు. సాక్షాత్ డిజిపి తనకు ఫోన్ చేయడం ఏమిటని కంగారుపడ్డ ఆ యువకుడు దీనిపై ఆరా తీయడంతోపాటు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వెంటనే రంగంలో దిగి బాధిత యువకుడి ఫోన్‌ను పరిశీలించగా ఈ నంబర్ పాకిస్తాన్‌కు చెందినదని తేలింది. దీనిపై సైబర్ క్రైం పోలీ సులు విచారణ చేబట్టారు. నిందితుడి కోసం గాలింపు జరుగుతోంది. ఈ తరహాలో ఫోన్‌లు చేసే వారిని నమ్మవద్దని పోలీసులు కోరారు.

# దేశానికి వ్యవసాయ రంగమే కీలకం

**గవర్నర్ సిపి రాధాకృష్ణన్**
**వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరో స్నాతకోత్సవంలో**
**విద్యార్థులకు పట్టాలు, బంగారు పతకాలు అందజేత**



సోమవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరో స్నాతకోత్సవంలో విద్యార్థినికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న గవర్నర్ సిపి రాధాకృష్ణన్

**హైదరాబాద్ (అత్తాపూర్), జూన్ 10, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరో స్నాతకోత్సవం సోమ వారం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ, ఝార్ఖండ్ రాష్ట్రాల గవర్నర్, పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవంలో గవర్నర్ మాట్లాడుతూ.. దేశానికి వ్యవసాయం రంగం కీలకమని, మానవ సమాజం మనుగడకి వ్యవసాయమే ప్రధాన ఆధారమన్నారు. రైతులు పరిశోధన, ప్రయోగ ఫలితాలని ప్రత్యక్షంగా చూస్తేనే వాటిని స్వీకరిస్తారని, శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. నీటి సమర్థ యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపుపై ప్రత్యేకదృష్టి సారించాలని ఆయన సూచించారు. వ్యవసాయానికి కీలకం విత్తనం అని పిజెటి ఎస్ఎయు మెరుగైన వంగడాల్ని రైతాంగానికి అందిస్తుండడం హర్షదాయకమని అభిప్రాయ పడ్డారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం, అంకితభావంతో ముందుకెళ్లాలని, అన్ని విషయాల్లోనూ పాశ్చాత్య ధోరణుల్ని గుడ్డిగా అనుసరించొద్దని హితవు పలికారు. మోడీ పాలనలో రైతాంగం ఆత్మహత్యలు తగ్గాయని గవర్నర్ పిజెటిఎస్ఎయు కులపతి రాధాకృష్ణన్ వివరించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ చల్లా శ్రీనివా సులు శెట్టి ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన తాను ఈ వ్యవసాయ కళాశాలలోనే చదివానని, నేడు ఈ స్థానంలో ఉన్నందుకు గర్విస్తున్నానన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయరంగ అభివృద్ధికి అధునాతన టెక్నాలజీలు దోహదం చేయాలన్నారు. 82 శాతం సన్న, చిన్నకారు రైతులేనన్నది గుర్తుంచుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో పరిశోధనలకు కేటాయింపులు పెరగాలని, గిడ్డంగుల నిర్మాణం, ఫుడ్ ప్రాసెసింగ్‌లకి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. వ్యవసాయ కార్యదర్శి ఎపిసి, పిజెటిఎస్ఎయు ఇన్‌చార్జి ఉపకులపతి ఎం.రఘునందన్‌రావు విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా 587 మందికి అండర్‌గ్రాడ్యుయేట్ పట్టాలను, 165 మందికి పిహెచ్‌డి, పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాలని అందించారు. 11మంది పిజి విద్యార్థులు, 12 బంగారు పతకాలు, 8 మంది యుజి విద్యార్థులు 19 బంగారు పతకాలని సాధించారు. వీరిని గవర్నర్ సిపి రాధాకృష్ణన్, శ్రీనివాసులుశెట్టి, ఉపకులపతి తదితరులు అభినందించారు. బజ్జూరి దివ్యం, వెలిచాల సాయి ప్రత్యూష చెరొక ఆరు బంగారు పతకాలను సాధించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ పి.రఘు రామిరెడ్డి, వర్సిటీ అధికారులు, బోర్డు సభ్యులు, అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు, విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతులు, అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మరోసారి హోంశాఖ సహాయమంత్రి

**2019లో కిషన్‌రెడ్డి, నేడు బండి సంజయ్**
**సంజయ్‌కు రాష్ట్ర పోలీసు శాఖ తరపున ప్రోటోకాల్ భద్రత**

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణకు మరోసారి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి పదవి లభించింది. 2019లో సికిందరాబాద్ నుంచి గెలుపొందిన కిషన్‌రెడ్డికి ఈ పదవి దక్కగా తాజాగా కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ను వరించింది. కాగా బండి సంజయ్‌కు రాష్ట్ర పోలీసు శాఖ తరపున ప్రోటోకాల్ భద్రత లభించనుంది. ఉమ్మడి ఎపి నుంచి ఇప్పటి వరకు అనేక మంది కేంద్ర మంత్రులుగా బాధ్యతలు నిర్వహించినా హోంశాఖ సహాయ మంత్రిగా నియమితులైన మొదటివ్యక్తి కిషన్‌రెడ్డి కాగా, రెండో వ్యక్తి బండి సంజయ్ కావడం గమనార్హం. కాగా బండి సంజయ్ ఐఎస్ఐ ఉగ్రవాదుల హిట్ లిస్టులో వుండడంతో ఆయనకు అదనపు పోలీసు ఎస్కార్ట్ కల్పించేందుకు నగర పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోసాగింది.

తెలుగు రాష్ట్రాల్లో చిరపరిచితులైన బిజెపి నేత, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కు ప్రోటోకాల్ భద్రత కల్పించేందుకు ప్రోటోకాల్ విభాగంతో పాటు పోలీసు యంత్రాంగం చర్యలు చేబట్టింది. ఆదివారం కొలువు తీరిన ఎన్‌డిఎ సర్కారు కొత్త మంత్రులకు సోమవారం శాఖలను కేటాయించింది. కిషన్‌రెడ్డికి బొగ్గు గనుల శాఖను, బండి సంజయ్‌కు హోంశాఖ సహాయ మంత్రి కేటాయించారు. ఇంతకుముందు సికిందరాబాద్ నుంచి గెలుపొంది పలుమార్లు కేంద్రమంత్రిగా పనిచేసిన బండారు దత్తాత్రేయకు ప్రోటోకాల్ భద్రత లభించడం తెలిసిందే. దత్తాత్రేయతో పాటు ఉమ్మడి ఎపి నుంచి కేంద్ర మంత్రులుగా పనిచేసిన జైపాల్‌రెడ్డి సహా మరికొందరికి కూడా ప్రోటోకాల్ మర్యాదలు లభించాయి. తాజాగా హోంశాఖ సహాయ మంత్రిగా నియమితులైన బండి సంజయ్‌కు ప్రోటోకాల్‌తో పాటు పోలీసు భద్రత అదనంగా సమకూరనుంది. తెలంగాణ సర్కారు ప్రోటోకాల్ భద్రత కల్పించేందుకు సన్నాహాలు చేబట్టింది. మామూలుగా అయితే కేంద్ర మంత్రులకు వై లేదా ఎక్స్ కేటగిరి భద్రత కల్పిస్తారు. సంజయ్‌కు గతంలో కిషన్‌రెడ్డికి లభించినట్లుగానే వై కేటగిరి భద్రత లభించే వీలుంది. అయితే ఆయన ఉగ్రవాదుల హి ట్‌లిస్టులో వుండడంతో బుల్లెట్ ప్రూఫ్ కారుతోపాటు అదనపు పోలీసు ఎస్కార్టు కేటాయించే వీలుంది. సంజయ్‌కు రెండు ఎస్కార్టు వాహనాలు లభించనున్నాయని తెలిసింది.

కేంద్రమంత్రిగా సంజయ్ ఎక్కువకాలం ఢిల్లీలోనే వుండే వీలున్నా ఆయన కరీంనగర్ వాస్తవ్యులు కావడంతో అక్కడ కూడా భారీ భద్రత కల్పించేందుకు ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్‌లో వుండే పక్షంలో ఆయన వుండే నివాసం వద్ద కూడా భద్రతను కల్పించేందుకు పోలీసు శాఖ ఏర్పాట్లు చేయసాగింది. కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షాకు సహాయ మంత్రులుగా ఇద్దరు పనిచేసే ఆనవాయితీ చాలా కాలం నుంచి వుంది. ఇందులో ఒకరు దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాలకు, మరొకరు తూర్పు, ఈశాన్య రాష్ట్రాలను పర్యవేక్షిస్తుంటారు.

సంజయ్ హైదరా బాద్‌కు చెందిన వారు కావడంతో ఆయన దక్షి ణాది, ఉత ్తరాది రాష్ట్రాలలో హోం శాఖ మంత్రికి సహాయకులుగా వుండే వీలుంది. దక్షిణాది రాష్ట్రాలో అనేక పోలీసు విభాగాలు వుండడం, ఉగ్రవాదంపై పోరుకు సంబంధించిన కీలక విభాగాలుండడంతో వీటన్నింటిని నియంత్రించే బాధ్యతలను కేంద్రం సంజయ్‌కు అప్పగించే వీలుంది. సర్దార్ వల్లభభాయి జాతీయ పోలీసు అకాడమి, జాతీయ దర్యాప్తు సంస ్థ (ఎన్ఐఎ), జాతీయ భద్రతా బలగం (ఎస్ఎస్‌జి), సిఆర్‌పిఎఫ్ బలగాల పనితీరును సంజయ్ ఇక ముందు సమీక్షించే వీలుందని సమాచారం. ఈ నేపథ్యంలో సంజయ్‌కు అదనపు భద్రత అవసరమని పోలీసు ఉన్నతాధికారులు భావించి ఎస్కార్టు వాహనాలతోపాటు అదనంగా గన్‌మెన్లను ఏర్పాటు చేయనున్నారు.

# దేశం మొత్తం మనపై ఎంతో నమ్మకంతో ఉంది

**వికసిత్‌భారత్ లక్ష్యసాధనలో**
**మనపై గురుతర బాధ్యత**
**పిఎంఒ సిబ్బందితో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, జూన్ 10:** ఎన్డీయే ప్రభుత్వంలో మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర దామోదర దాస్ మోడీ సోమవారం ప్రధాని కార్యాలయంలో తనబాధ్యతలను స్వీకరించారు. పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి 18వ విడత నిధులు విడుదల ఫైలుపై తొలిసంతకం చేసారు. అనంతరం ప్రధాని కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన ముఖాముఖిలో ఉద్యోగులందరూ సమిష్టిగా మరింత ముందుకుపోవాలని అన్నారు. దేశం మొత్తం పిఎంఒ బృందంపై ఎంతో నమ్మకం పెంచుకున్నదని, అందువల్లనే వికసిత్‌భారత్ 2047 లక్ష్యాల సాధనలో మొదట దేశం అన్న లక్ష్యంతోముందుకు పోవాల్సి ఉందన్నారు. అభివృద్ధిపరంగా గతంలో ఏదేశం సాధించని లక్ష్యాలు, అధిరోహించలేని శిఖరాలకు భారత్ చేరడంలో మన పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణ, కర్తవ్య శుద్ధిపై ఈ ఎన్నికలు రాజముద్ర వేసాయని అభివృద్ధికి సహకారంలో కీలకమైనది ఉద్యోగులేనని అందరికీ తెలిసిందేనన్నారు. తన కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తక్షణమే కర్తవ్య నిర్వహణలోకి వెళ్లాలని, దేశం మొత్తం పిఎంఒ టీమ్‌పై ఎంతో విశ్వాసంతో ఉన్నదన్నారు. గడచిన పదేళ్లలో సాధించిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని అదే బాటలో మరింత ముందుకు వెళ్లాలని, ఏ ఒక్కదేశం సాధించలేని ఉన్నత శిఖరాలను మనం చేరు కోవాలని ప్రధానిమోడీ వారికి ఉద్బోధించారు. ఆలోచనల్లో స్పష్టత, చేసేపనిపై నమ్మకం, శరవేగంతో ముందుకువెళ్లే నైజం ఉంటే వైఫల్యాలు అనేవి మన దరిదాపుల్లోకే రావని మోడీ అన్నారు. పిఎంఒ కార్యాలయ ఉద్యోగులు కొత్తకొత్త ఆలోచనలు, సృజనాత్మకతతో ముందుకురావాలని కోరిన ప్రధాని తన విజయానికి రహస్యాలను కూడా వెల్లడించారు. తనలో ఉన్న శక్తికి ప్రధాన రహస్యం కూడా ఒక విజయవంతమైన వ్యక్తి తనలోని విద్యార్థిని ఎల్లవేళలా సజీవంగానే కొనసాగిస్తాడని నిత్య విద్యార్థిగా అన్వేషణ చేస్తానని అన్నారు.

# ఇక ప్రత్యక్ష రాజకీయాలకు దూరం

**ఎపి మాజీ ఎంపి**
**కేశినేని నాని కీలక నిర్ణయం**

**విజయవాడ, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస (నాని) ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలనే కీలక నిర్ణయం తీసుకున్నారు. 2014, 2019లో తెలుగుదేశం పార్టీని లోక్ సభకు ఎన్నికైన నాని 2024 ఎలక్షన్స్‌లో వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. స్వయనా తమ్ముడు కేశినేని శివనాథ్(చిన్ని) ఆయనపై తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసి రెండు లక్షల ఓట్లు పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. తాను రాజకీయాల నుంచి దూరంగా ఉన్నా ప్రజలకు అందుబాటులో ఉంటానని, విజయవాడ అభివృద్దిలో అంతర్భాగంగా ఉంటానని ఆయన ఎక్స్ సామాజిక మాధ్యమం(ట్వీటర్ల)లో ట్వీట్ చేసారు. ఎంపీగా విజయవాడ అభివృద్ధి శక్తి వంచన లేకుండా పనిచేసాను. ప్లైవోవర్ల నిర్మాణం, ఎన్నో కీలక అభివృద్ధి పనులు చేసాన్నారు. 'జాగ్రత్తగా ఆలోచించి, ఆలోచించిన తరువాత రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను' అని అన్నారు.

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీచేయబడిన నోటీసు**
(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశములతో ప్రచురించబడినది)

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి **ఆల్ ఇండియా జనతా పరివార్** (పార్టీ పేరు) అధ్యక్షులు/జనరల్ సెక్రెటరీ అయిన శ్రీ/శ్రీమతి/కుమారి **కటకం కమలాకర్** గారు తమ పార్టీని "రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా" తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చెసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో (1) శ్రీ/శ్రీమతి/కుమారి **కొమ్ముల శ్రీనివాస్‌గారు ఉపాధ్యక్షులు** (2) శ్రీ/శ్రీమతి/కుమారి **కొమ్ముల మధులతగారు ప్రధాన కార్యదర్శి** (3) శ్రీ/శ్రీమతి/కుమారి **కటకం సాహిత్యగారు కోశాధికారి**, ప్రధాన కార్యవర్గ సభ్యులు, మరియు పార్టీ యొక్క ప్రధాన కార్యాలయము 6-3-650, నోవ ఇఎన్‌టి హాస్పిటల్ ప్రక్కన, గ్రౌండ్ ఫ్లోర్, షాప్ నెం.8, సోమాజీగూడ, హైదరాబాద్, తెలంగాణ. సదరు పార్టీ రిజిస్ట్రేషనుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, DTCP భవనము, A.C. గార్డ్స్, హైదరాబాద్-500 004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు **ఆల్ ఇండియా జనతా పరివార్** (పార్టీ పేరు)ను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

సం/-. అధ్యక్షులు/జనరల్ సెక్రటరీ
ఆల్ ఇండియా జనతా పరివార్ (రాజకీయ పార్టీ పేరు).

# నీటి సంక్షోభంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**ఢిల్లీ ప్రభుత్వ పిటిషన్ లోపాలపై ఆగ్రహం**



**న్యూఢిల్లీ, జూన్ 10:** దేశరాజధాని ఢిల్లీలో నీటి సంక్షోభం తీవ్రమవుతున్న వేళ సుప్రీంకోర్టు ఇటీవలే అక్కడి ప్రభుత్వాన్ని సంక్షోభ నివారణకు తీసుకున్న చర్యలపై పిటిషన్ దాఖలు చేయాలని కోరింది. కోర్టు ఆదేశాలనుకనుగుణంగా ఆప్ సర్కార్ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఈ పిటిషన్‌పై సోమవారం విచారించిన ధర్మాసనం దాంట్లోని లోపాలపై మండిపడింది. రాజధానిలో నీటి సంక్షోభాన్ని తగ్గించడానికి హిమాచల్ ప్రదేశ్ నుంచి మిగులు జలాలను ఢిల్లీకి తరలించేలా హర్యానాను ఆదేశించాలని కోరుతూ ఢిల్లీ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే అందులోని లోపాలను సరిదిద్దనందుకు ఢిల్లీ సర్కార్ తీరును సుప్రీం తప్పుబట్టింది. ఢిల్లీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌లో లోపం కారణంగా రిజిస్ట్రీలో అఫిడవిట్‌లను ఆమోదించడం లేదని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ప్రసన్న బి వరాలేతో కూడిన బెంచ్ పేర్కొంది. మీరు లోపాన్ని ఎందుకు సరిచేయలేదు? మేము పిటిషన్‌ను కొట్టివేస్తాం. పరిస్థితి తీవ్రత దృష్ట్యా గతంలోనే సరైన వివరాలతో పిటిషన్ దాఖలు చేయాలని కోరాం. కోర్టు విచారణలను తేలికగా తీసుకోకండి అని కోర్టు పేర్కొంది. అనంతరం కేసు విచారణను జూన్ 12కు వాయిదా వేసింది. ఢిల్లీలో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో రాజధాని ప్రజలు అటు ఎండలతో పాటు నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఢిల్లీ ప్రభుత్వం హిమాచల్ ప్రభుత్వాన్ని నీరు కావాలని కోరగా సానుకూలంగా స్పందించింది. దీంతో సుప్రీంకోర్టు కూడా ఢిల్లీకి 137 క్యూసెక్కుల అదనపు నీటిని విడుదల చేయాలని ఆదేశించింది. హిమాచల్ నుంచి ఢిల్లీకి నీటిని సులభతరం చేయాలని హర్యానాను కోరింది. హిమాచల్ నుంచి అందుతున్న నీటిని ఢిల్లీలోని వజీరాబాద్‌కు ఎలాంటి ఆటంకం లేకుండా చేరేలా హర్యానా ప్రభుత్వం అనుమతించాలని, తద్వారాఢిల్లీ ప్రజలకు తాగునీరు అందుతుందని కోర్టు పేర్కొంది. జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, కెవివిశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ హిమాచల్ అదనపు నీటిని సరఫరా చేయడానికి అంగీకరించిందని తెలిపింది. నీటి విషయంలో రాజకీయాలు ఉండకూడదని, నీటిని విడుదల చేయాలని ధర్మాసనం ఆదేశం ఇచ్చింది. మండుతున్న ఎండలతో ఢిల్లీకి నీటి అవసరం పెరిగిందని, దేశ రాజధాని అవసరాలను తీర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిటిషన్‌లో పేర్కొంది.

**భారత ప్రభుత్వం**
**పెట్రోలియం మరియు పేలుడు మందు పదార్థాల భద్రతా సంస్థ**
**(PESO)**

**సమర్థులైన వ్యక్తి ఎంపిక**

పెట్రోలియం మరియు పేలుడు మందు పదార్థాల భద్రతా సంస్థ (PESO), 2002 పెట్రోలియం నిబంధనలు మరియు 2016 స్టాటిక్ & మొబైల్ ప్రెషర్ వెస్సల్స్ (అన్‌ఫైర్డ్) నిబంధనలు క్రింద సమర్థత గల వ్యక్తులను రాత పరీక్ష ద్వారా గుర్తించే ప్రతిపాదన చేపట్టింది.

సామర్థ్యశక్తివంతులుగా గుర్తింపు పొందదలచిన ఉద్దేశ్యం గల వ్యక్తులు లేదా సంస్థలు కనిష్ఠ అర్హతా ప్రమాణం మరియు పరీక్ష విధానం యొక్క షెడ్యూల్ వివరాలకు సంబంధించిన సవివర ప్రకటనకు **www.peso.gov.in** పై సంప్రదించవచ్చును.

**చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోసివ్స్, నాగపూర్**

CBC05209/11/0001/2425

వార్త

పూర్వీకుల ఘనత మీద బతికే వారిని మృతవీరుల జాబితాలో చేర్చవచ్చు.

-లాసన్

# 'ధర'ల మంటలు!

అదుపు అజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతామంటూ ఎవరు అధికారంలోకి వచ్చినా చెప్పే మాటలే చెప్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం చేయలేకపోతున్నారు. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదే అన్నట్లుగా ఉంది ధరల నియంత్రణలో పాలకుల ధోరణి. ఏపార్టీ అధికారంలోఉన్నా మెతకవైఖరి అవలంబిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన నాయకులే అధికారంలోకి రావడంతోనే మారిపోతున్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపులేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఒక పట్టణంలో ఉన్నధర మరో నగరంలో ఉండడం లేదు. ధరలు కొండెక్కడానికి గలకారణాలు, కారకులెవరో ఎవరికి చెప్పుకోవాలో, చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. పోని పంటల దిగుబడి తగ్గి డిమాండ్ పెరిగి ధరలు పెరిగాయన్నంటు కూడా లేదు. గత ఐదారేళ్లుగా సకాలంలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. దిగుబడులు పెరుగుతూనే ఉన్నాయి. నిత్యం అవసరమయ్యే బియ్యం సంగతినే తీసుకుందాం. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా వరి ధాన్యం దిగుబడులు విపరీతంగా పెరిగాయి. నిల్వలు చేసుకునేందుకే గోదాములు సరిపోవడం లేదు. కానీ బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గతంలో ఎప్పుడూలేని విధంగా ఈసారి నాణ్యత కలిగిన బియ్యం ప్రస్తుతం మార్కెట్లో గతంలో ఎప్పుడూలేని విధంగా అరవై రూపాయలకుపైగా ఎగబాకింది. ఒక్క బియ్యమే కాదు. ఉప్పు, పప్పు లాంటి సరుకులు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. కందిపప్పు కిలో రెండువందలకుపైగా పెరిగిపోయింది. ఇదిఅది అనికాదు. అన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయి. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తుందంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. ఈ వ్యత్యాసం పెరిగి గిట్టుబాటుకాక అన్నం పెట్టే రైతులే అన్నానికి జరక్కా ఆత్మాభిమానం చంపుకోలేక బలవన్మరణాలకు గురవుతున్నారు. రైతుల వద్ద పంట ఉన్నప్పుడు వాటిధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద నుంచి గోదాముకు చేరుకో గానే ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరతసృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఇదేదో కొత్తగా వచ్చిందని చెప్పడంలేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రాను రాను పెరిగిపోతున్నది. ఇందులో కొందరు దళారులు వ్యాపారస్తుల కీలకపాత్ర ఉందన్న విషయం అధికారులతో సహా పాలకులకు కూడా తెలియందికాదు. కొందరు దళారులు కమిషన్ రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటుధర ఇప్పించి వినియోగదారులకు సరైనధరలకు నిత్యావసర వస్తువుల ను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు అటు రైతులు, ఇటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయకపోగా కొన్ని చోట్ల వారితోనే కుమ్మక్కైపోతున్నారు. అనేక సందర్భాల్లో ఈ విషయాలు బయటపడ్డాయి. రైతులు తిరగబడ్డారు. ధర్నాలు చేశారు. కొన్నిచోట్ల దాడులు కూడా జరిగాయి. అయినా ఏమాత్రం ఫలితాలు ఉండడం లేదు. అందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదిక లెక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎప్పుడు, ఎవరు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ మార్కెట్ కమిటీలు రైతులపాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతుల ప్రతినిధులకు బదులు బంధుమిత్రులనో, అనుచరులనో రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నేతలు నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు ఇలారాజకీయ పునరావాసకేంద్రాలుగా రూపాంతరం చెందాయి. నేతల దయాదాక్షిణ్యాలతో ఎంపికైన పాలకమండళ్లు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రైతులవద్ద నుంచి వచ్చిన సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి సరుకులు తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. రైతుల పేరుతో గ్రామాల్లో సరుకులు నిల్వ చేసుకొని కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెరిగిన తర్వాత మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఇలా ఇష్టానుసారంగా ధరలు పెరిగిపోతున్నాయి. ఈ బాగోతమంతా బహిరంగంగా జరుగుతున్నా కోట్లాదిమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పాలకుల హెచ్చరికలు కమిటీలు, సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకొని అక్రమ నిల్వలపై దాడులు చేయించడంతో ఒక్కసారిగా ధరలు తగ్గుముఖం పట్టాయి. ఏదిఏమైనా అదుపు లేకుండా పెరిగిపోతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు, మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గలవారి గురించి చింతలేదుకానీ రెక్కాడితే డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమితి ఆదాయం గల వారి పరిస్థితి అయోమయంగా తయారవుతున్నది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్పసంసారాన్ని నడపలేని పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులుధరల నియంత్రణ విషయంలో ప్రత్యేకదృష్టిపెట్టాల్సిన అవసరముంది.

> నొప్పించేమాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.
>
> తిరుక్కురళ్



> మీ శత్రువు కోసం మీరు రాజేసిన నిప్పు మీ శత్రువు కంటే మిమ్మల్నే ఎక్కువగా కాలుస్తుంది.
>
> ఫ్రాన్సిస్ బేకన్



# ప్రజావాక్కు



### ప్రాణాలు తీస్తున్న ర్యాగింగ్

**కళాశాలలు,** విశ్వవిద్యాలయాలు కోర్సులకు నోటిఫికేషన్లు చూడగానే, తల్లిదండ్రులు వారికుమార్తెలను కొన్ని విద్యా సంస్థల్లో ర్యాంక్ వచ్చినా అక్కడహాస్టల్‌లో చేర్పించేందుకు భయపడుతున్నారు. గతంలో ఏదో చిన్న తమాషాగా ఉన్న ర్యాగింగ్ ప్రస్తుతం ప్రాణాలుతీసుకునే దుస్థితికి వచ్చింది. విద్యార్థులకు ఎక్కువగా డబ్బు ఇవ్వడం, వారు చేసిన తప్పులను వెనకేసుకు రావడం పెద్ద కారణం. సినిమాల్లో విలన్ మాదిరి తోటి విద్యార్థినులను వేధించడం, వికృత చేష్టలతో పైశాచిక ఆనందం పొందడం అలవాటైంది. మెడికల్ కాలేజీమెట్లెకి ఎదురుగా ర్యాగింగ్ నిషేధించబడింది అన్న సూచన ఉన్నా జూనియర్ విద్యార్థులు, తల్లిదండ్రులు సంఘాలు ఏమి కట్టడి చేయలేక వాటి నుండి తప్పించుకొని మెలగండి అని చెప్తున్నారు. ఈ విషయంలో ఎవరికి వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### ఇవిఎంల ట్యాంపరింగ్

**ఎలక్షన్** కమిషన్‌వారు ఈ ఇవిఎంలను ప్రవేశపెట్టినప్పటి నుంచి కూడా ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఈ ఇవిఎంలా ట్యాంపరింగ్ అనేది ఓ హాట్‌టాపిక్‌లా ప్రజల హృదయాల్లో నానుతూనే ఉంది అనేది పచ్చినిజం. ఒకవిధంగా చెప్పాలంటే మెజారిటీ ప్రజల అభిప్రాయం ప్రకారం ఈ ఇవిఎంలా పుణ్యమా అని ఒక పార్టీకి ఓటు వేస్తే మరో పార్టీకి ఓటు పడుతుందని వారంతా గగ్గోలు పెడుతున్నప్పటికీ నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తూనే ఉన్నారు ఎలక్షన్ కమిషన్‌వారు. ఇటీవల ముగిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో వైస్సార్సీపీపార్టీ కనీవినీ ఎరుగని రీతిలో ఘోర ఓటమి చవిచూడడం వెనుక ఈవిఎంల పాత్ర కచ్చితంగా ఉంది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### విశ్వ రహస్యాల అన్వేషణలో భారత్

**భారత** సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మూడవ సారిరోదసీ ప్రయాణం చేయడం స్ఫూర్తిదాయకమైన విషయం. రోదసియానంచేసేలా మనప్రభుత్వాలుఉన్నత చదువులు చదివినవారిని, శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలి. హైస్కూలు, స్థాయినుంచే విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు బోధించాలి. మనదేశంలో కూడా విద్యార్థినిలు అంతరిక్ష శాస్త్రవేత్తలుగా ఎదగాలి.

-అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

### ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి అవకాశం

కేంద్ర మాజీ మంత్రి, దివంగత ఎర్రన్నాయుడి కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన రామ్మోహన్‌నాయుడు వరుసగా మూడోసారిశ్రీకాకుళం నుంచి ఎపిగాఎన్నికయ్యారు. ఉత్తరాంధ్ర నుంచి వరుసగాగెలుస్తున్న యువనేతగా, పార్లమెంటరీ వ్యవహా రాల్లో అనుభవం ఉన్న నాయకుడిగా, తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో ప్రావీణ్యంతో రాష్ట్రానికిసంబంధించిన ప్రత్యేక హోదా, విభజన సమస్యలు, రైల్వేజోన్ ఏర్పాటు, పెండింగ్ ప్రాజెక్టులు తదితర అంశాలపై ప్రశ్నలు లేవనెత్తడం ద్వారా పార్లమెంట్ చర్చల్లో పాల్గొన్న ఆయన ఇప్పటికే తనదైన ముద్రవేశారు. వీటన్నింటిని పరిగణనలోకితీసుకుని చంద్రబాబు రామ్మోహన్‌నాయుడికి కేంద్రకేబినెట్ బెర్తు ఖరారు చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల నుండి కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా చాలా సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు, ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశం లభించింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### నిరుద్యోగాన్ని రూపుమాపాలి

ప్రపంచంలోనే ఇప్పుడు అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ అవతరించడం సంతోషకరం. అయితే మనదేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వసతులు పెరగడం లేదు. ప్రజల సంఖ్యపెరుగుతోంది కానీ వారికి ఉద్యోగ ఉపాధులు ఉండడం లేదు. దీంతో నిరుపేద, పేద, మధ్యతరగతి దిగువ మధ్యతరగతి జీవుల జీవనం ఏరోజుకారోజు అస్తవ్యస్తంగానే ఉంటున్నది. ప్రభుత్వబడ్జెట్‌లో ఆరోగ్యం, విద్యవంటి ప్రాధాన్యత గల రంగాలకు నిధులు కేటాయింపు నామమాత్రంగా ఉండడం వల్ల మానవ వనరులపై ప్రభావం చూపుతుందని మేధావుల విశ్లేషణ. వ్యవసాయరంగం కూడా కుదేలైపోయింది. ప్రభుత్వాలు తమకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రోడ్ల మరమ్మతు చేపట్టాలి

**చాలా చోట్ల** రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. పలుచోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. దెబ్బతిన్న రోడ్ల వల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. బిటి రోడ్లుగా మార్చుటకు కంకర వేసి వదిలేయడంతో కంకర పైకి రావడంతో దానిపై వాహనాలు నడపడం కష్టంగా మారింది. ఈ రోడ్లను వెంటనే బాగు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తోలు వలుస్తున్న టోల్‌టాక్స్!

**ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ ఎస్. టి.ఆర్ జిల్లా కీసర గ్రామంవద్ద టోల్‌గేట్, చిల్లకల్లు గ్రామం వద్ద ఉన్న టోల్‌గేట్ మధ్య దూరం కేవలం 22 కి.మీ మాత్రమే. అంటే ఒక వాహనదారుడు 50కి.మీ దూరంలో రెండు పర్యాయాలు టోల్‌టాక్స్ చెల్లించాల్సి వస్తోంది. ఇంత ఖర్చు చేసినా వాహనదారులకు మాత్రం టోల్‌గేట్‌ల వద్ద వేచిఉండే పరిస్థితి మెరుగుపడలేదు. టోల్‌గేట్ నిర్వాహకు లు నాసిరకం సెన్సార్‌లు వినియోగించడం వల్ల, తరచూ పనిచేయకపోవడంతో పెద్దఎత్తున వేచి ఉండాల్సి వస్తోంది. పండుగల సమయంలో అయితే గంటల కొద్దీ వాహనాలు వరుసలో నిలిచిపోతున్నాయి. ఈ అంశాన్ని ఆసారాగా చేసుకొని టోల్‌గేట్ విధానానికి బదులుగా జిపిఆర్ఎస్ విధా నాన్ని ప్రవేశపెట్టి వాహనం జాతీయ రహదారి ఎక్కిన వెంటనే ఎంత దూరం ప్రయాణం చేస్తే అంత దూరానికి టాక్స్ వసూలు చేస్తామని చెబుతున్నారు. ఇక జిపిఆర్ఎస్ ఏర్పాటు పేరిట మరల ఎంత దోపిడీ చేస్తారో చూడాలి.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ఇటీవల మళ్లీ టోల్‌గేట్ ధరలు పెంచారు. ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం అవుతున్నప్పటికీ కేంద్రప్రభుత్వం నిసిగ్గుగా టోల్‌టాక్స్‌లు, ధరలు పెంచుకొంటూ పోతోంది. టోల్ ధరలు పెంచక ముందు వరకు కేంద్రప్రభుత్వానికి యేడాదికి దాదాపు 80వేల కోట్ల రూపాయల ఆదాయం లభించేది. రానున్న అయిదేళ్లలో టోల్‌టాక్స్ పరిధిలోకి 27వేల కిలోమీటర్లను తీసుకురావడంతోపాటు యేడాదికి లక్ష కోట్ల రూపాయల ఆదాయం పొందే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికలకు ముందు కేంద్ర ఉపరితల రవాణా మంత్రివర్యులు గడ్కారీ స్వయంగా పార్లమెంటులో ప్రకటించారు. నిజానికి 2004 సంవత్సరానికి ముందు వరకు భారతదేశంలో టోల్‌విధానం లేదు. 2004లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వర్ణచతుర్భుజి పేరిట జాతీయ రహదారుల విస్తరణ కార్యక్రమం చేపట్టిన నాటి నుండి ఈ టోల్ విధానం అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1.4లక్షల కి.మీ. జాతీయ రహదారులు ఉండగా, ఇందులో 24,996 కి.మీకు కిలోమీటరకు ఏడు రూపాయలు (గతంలో ఏడు రూపాయలు ఉండేది, ఇటీవల ఎనిమిది రూపాయలకు పెంచారు) వంతున వాహనాల నుంచి టోల్‌టాక్స్ వసూలు చేస్తున్నారు. కొన్ని రహదారుల్లో కేంద్రప్రభుత్వానికి చెందిన నేషనల్ హైవే ఆథారిటీ సంస్థ వసూలు చేస్తుండగా, మరికొన్ని చోట్ల బిఓటి పద్ధతిలో రహదారులు నిర్మించిన సంస్థలు టోల్ ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. టోల్‌టాక్స్ విధానం అమల్లోకి వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా లారీ యజమానులు ఆందోళన వ్యక్తం చేయగా, కొత్తగా నిర్మించిన రహదారులలో రహదారుల నిర్మాణం కోసం చేసిన అప్పు తీరేంత వరకు అంటే 10-15 ఏళ్ల మాత్రమే వసూలు చేస్తామని ఆ తర్వాత టోల్‌టాక్స్ ఉండదని కేంద్రప్రభుత్వం నచ్చచెప్పింది. కాని వాస్తవంలో 15ఏళ్లు దాటిన తర్వాత కూడా వసూలు చేస్తూనే ఉన్నారు. టోల్‌టాక్స్ కేంద్రప్రభుత్వానికి మంచి ఆదాయ వనరుగా మారడం టోల్ ఆదాయంపై మరింత ఆశపెరిగింది. రెండేళ్ల క్రితం వరకు నాలుగు లైన్లు అంతకుమించి లైన్లు ఉన్న రహదారులకు మాత్రమే టోల్ గేట్‌లు ఏర్పాటు చేసి రుసుము వసూలు చేసేవారు. గాని తాజాగా కేవలం రెండు లైన్ల రహదారులకు కూడా టోల్ గేట్లు ఏర్పాటు చేస్తున్నారు. టోల్‌గేట్ల కారణంగా రవాణాలో తీవ్ర జాప్యం జరుగుతోందని, కావాలంటే టోల్‌గేట్ల వల్ల ప్రభుత్వానికి లభించే ఆదాయాన్ని డీజిల్, పెట్రోల్‌పై టోల్ సెస్ విధించి టోల్ కేంద్రాలు తొలగించాలని లారీ యజమానుల సంఘం కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందని ఆ సంఘం నేతలు పేర్కొన్నారు. విచిత్రం ఏమిటంటే ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రజలు గమనించాల్సిన అంశం మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే జాతీయ రహదారుల అభివృద్ధికిగాను కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా ఇప్పటికే పెట్రోలియం ఉత్పత్తులపై రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌ను విధిస్తోంది. ప్రస్తుతం ప్రజలు ప్రతి లీటర్ డిజిల్, పెట్రోల్ ధరలో ఏడు రూపాయలను జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. ఈ టాక్స్ ద్వారా 2018-19 సంవత్సరంలో 17వేల కోట్ల రూపాయలు వసూలు చేసింది. ఈ మొత్తం నిధులు కేంద్రప్రభుత్వానికే చెందుతాయి. నిబంధ



నల ప్రకారం ఈ నిధులను రహదారుల అభివృద్ధికి వినియోగించాల్సి ఉంది. అయితే ఇందుకు విరుద్ధంగా ఈ నిధులను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇదే సమయంలో కొత్త వాహనం కొనుగోలు చేసే ప్రతి కొనుగోలుదారుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన జిఎస్టీ చెల్లిస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు రోడ్‌టాక్స్ చెల్లిస్తున్నారు. (రాష్ట్ర ప్రభుత్వాల టాక్స్ విషయానికి వస్తే ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానం అమలువుతోంది). తెలుగు రాష్ట్రాల్లో ద్విచక్ర వాహనం కొనుగోలు చేసేవాహన ధరను బట్టి 9శాతం, నాలుగు చక్రాల వాహనం విషయానికి వస్తే 10లక్షల లోపు ధర కలిగిన వాహనాలకు 12 శాతం, 10 లక్షలు ధర దాటిన వాహనాలకు 14 శాతం రోడ్‌టాక్స్‌ను వసూలు చేస్తున్నారు. అంటే 10 లక్షల రూపాయల ఖరీదు చేసే వాహనం కొనుగోలు చేస్తే రోడ్ టాక్స్ నిమిత్తం లక్షకు 14వేలు వంతున లక్షా 14వేల రూపాయలు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. ఒక వాహనం ఉండగా మరో వాహనం కొనుగోలు చేస్తే అదనంగా రెండు శాతం వసూలు చేస్తారు. అంటే ఇప్పటికే మనకు స్కూటర్ ఉండి, కొత్తగా కారుకొనుగోలు చేస్తే లక్షకి రెండు శాతం వంతున 20వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించే రోడ్‌టాక్స్‌ను రహదారుల నిర్మాణానికి వినియోగించడం ప్రభుత్వాల బాధ్యత. కానీ వాహనాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఇతరత్రా అవసరాలకు వాడుకుంటూ టోల్‌పేరిట మరల టాక్స్ వసూలు చేస్తున్నారు. చిత్తం వచ్చినట్లు టోల్‌టాక్స్‌లు పెంచడమే కాకుండా ఫాస్ట్‌టాగ్ లేని వాహనాలకు రెట్టింపు వసూలు చేస్తున్నారు. అసలు ఫాస్ట్‌టాగ్ విధానం వెనుక కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే కుట్రదాగి ఉంది. పైగా ఫాస్ట్‌టాగ్ పేరిటఅకౌంట్లు ఎయిర్‌టెల్, జియోలతోపాటు వివిధ ప్రైవేట్ బ్యాంక్‌లలో ఓపెన్ చేసి వందల రూపాయలు డిపాజిట్ చేయాల్సి వస్తోంది. 2017 సంవత్సరంపు లెక్కల ప్రకారం భారత దేశంలో దాదాపు 25 కోట్లకుపైగా వాహనాలు ఉన్నాయి. ఈ వాహన యజమానులు ఒక్కొక్కరు తమ అకౌంట్లో కనీసం 200 రూపాయలు డిపాజిట్ చేసినా ఆయాబ్యాంక్‌లు, ఎయిర్‌టెల్ వంటి సంస్థలవద్ద ఎటువంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేని 5060 కోట్ల రూపాయల ప్రజల డబ్బు నిల్వ ఉండిపోతోంది. కొన్ని సంస్థలు డిపాజిట్ 500 రూపాయలుగా వసూలు చేసేపక్షంలో ఎంత డబ్బు ఆయా సంస్థలకు ఆయాచితంగా లభిస్తుందో అర్థం చేసుకోవచ్చు. కార్పొరేట్ సంస్థలకు వేలకోట్ల రూపాయలు సమకూర్చి పెట్టడంలో భాగంగానే కేంద్రప్రభుత్వం ఫాస్ట్‌టాగ్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. నిబంధనల ప్రకారం టోల్‌గేట్‌లమధ్య కనీసం 50.కి.మి దూరం ఉండాలి. కానీ దేశంలో అనేక ప్రాంతాలలో 30 లేదా 40కి.మీ దూరంలో కూడా టోల్ గేట్‌లు ఏర్పాటు చేశారు. ఈ కారణంగా కూడా ప్రజలు దోపిడీకి గురవుతున్నారు. ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ ఎస్.టి.ఆర్ జిల్లా కీసర గ్రామంవద్ద టోల్‌గేట్, చిల్లకల్లు గ్రామం వద్ద ఉన్న టోల్‌గేట్ మధ్య దూరం కేవలం 22 కి.మీ మాత్రమే. అంటే ఒక వాహనదారుడు 50కి.మీ దూరంలో రెండు పర్యాయాలు టోల్‌టాక్స్ చెల్లించాల్సి వస్తోంది. ఇంత ఖర్చు చేసినా వాహనదారులకు మాత్రం టోల్‌గేట్‌ల వద్ద వేచి ఉండే పరిస్థితి మెరుగుపడలేదు. టోల్‌గేట్ నిర్వాహకులు నాసిరకం సెన్సార్‌లు వినియోగించడం వల్ల, తరచూ పనిచేయకపోవడంతో పెద్దఎత్తున వేచి ఉండాల్సి వస్తోంది. పండుగల సమయంలో అయితే గంటల కొద్దీ వాహనాలు వరుసలో నిలిచిపోతున్నాయి. ఈ అంశాన్ని ఆసారాగా చేసుకొని టోల్‌గేట్ విధానానికి బదులుగా జిపిఆర్ఎస్ విధానాన్ని ప్రవేశపెట్టి వాహనం జాతీయ రహదారి ఎక్కిన వెంటనే ఎంత దూరం ప్రయాణం చేస్తే అంత దూరానికి టాక్స్ వసూలు చేస్తామని చెబుతున్నారు. ఇక జిపిఆర్ఎస్ ఏర్పాటు పేరిట మరల ఎంత దోపిడీ చేస్తారో చూడాలి. ●

# మానవుని చేతలతో పర్యావరణ ప్రకోపం

ఐ.ప్రసాదరావు

పంచభూతాలుగా పిలువబడే నింగి, నేల, నిప్పు, గాలి, నీరునే సూక్ష్మంగా పర్యావరణం అని పేర్కొనవచ్చు. వీటి మధ్య సమతుల్యత దెబ్బతినడాన్నే పర్యావరణ కాలుష్యం అని చెప్పవచ్చు. పారిశ్రామిక విప్లవం అనంతరం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ అసామతుల్యం ఏర్పడి, ఈ భూమి మీద నివసించే మానవులతోపాటు ఇతర జీవరాశులు అన్ని పెనుప్రమాదం లోపడ్డాయి. ముఖ్యంగా కాలుష్యం పెరుగుతున్నది. రుతువులు కాలాలు గాడితప్పాయి. వర్షాకాలం ఎండాకాలంగా, ఎండాకాలం వర్షాకాలంగా మారిపోయింది అంటే అతిశయోక్తికాదు. దీనికంతటికి ప్రధాన కారణం మానవుని స్వార్థంతో ప్రకృతి వనరులు దోపిడీ చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో అడవులు కొండలు గుట్టలు ధ్వంసం చేస్తూ ప్రపంచంలోని సకల జీవుల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారు. అక్రమ మైనింగ్, ఇసుక మాఫియా, మడ అడవులు ధ్వంసం, ప్రకృతి వనరులు ఇష్టారాజ్యంగా దోచేస్తూ మానవుని మనుగడను ప్రమాదంలో పడేస్తున్నారు. జీవవైవిధ్యం కోల్పోతున్నాం. చిన్నచిన్న జీవరాశులు పిచ్చుకలు, తేనెటీగలు వంటివి కనుమరుగు అవుతున్నాయి. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిచెందడంతో మానవ నాగరికత అభివృద్ధి చెందడంతోపాటు అదే సమయంలో మనుగడకు ప్రమాద ఘంటికలు మోగుట ప్రారంభమైంది. పెరుగుట విరుగుట కొరకే అనే నానుడి నిజమే అనిపిస్తుంది. ప్రతీ మానవుని జీవితం, జీవరాశి మనుగడ ప్రకృతితో మమేకమై ఉంది. పర్యావరణం మీద ఈ భూమి మీద సమస్త జీవుల మనుగడ,



అభివృద్ధి ఆధారపడి ఉంది అని ఇకనైనా గ్రహించాలి. ఇప్పటికే అభివృద్ధి పేరుతో బ్రెజిల్‌లోని అమెజాన్ అడవులు విధ్వంసం ప్రారంభమయింది. 33 శాతం ఉండవలసిన అడవులు నేడు 21శాతం చేరుట ప్రకృతి ప్రకోపానికి కారణం అని గ్రహించాలి. రియల్‌ఎస్టేట్ వ్యాపారం విరివిగా జరుగుతుంది. దీనికితోడు అభివృద్ధిచెందిన దేశాలు ఆధిపత్య ధోరణితో, సామ్రాజ్యవాద భావనతో ఇతర దేశాలను తమ ఆధీనంలో ఉంచుకోవటం కోసం, ప్రకృతి సంపద దోచుకునే ఉద్దేశ్యంతో తరచూ యుద్ధాలకు, దాడులకు తెగబడుతూ పర్యావరణ కాలుష్యానికి ఆజ్యంపోస్తున్నాయి. కర్బన ఉద్గారాలు హెచ్చు స్థాయిలో గాలిలోకలుస్తూ వాతావరణ కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక ప్రకారం ప్రతీ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది గాలి కాలుష్యంతో మరణిస్తున్నారు అని తెలిపింది. ప్రకృతి విధ్వంసం పరాకాష్ఠకు చేరింది. భవిష్యత్తు మానవ, జీవరాశుల మనుగడ ప్రమాదం అంచున నిలబడి ఉంది. ఇకనైనా అందరూ ఆలోచన చేయాలి. ఇక ఈ శతాబ్దంలో ఉద్భవించి, ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన, ప్లాస్టిక్ మొత్తం యావత్ ప్రపంచానికి ముఖ్యంగా పర్యావరణ కాలుష్యానికి పెను సవాల్‌గా నిలిచింది. ప్లాస్టిక్ వ్యర్థాలు, కంప్యూటర్ వ్యర్థాలు (ఈ-వేస్ట్) మెడికల్, ఆహార వ్యర్థాలు ఈ భూగోళం అంతా విస్తృతంగా వ్యాప్తి చెందుతూ రకరకాల కాలుష్యాలకు కారణం అవుతుంది. ఇక రేడియేషన్ ప్రభావం పర్యావరణాన్ని పాడుచేస్తూ, ప్రజల ఆరోగ్యంతో చెలగాటంఆడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్నిదేశాలు పర్యావరణ, అటవీ చట్టాలు సక్రమంగా అమలు చేసి, భవిష్యత్తు తరాలకు జీవులకు మంచి వాతావరణం అందించాలి. ●

# టిడిపి మద్దతుతో రాష్ట్రానికి మేలు జరిగేనా?

సుంకవల్లి సత్తిరాజు

దేశవ్యాప్తంగా గత మార్చి 16వ తేదీన ప్రారంభమైన ఎన్నికల మహా క్రతువు జూన్4వ తేదీతో పరిసమాప్తమైనది. నరాలు తెగే ఉత్కంఠతతో ఎదురు చూసిన ఎన్నికల ఫలితాలు అభ్యర్థుల తలరాతలను మార్చేశాయి. పాలకుల పీఠాన్ని కదిలించాయి. తమకు ఎదురు లేదని శాసించిన నాయకులను శంకరగిరి మాన్యాలు పట్టించాయి. కేంద్రంలోను, రాష్ట్రాల్లోను తమకు తిరుగులేదని భావించిన నాయకుల భవితవ్యాన్ని మార్చేశాయి. తిరుగులేని ఆధిపత్యాన్ని చెలాయిస్తూ, అత్యంత శక్తివంతమైన నాయకుడిగా ప్రపంచం చేత గుర్తించబడిన నరేంద్రమోడీ సైతం బిజెపికి తగినంత మెజారిటీ తీసుకురాలేకపోయారు. అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో బిజెపి దారుణంగా దెబ్బతిని, గత ఎన్నికల్లో సాధించిన 30 సీట్లను కోల్పోయి, కేవలం 37 సీట్లకే పరిమితం కావడం, అయోధ్య రాముడు కొలువైన ఫైజాబాద్ లోక్‌సభ స్థానాన్ని ప్రత్యర్థి పార్టీకి అప్పగించడం, మోడీ పోటీ చేసిన వారణాసిలో సైతం గతంలో కంటే మెజారిటీ గణనీయంగా తగ్గడం మోడీ వ్యక్తిగత ప్రతిష్టకు భంగకరంగా మారింది. ఇదే సందర్భంలో 80 సీట్లు గల ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమి 43సీట్లు సాధించడం విశేషం. ఉత్తరప్రదేశ్‌తోపాటు, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, మహారాష్ట్రల్లో కూడా బిజెపికి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీలో బిజెపి క్లీన్‌స్వీప్ చేయగా, ఢిల్లీలో ఆప్ పరాజయం కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న అభిప్రాయాన్ని తేటతెల్లం చేసింది. రాజస్థాన్, పంజాబ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఇండియా కూటమి ప్రభావం చూపింది. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి ఖాతా తెరవలేదు. చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన భారతీయ రాష్ట్రసమితికి ఈఫలితాలే మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా మారాయి. అహంకార రాజకీయాలకు ఈ ఘోర ఓటమి ఒకగుణపాఠం. గతంలో తెలంగాణలో నాలుగు స్థానాలు గెలుచుకున్న బిజెపి ఇప్పుడు 8 స్థానాలను గెలుచుకుంది. గతంలో మూడు స్థానాలు గెలిచిన కాంగ్రెస్ ఈసారి 8 స్థానాలు గెలుపొందింది. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చెరో ఎనిమిది లోక్‌సభ స్థానాలను గెలుపొంది, గతంలోకంటే తమ పరిస్థితిని మెరుగుపరుచుకున్నాయి. కర్ణాటకలో గతంలో కంటే కాంగ్రెస్ ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలుచుకున్నప్పటికీ ప్రస్తుతం అక్కడ అధికారంలో ఉన్న కారణంగా ఈ ఫలితాలు అసంతృప్తిని కలిగించాయనడంలో సందేహం లేదు. కర్ణాటకలో బిజెపి కూడా ఆశించినంత మేర ఫలితాలు సాధించలేదు. మధ్యప్రదేశ్‌లో విజయ దుందుభి మోగించింది. ఒడిశాలో నవీన్ పట్నాయ్ నేతృత్వంలోని 24 సంవత్సరాల బిజెడి పాల నకు బిజెపి చరమగీతం పాడింది. తమిళనాడులో స్టాలిన్ ఆధ్వర్యంలోని డియంకె తన సత్తా చాటి ఇండియా కూట మికి బలిమిని చేకూర్చింది. మహారాష్ట్రలో కూడా బిజెపి ఈసారి 20సీట్లను కోల్పోయి కేవలం 21 స్థానాలకు పరిమి తమైనది. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ఆధిపత్యాన్ని మోడీ నిలువరించలేకపోయారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశంపార్టీ శాసన సభ ఎన్నికల్లో చరిత్రసృష్టించింది. ఒంటరిగానే 135అసెంబ్లీ సీట్లను, 16 లోక్‌సభ స్థానాలను గెలుచు కోవడం సాధారణ విషయం కాదు. బిజెపి, జనసేన పార్టీలతో కూడిన ఎన్డీయే కూటమి ఆంధ్రప్రదేశ్‌లో 164అసెంబ్లీ, 21 లోక్‌సభ స్థానాలను గెలుచుకుని సంచలనం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వై.సి.పి కేవలం 11 అసెంబ్లీ స్థానాలు గెలుచుకొని, ప్రతిపక్ష హోదాను కూడా సాధించలేకపోయింది. కేవలం 4లోక్‌సభ సీట్లను గెలుచుకుని తన పూర్వ వైభవంకోల్పోయింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ, కేంద్రంలోనూ త్వరలో ప్రభుత్వాలు ఏర్పడబోతున్నాయి. 2024 ఎన్నికలకు ముందుచోటు చేసుకున్న అనేక పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ జనసేనతో కలిసి బిజెపినేతృత్వంలోని ఎన్డీయే కూటమిలోచేరి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించడం జరిగింది. 543స్థానాలు లోక్‌సభలో బిజెపి తర్వాత ఎన్డీయే కూటమిలో 16సీట్లతో అతిపెద్ద పార్టీగా తెలుగుదేశం ఆవిర్భవించింది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఆధ్వర్యంలోని జెడియు 12 సీట్లతో తర్వాత స్థానంలో నిలిచింది. అయితే 18వ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి గతంలో మాదిరిగా స్పష్టమైన ఫలితాలను సాధించలేకపోయింది. మిత్రపక్షాల సాయంలేకుండా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో లేదు. ఇండియా కూటమి సాధారణ మెజారిటీ 39 సీట్ల దూరంలో ఉంది. బిజెపి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థితిలోలేకున్నా, ఎన్డీయే మిత్రపక్షాలతో కలిసి 293 సీట్లతో మోడీ మూడవ సారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఎన్డీయే సమావేశానికి ముందు చంద్రబాబు, నితీష్‌కుమార్‌లను ఇండియా కూటమి సంప్రదించినట్లు వార్తలు వెలువడినా ఎన్డీయేవైపే తెలుగుదేశం మొగ్గుచూపిం ది. చంద్రబాబు, నితీష్‌కుమార్‌ల తమకున్న మొత్తం 28సీట్లతో బయటకొచ్చి, ఇండిపెండెంట్లు, ఇతరులకు గల 17 సీట్లతో ఇండియా కూటమితో కలిసి కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నా, చంద్రబాబు ఎన్డీయే కూటమి పట్ల మక్కువ చూపడంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చంద్రబాబుకు తప్పని సరి. ఇండియా కూటమిలోని భిన్నవైరుధ్యాలు గల తృణమూల్ కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, డిఎంకెలాంటి పార్టీల వలన భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను ముందే పసిగట్టిన చంద్రబాబు ఇండియా కూటమికి దగ్గరకాలేకపోయారనే రాజకీయ విమర్శలకు వాదన. గతంలో జరిగిన పరిణామాలు ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. ఈవిషయాన్ని గుర్తించే చంద్రబాబు ఎన్డీయేకు మద్దతునిస్తూ కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో మరోమారు కింగ్‌మేకర్‌గా అవతరించారు. కాంగ్రెస్ కూటమికూడా ప్రభుత్వ ఏర్పాటుకుదూరంగా ఉన్నట్టు ప్రకటించడంతో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు సులభతరమైనది. గతంలో వాజ్‌పాయ్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతునిచ్చి, కేంద్ర సహకారంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన విషయం విదితమే. అయితే మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను గతపదిసంవత్సరాలుగా పట్టించుకోలేదనే విమర్శల నేపథ్యంలో ప్రస్తుతంచంద్రబాబు మద్దతుతో మరో పర్యాయం మోడీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రయోజనాలను కేంద్రం పట్టిం చుకుంటుందా? రాష్ట్ర విభజన వలన నష్టపోయిన ఆంధ్ర ప్రదేశ్‌కుప్రత్యేక హోదా లభిస్తుందా? అమరావతి రాజధాని నిర్మాణానికి సాయం చేస్తుందా? పోలవరానికి సహకరించి న నిధులు సమకూర్చుతుందా? విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మార్చుకుంటుందా? అప్పుల కుప్పగా మారిన రాష్ట్రానికి నిధులు సమకూర్చుతుందా? రుణ పరిమితిని పెంచి ఆదుకుంటుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏదిఏమైనప్పటికీ కేంద్ర సహకారం లేకుండా రాష్ట్రం నిలదొక్కుకునే పరిస్థితులు లేవు. ఈ నేపథ్యంలో కేంద్రం, ఆంధ్రప్ర దేశ్ విషయంలో తగిన శ్రద్ధ చూపడం అవసరం. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న చంద్రబాబుపై ఎన్నో బాధ్యతలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితులను గాడిలో పెట్టడం ఆషామాషి వ్యవహారం కాదు. రాజధాని లేనిరాష్ట్రంలో రాజధాని నిర్మించడం, పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఎన్నికల వాగ్దానాలు నెర వేర్చడం చంద్రబాబు ముందున్న లక్ష్యాలు. ఈ లక్ష్యాలను నెరవేర్చడం కత్తిమీద సాము లాంటిది. కొత్త ముఖ్యమంత్రి ఎలా తన ముందున్న సమస్యలను అధిగమిస్తారో వేచి చూడాలి. ●

# మోడీ మూడో సర్కారులో ఏడుగురు మహిళా మంత్రులు



**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో ఆదివారం ఏర్పడిన మూడో ప్రభుత్వంలో 72 మంది కేంద్రమంత్రులు ఉన్నారు. వీరిలో ఏడుగురు మహిళలు. గతంలో ఆర్థిక, రక్షణ శాఖలు నిర్వహించిన రాజ్యసభ సభ్యురాలైన నిర్మలాసీతారామన్‌తోపాటు జార్ఖండ్‌లోని కోడెర్మా ఎంపిగా రెండుసార్లు గెలిచిన అన్నపూర్ణాదేవి కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. గత ప్రభుత్వంలో అన్నపూర్ణాదేవి విద్యాశాఖ సహాయమంత్రిగా ఉన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో బిజెపి మిత్రపక్షమైన అప్నాదళ్ (సోనేవాల్) అధినేత్రి అనుప్రియా పటేల్ కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. మోడీ తొలి ప్రభుత్వంలో ఆరోగ్యయ కుటుంబ సంక్షేమ శాఖ సహాయమంత్రిగా ఆమె పనిచేశారు. మోడీ రెండో ప్రభుత్వంలో వాణిజ్యం, పరిశ్రమల శాఖ సహాయమంత్రిగా ఉన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పార్టీ గెలిచిన ఎంపి స్థానాల సంఖ్య రెండు నుంచి ఒకటికి పడిపోయింది.

మరోవైపు 30 యేళ్ల రక్షాఖడ్సే మరో కేంద్ర సహాయమంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్రకు చెందిన రాజకీయ నేత ఏక్‌నాథ్ ఖడ్సే కోడలైన ఆమె రేవర్ నుంచి మూడుసార్లు ఎంపిగా గెలిచారు. గతంలో సర్పంచ్‌గా, జిల్లా పరిషత్ సభ్యురాలిగా ఆమె పనిచేశారు.

కర్ణాటక నుంచి రెండుసార్లు బిజెపి ఎంపిగా విజయం సాధించిన శోభా కరంద్లాజే కూడా కేంద్ర సహాయమంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. గత ప్రభుత్వంలో కూడా ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖల సహాయం మంత్రిగా ఆమె ఉన్నారు.కాగా, మధ్యప్రదేశ్‌లోని ధార్ ఎంపి స్థానం నుంచి రెండుసార్లు ఎంపిగా గెలిచిన సావిత్రి ఠాకూర్ ఆదివారం కేంద్ర సహాయమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. మోడీ మూడో ప్రభుత్వంలో తొలిసారి మంత్రి పదవిని ఆమె చేపట్టారు. మధ్యప్రదేశ్‌లోని భావ్‌నగర్ ఎంపిగా గెలిచిన 57 యేళ్ల నిముబెన్ భంబనియా కూడా తొలిసారి కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. మాజా ఉపాధ్యాయురాలైన ఆమె గతంలో భావ్‌నగర్ మేయర్‌తోపాటు స్థానిక బిజెపిలో పలు పదవులు చేపట్టారు. మరోవైపు మోడీ మూడో ప్రభుత్వంలో కేంద్రమంత్రులుగా ఏడుగురు మహిళలు ఉండగా, గత ప్రభుత్వం పది మంది మహిళా మంత్రులు ఉన్నారు. ఈ యేడాది లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 74 మంది మహిళలు ఎంపిలుగా గెలిచారు. అయితే 2019లో ఎన్నికైన 78మందితో పోలిస్తే ఈసారి మహిళా ఎంపిల సంఖ్య స్వల్పంగా తగ్గింది.

## మోడీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అనుకోని అతిథి!

**న్యూఢిల్లీ, జూన్10:** దేశ ప్రధానిగా నరేంద్రమోడీ మరోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన తోపాటు 71మంది మంత్రులుగా ప్రమాణం చేశారు.రాష్ట్రపతి భవన్ వేదికగా జరిగిన దేశ, విదేశాలకు చెందిన రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. అత్యంత కట్టుదిట్టమైనభద్రతావలయంలో జరిగిన ఈ వేడుకలో అనుకోని అతిథి ప్రత్యక్షమైంది. ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుండగా ఓ జంతువు స్టేజీ వెనుక భాగంలో కనిపించింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రధాని సహా పలువురు కీలక మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమం పూర్తయ్యాక ఈ ఘటన చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ నుంచి బీజేపీ తరఫున గెలుపొందిన దుర్గాదాస్ ఉయికె ప్రమాణ స్వీకారం చేసి రాష్ట్రపతి ముర్ముకు ధన్యవాదాలు తెలియజేస్తున్న సమయంలో ఓ జంతువు అటుగా వెళ్లడం కనిపించింది. ప్రమాణ స్వీకారవేదికకు కాస్త దూరంలోనే సంచరించడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోషల్‌మీడియా వేదికగా దీనికి సంబంధించిన వీడియో ఒకటి చక్కర్లు కొడుతోంది. తొలుత ఫేక్ వీడియో లేదా ఏఐ జనరేటెడ్ వీడియోని కొట్టిపారేశారు. తర్వాత ప్రధాన మంత్రి కార్యాలయం నిన్న షేర్ చేసిన యూట్యూబ్ లైవ్ ఫీడ్‌ను పరిశీలించినప్పుడు .. ఓ జంతువు సంచరించడం నిజమేనని తేలింది. నడుస్తున్న టీవీని బట్టి అది పులి అని కొందరు పిల్లి అయ్యంటుందని కొందరు కామెంట్లు పెడుతున్నారు. దీనిపై రాష్ట్రపతి భవన్‌నుంచి ఎలాంటి అధికార ప్రకటన వెలువడలేదు.

### ఎన్నికల్లో ఓడినా.. పార్లమెంట్ సభ్యుడు కాకపోయినా

## కేంద్రమంత్రిగా రవనీత్ సింగ్ బిట్టు ప్రమాణం



**న్యూఢిల్లీ, జూన్ 10:** లోక్‌సభ ఎన్నికల్లో పరాజయం పాలైన రాజ్యసభ సభ్యుడిగా లేకపోయినా.. పంజాబ్ నేత రవనీత్ సింగ్ బిట్టు కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాని మోడీ ఆయనకు ప్రాముఖ్యత ఎందుకు ఇచ్చారంటే? వ్యవసాయ చట్టాలకు నిరసనగా 2020లో శిరోమణి ఆకాలీదళ్ ఎన్డీయే నుంచి బయటకు వెళ్లిపోవడంతో ఈ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా బరిలోకి దిగింది. కమలం పార్టీ నుంచి బరిలోకి దిగిన రవనీత్‌ను కాంగ్రెస్ చీఫ్ అమరేందర్ సింగ్ రాజా ఓడించారు. ఈ ఓటమి తర్వాత కూడా ఆయనపై అగ్రనాయకత్వం విశ్వాసం ఉంచింది. పంజాబ్ ప్రభావశీల నేత అని భావిస్తోంది. అంతే కాకుండా ఆయన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మనవడు. పంజాబ్ వేర్పాటు వాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన బియాంత్ సీఎంగా ఉన్న సమయంలోనే హత్యకు గురయ్యారు. ఆ కుటుంబ వారసుడు కావడం కూడా రవనీత్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడానికి కారణమైందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. మరోపక్క ఖలిస్థానీ సానుభూతి పరులు అమృత్‌పాల్ సింగ్, సరబ్‌జిత్ సింగ్ ఖల్సా ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. అమృత్‌పాల్ సింగ్ ప్రస్తుతం జైల్లో ఉండగా.. ఖల్సా నేమో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హంతకుడి కుమారుడు కావడం గమనార్హం. ఈ పరిణామల మధ్య బిట్టూకు ప్రాధాన్యం దక్కింది. ఆయన మోడీ సమావేశానికి వచ్చిన తరుణంలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ప్రధాని నివాసానికి వస్తుండగా.. ఆయన కారు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దాంతో ఆలస్యంగా వెళ్లకూడదని భావించి.. వాహనం దిగి, పరిగెత్తుకుంటూ సమావేశ వేదిక వద్దకు చేరుకోవడం గమనార్హం. దానికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్‌గా మారింది. మరోపక్క కేరళ నుంచి జార్జ్ కురియన్ కూడా పార్లమెంట్ సభ్యుడు కాకపోయిన సహాయమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈసారి మంత్రివర్గంలో ఆ రాష్ట్రం నుంచి ప్రాతినిథ్యం వహిస్తోన్న రెండో నేత ఆయన. క్రైస్తవ వర్గానికి చేరువ అయ్యేందుకు బీజేపీ వేసిన ఓ అడుగుగా దీనిని పరిగణిస్తున్నారు.

## మణిపూర్ సిఎం కాన్వాయ్‌పై దాడి



**ఇంఫాల్,జూన్ 10:** మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ కాన్వాయ్‌పై సోమవారం అనుమానిత మిలిటెంట్లు దాడి చేశారు. కాంగ్‌పోక్సి జిల్లాలో జాతీయ రహదారి 37 వద్ద సోమవారం ఉదయం సాయుధ ఈ ఆకస్మికంగా దాడ జరిగింది. ఈ ఘటనలో సీఎం భద్రతా సిబ్బందికి చెందిన ఓ వ్యక్తి గాయపడ్డారు. కాగా జూన్ 6న జిరిబామ్‌కు చెందిన ఓ రైతు హత్యతో అక్కడ ఆందోళనలు తీవ్రరూపం దాల్చాయి. గత కొన్ని రోజులుగా ఉద్రిక్తంగా మారిన ఇక్కడ పరిస్థితులను సీఓఎం బీరెన్ సింగ్ సందర్శించేందుకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలోనే నేడు సీఓం కాన్వాయ్ ఇంఫాల్ నుంచి జిరిబమ్ జిల్లాకు వెళ్తున్న సమయంలో దాడి జరిగింది. సెక్యూరిటీ దళాలపై మిలిటెంట్లు పలుమార్లు ఫైరింగ్ జరిపారు. అయితే ఆ దాడిని భద్రతా బలగాలు తిప్పి కొట్టాయి. అయితే దాడి సమయంలో సీఓం సంఘటన ప్రాంతంలో లేనట్లు తెలుస్తోంది. ఆయన ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా జిరిబామ్ లో వ్యక్తిహత్యతో కొందరు ఆరాచకవాదులు రెండు పోలీస్ అవుట్ పోస్టులు, ఫారెస్టు బీట్ కార్యాలయంతోపాటు మేతీ, కుకీ తెగల వారికి చెందిన దాదాపు 70 ఇళ్లను తగలబెట్టారు. ఈ ఘటన అనంతరం మైతీవర్గానికి చెందిన వందలాది మందిపౌరులు ఆ ప్రాంతం విడిచి వెళ్లిపోయారు.

# రైసీ ఉగ్రదాడిలో ముగ్గురు విదేశీ ఉగ్రవాదులు

### అమెరికా తయారీ మిలిటరీ తుపాకుల వినియోగం

### జమ్ములోయలో గాలింపు ముమ్మరం



**న్యూఢిల్లీ, జూన్ 10:** జమ్ములోని రైసీ ఘాట్‌రోడ్డులో యాత్రీకుల బస్సుపై జరిపిన కాల్పుల్లో ముగ్గురు విదేశీ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు అధికారులు గుర్తించారు. ఆదివారం రాత్రి జమ్ము లోయలోని రైసీ ప్రాంతంలో వైష్ణవీమాతను సందర్శించుకున్న యాత్రీకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో బస్సు లోయలోకి పడిపోయి తొమ్మిదిమంది చనిపోగా 33 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులందరినీ జమ్ము వైద్యకళాశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. అయితేఈ దాడిలో ఉగ్రవాదులు ఎం4 కార్బైన్లు, అమెరికా తయారీ అసాల్ట్ రైఫిల్స్ వాడినట్లు తేలింది. 1980లో తయారుచేసిన ఈ తుపాకులు ప్రపంచ వ్యాప్తంగా కేవలం మిలిటరీల్లో మాత్రమే వాడుతున్నారు. అందులోనూ పాకిస్థాన్ స్పెషల్ ఫోర్సెస్, స్పెషల్ సెక్యూరిటీ సింధ్ యూనిట్‌లో కూడా వాడుతున్నట్లు గుర్తించారు. ఓపక్క ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం జరుగుతున్న రోజే ఈ సంఘటన జరగడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా మాట్లాడుతూ అత్యంత దారుణమని నిందితులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని అన్నారు. ఇలాంటి దాడులు పిరికిపందల చర్యలని మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఉగ్రవాదుల ఏరివేతకు సంబంధించి ఇప్పటికే జాయింట్ ఆపరేషన్ జరుగుతున్నదని అన్నారు. బస్సులో 53 మంది ప్రయాణీకులు ఉన్నారు. శివ్‌ఖోర్ కేవ్ దేవాలయానికి వెళుతున్న తరుణంలో ఈప్రమాదం జరిగింది. కాల్పులు మొదటిసారి జరిగిన వెంటనే బస్సు లోయలోకి పడిపోయింది. తెరియాత్ గ్రామంవద్ద ఈసంఘటన జరిగింది. కాల్పులు జరుగుతున్నసమయంలోనే బస్సులోని ప్రయాణీకులు కిందకు వంగి కూర్చుండిపోయారు. ఎలాంటి శబ్దాలుచేయకుండా ఉండటంతో చనిపోయారనుకుని ఉగ్రవాదులు పరారయ్యారని బస్సులోని యాత్రీకులు చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అమిత్‌షా లు సైతం సంఘటనపై తీవ్రంగా స్పందించారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించకతప్పదని హెచ్చరించారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఇది పిరికిపందల దాడి అని అన్నారు. ఎంతో సిగ్గుచేటైన విషయమని జమ్ముకాశ్మీర్‌లో శాంతి భద్రతలను తేటతెల్లం చేస్తోందని ప్రియాంక గాంధీ అన్నారు.

## మోడీ కేబినెట్‌లోనే కొనసాగుతా

### నాపై అసత్యప్రచారం జరిగింది: ఎంపి సురేష్‌గోపి




**తిరువనంతపురం, జూన్ 10:** ప్రధాని మోడీ కేబినెట్‌లో సహాయ మంత్రిగా ప్రమాణం చేసిన కేరళ త్రిశూర్ ఎంపి సురేష్‌గోపి తాను మంత్రి పదవిని వీడాలని ఎక్కడా ప్రకటించలేదని, కనీసం ఆలోచన కూడా లేదని తనపై వస్తున్న పుకార్లు నమ్మవద్దని స్పష్టం చేసారు. ముందు రోజు మోడీ కేబినెట్‌లో సహాయ మంత్రిగా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. కేరళ ప్రజలకు ప్రాతినిధ్యం వహించేందుకే తనను కేబినెట్‌లోకి తీసుకుని మోడీజీ గౌరవించారని ఆయన అన్నారు. తాను ఎక్కువగా చలన చిత్రాలు నటించాల్సి ఉందని, అందువల్ల ఈ మంత్రిపదవినుంచి వైదొలిగి చలనచిత్రాల షూటింగ్‌లో ఎక్కువ పాల్గొనదలిచినట్లు వార్తలు వెలువడ్డాయి. తాను కేబినెట్‌నుంచి రాజీనామా చేస్తున్నట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. ఫేస్‌బుక్ పోస్టులో ప్రధానిమోడీతో తానున్న ఫోటోను ఆయన జతచేసారు. ప్రధాని మోడీజీ నాయకత్వంలో కేరళ అభ్యున్నతికి మరింత కృషిచేస్తానన్నారు. అంతకుముందు కేరళ కాంగ్రెస్‌యూనిట్ ఎక్స్ ఖాతాలో గోపిపై వచ్చిన వార్తలను పోస్టుచేసింది. తన చలన చిత్రాల కమిట్‌మెంట్స్‌పై సురేష్‌గోపి మాట్లాడినట్లు తానేమీ డిమాండ్‌చేయలేదని, నేను వారికి చెప్పానని, నేను ఇదికోరుకోవడంలేదని, తనను వెంటనే రిలీవ్‌చేస్తే మంచిదని చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. త్రిశూర్‌ఎంపిగా అక్కడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేదని, తాను చలనచిత్రాల్లో కూడా పనిచేసానతనని చెప్పారు. కేరళలో ఎయిమ్స్ స్థాపనకు కృషిచేస్తానని, ఇతర మంత్రులతోకలిసి ఎంపిగా తన బాధ్యతలు నిర్వర్తిస్తానన్నారు. సహాయ మంత్రిపదవి ఇచ్చిన తనను కించపరిచారని భావిస్తున్నట్లు వచ్చిన వార్తలపై కేరళ బిజెపి చీఫ్ సురేంద్రన్‌కూడా స్పందించారు. ఇవన్నీ బోగస్ వార్తలని అన్నారు. వీటిపై కాంగ్రెస్ తన పోస్టులో త్రిశూర్‌ఎంపి ముందు తనకు ఏదికావాలో నిర్ణయించుకోమని బిజెపి వివరణ కోరడం మంచిదని, ఎంపి కావాలా లేక చలనచిత్రాలు కావాలా అన్నది తేల్చాలని రాజ్యాంగం, దేవునిపై ప్రమాణంచేసి స్పష్టంచేయాలని డిమాండ్ చేసింది.

## సిక్కిం ముఖ్యమంత్రిగా తమాంగ్ ప్రమాణస్వీకారం



**గ్యాంగ్‌టెక్, జూన్ 10:** సిక్కిం రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రేమ్‌సింగ్ తమాంగ్ సోమవారంప్రమాణం చేసారు. రాజధాని గాంగ్‌టక్‌లోని పల్జోర్ స్టేడియంలోజరిగిన కార్యక్రమంలో తమాంగ్‌చేత రాష్ట్ర గవర్నర్ లక్ష్మణప్రసాద్ ఆచార్య ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. దీనితో తమాంగ్ వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసినట్లయింది. గత ఏప్రిల్ 19వ తేదీ 32 స్థానాలున్న సిక్కిం రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ప్రేమ్‌సింగ్ తమాంగ్ సారథ్యంలోని సిక్కిం క్రాంతికారి మోర్చా ఏకంగా 31 స్థానాలు కైవసంచేసుకుంది. రాష్ట్రాన్ని గత 25 ఏళ్లుగా సిక్కిం డెమొక్రటిక్ ఫ్రంట్ ఎస్డీఎఫ్ పాలిస్తూ వచ్చింది. కానీ 2019 ఎన్నికల్లో కేవలం ఒకే ఒక్క సీటుకు పరిమితం కాగా సిక్కిం క్రాంతికారి మోర్చా పార్టీ ఘనవిజయం సాధించింది. దీనితో రాష్ట్ర సీఎంగా ప్రేమ్‌సింగ్ తమాంగ్ బాధ్యతలు చేపట్టారు. తాజాగా జరిగిన ఎన్నికల్లోసైతం సిక్కిం ఓటర్లు తమాంగ్ పార్టీకే పట్టం కట్టారు. దాంతో ఆయన మళ్లీముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సీఎం ప్రమాణ స్వీకారానికి పార్టీ ఎమ్మెల్యేలతో పాటుపలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఆదిత్య ఎల్1తో అందమైన చిత్రాలు



**శ్రీహరికోట (తడ), జూన్ 10 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి గత ఏడాది ప్రయోగించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం సూర్యుని అందమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించింది. ఈ చిత్రాలు విభిన్న రంగులలో కనిపిస్తున్నాయి. పిఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు. ఈ ఉపగ్రహం భూమి, సూర్యుని మధ్య ఒక కక్ష్యను ఏర్పాటు చేసుకొని అక్కడి నుంచి విభిన్న కోణాలలో సూర్యునిపై పరిశోధన మొదలుపెట్టింది. ప్రస్తుతం ఈ ఉపగ్రహం పంపించిన చిత్రాలలో సూర్యుని ఉపరితలంపైన ఉండే క్రోమో స్పియర్ పొరను విభిన్న కోణాల నుంచి చిత్రీకరించింది. ఇస్రో ఎక్స్‌లో విడుదల చేసిన ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి.

# ఫ్రాన్స్ పార్లమెంట్ రద్దు

## ఎన్నికలు ప్రకటించిన అధ్యక్షుడు మేక్రాన్



**పారిస్, జూన్ 10:** రానున్న 20 రోజుల్లో ఫ్రాన్స్‌లో ఎన్నికలు జరగనున్నాయి. అధ్యక్షుడు మేక్రాన్ స్నాప్ ఎలక్షన్స్‌కు పిలుపు నివ్వడమే అందుకు కారణం. పార్లమెంట్ రద్దు చేస్తూ స్నాప్ ఎలక్షన్స్‌కు పిలుపు నిచ్చారు. తాజాగా జరిగిన ఐరోపా యూనియన్ ఎన్నికల్లో విపక్ష పార్టీ నేషనల్ ర్యాలీకి సానుకూలత వ్యక్తమైన తరుణంలో మేక్రాన్ నుంచి ఈ ప్రకటన వచ్చింది. గడువు ప్రకారం కాకుండా ముందుగానే నిర్వహించే ఎన్నికలనే స్నాప్ ఎలక్షన్స్ అంటారు. ముందస్తు ప్రకటన లేకుండా, పూర్తి స్థాయి పదవీకాలం ముగియకముందే వీటిని నిర్వహించే వీలు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా పలు అధికార పార్టీలు ఉన్న పరిస్థితుల నుంచి లబ్ధిపొందేందుకు, ఏదైనా ప్రతిష్టంభన నెలకొన్నప్పుడు దాని పరిష్కారం కోసం ఈ దిశగా అడుగులు వేస్తుంటాయి. ప్రస్తుతం మేక్రాన్ ప్రకటనకు గతవారం జరిగిన ఐరోపా యూనియన్ ఎన్నికలు కారణం. ఆ ఎన్నికల ఫలితాలు విపక్షపార్టీ నేషనల్ ర్యాలీకి అనుకూలంగా ఉంటాయని ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెల్లడించాయి. మేక్రాన్ పార్టీ మాత్రం 32 నుంచి 33 శాతం మధ్య ఓట్లు వస్తాయిని అంచనా వేశాయి. నేషనల్ ర్యాలీ పుంజుకుంటుందన్న గుబులే ఈ ముందుస్తు ఎన్నికల పిలుపుకు దోహదం చేసింది. 2027లో తన పదవీకాలం ముగిసే వరకు వేచి చూస్తే.. ఆ పార్టీ మరింత పట్టు సాధిస్తుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2022లో మేక్రాన్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీ నేషనల్ ర్యాలీ ప్రతిపక్షంగా ఉంది.ఈ పార్టీ అధ్యక్షుడు జోర్డాన్ బార్డెల్లా. ప్రస్తుతం ఆయన వయసు 28 ఏళ్లే కావడం గమనార్హం. ఫ్రెంచ్ ఓటర్లు మార్పును కోరుకుంటున్నారని ఎన్నికల ప్రకటనలపై ఆయన వ్యాఖ్యానించారు. ఇక, ఈ నిర్ణయంతో వచ్చే 20 రోజుల్లో అంటే జూన్ 30న తొలిదశ ఓటింగ్ జరగనుంది. రెండో దఫా జులై 7న ఉండనుంది.

## 24వరకు ప్రజ్వల్ రేవణ్ణకు జ్యుడీషియల్ కస్టడీ



**బెంగళూరు, జూన్ 10:** మహిళలపై అత్యాచారం, లైంగిక వేధింపుల ఆరోపణలతో అరెస్టయిన జనతాదళ్ (సెక్యులర్) నేత, హసన్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఈ నెల 24 వరకు కస్టడీ విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చింది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సోమవారం ఉదయం స్పాట్ విచారణను పూర్తి చేయడంతో తదుపరి కస్టడీని కోరలేదు. మరో వైపు ఈ కేసులో ఆధారాల సేకరణపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దృష్టి సారిం చింది. ఈ మేరకు శనివారం హోలో నర్సి పూర్‌లో ఉన్న ప్రజ్వల్ ఇంట్లో సిట్‌అధికారులు పలు ఆధారాలు సేకరించారు. ఆ సమయంలో సిట్ అధికారుల వెంట ప్రజ్వల్ కూడా ఉన్నారు. కాగా, సొంత ఊరికి ప్రజ్వల్‌ను తీసుకెళ్లిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మీడియాను సైతం అనుమ తించలేదు.

## ముంబై, చెన్నై విమానాశ్రయాల్లో భారీగా బంగారం పట్టివేత




**న్యూఢిల్లీ, జూన్ 10:** దేశంలో భారీగా బంగారం పట్టుబడింది. రెండు వేర్వేరు విమానాశ్రయాల్లో నిర్వహించిన తనిఖీల్లో రూ. 27 కోట్ల విలువైన 45 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సోమవారం సీజ్ చేశారు. ఈ మేరకు రెండు ఘటనల్లో పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ముందుగా చెన్నై ఎయిర్ పోర్టులో 13 కిలోల 24 క్యారెట్ల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్టు డిపార్చర్ గేట్ వద్ద సోదాలు నిర్వహించి కస్టమ్స్ అధికారులు.. ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో కస్టమర్ సపోర్టు స్టాఫ్‌గా పనిచేస్తున్న మహ్మద్ బర్కతుల్లా వద్ద 13 కేజీల బంగారాన్ని గుర్తించారు. అతని వద్ద నుంచి పేస్ట్ రూపంలో ఉన్న 36 పౌచ్‌లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ రూ. 8.04 కోట్లుగా అంచనా వేశారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు, విమానాశ్రయ సిబ్బంది, ట్రాన్సిట్ ప్యాసింజర్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మహ్మద్ బర్కతుల్లా కొలంబో వెళ్లే ప్రయాణికుల నుంచి పౌచ్‌లను సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు విదేశీ మహిళా ప్రయాణికుల నుంచి 32.79 కిలోల బంగారం పట్టుబడింది. లోదుస్తులు, బ్యాగుల్లో దాచి అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని గుర్తించిన కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ రూ. 19.15 కోట్లుగా అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఇద్దరు ప్రయాణికులను అరెస్టు చేసినట్లు ముంబై కస్టమ్స్ అధికారులు తెలిపారు.



## షేక్ హసీనాను కలిసిన సోనియా కుటుంబం

**న్యూఢిల్లీ, జూన్ 10:** బంగ్లాదేశ్‌ప్రధాన మంత్రి షేక్ హసీనా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీని కలుసుకున్నారు. ఢిల్లీలో ఆమె బసచేసిన నివాసానికి వెళ్లిన సోనియా ఆమెను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అక్కడే ఉన్న ఎఐసిసి మాజీ అధ్యక్షుడు ఎంపి రాహుల్‌గాంధీ, సోనియా కుమార్తె ఎఐసిసి ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీలు కూడా హసీనాకు నమస్కరించి ఆలింగనం చేసుకున్నారు. నేతలమధ్య సుదీర్ఘసమయం ఇండో బంగ్లాదేశ్ బంధంపై చర్చలు జరిగాయి. పరస్పర నమ్మకం, సహకారం, పరస్పర అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలు వారిమధ్య చర్చకు వచ్చాయి. ఎన్డీయే నాయకునిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేసిన వేడుకకు బంగ్లాప్రధాని తన ప్రతినిధిబృందంతో హాజరయ్యారు. 76 ఏళ్ల షేక్ హసీనా ఈ ఏడాది జనవరిలోనే ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు.

కొత్తప్రభుత్వం కలిసి పని చేస్తామని రెండు దేశాలమధ్య అభివృద్ధి పరస్పర సహకారం మరింత పటిష్టంచేసుకునే విధంగా భారత్ బంగ్లా స్నేహబంధం కొనసాగుతుందని ఆదేశ విదేశాంగ మంత్రి హసన్ మహమూద్ వెల్లడించారు. ప్రమాణస్వీకారం తర్వాత ప్రధాని మోడీని తమ దేశానికి రావాలని హసీనా ఆహ్వానించారు. అం తకుముందు భారతరత్న పురస్కార గ్రహీత పార్టీ సీనియర్ నాయకుడు ఎల్‌కె అద్వానిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

## రేపు రాయ్‌బరేలీకి రాహుల్, ప్రియాంక గాంధీ

**అమేథీ, జూన్ 10:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి కాంగ్రెస్ పార్టీ గట్టిపోటీ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 స్థానాల్లో విజయం సాధించింది. ఇక మహారాష్ట్రలోని సంగ్లి నుంచి గెలుపొందిన విశాల్ పాటిల్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సమక్షంలో తీర్థం పెచుకున్నారు. దీంతో లోక్‌సభ ఆ పార్టీ సభ్యుల సంఖ్య 100కి చేరింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా దక్కింది. ఈ నేపథ్యంలో సభలో ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు చేపట్టాలంటూ పార్టీలో డిమాండ్ రోజు రోజుకు తీవ్రమవుతున్నది. ఇక ఈ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ తొలుత కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి వరుసగా రెండోసారి బరిలో నిలిచారు. అనంతరం రాయ్‌బరేలి నుంచి సైతం ఆయన పోటీ చేశారు. ఈ రెండు స్థానాల్లో రాహుల్ భారీ ఆధిక్యతతో గెలుపొందారు. ఈ నేప థ్యంలో రాయ్‌బరేలీ ఓటర్లకు గాంధీ కుటుంబం కృతజ్ఞతలు తెలపాలని నిర్ణయించింది. అం దుకోసం జూన్ 11న రాయ్‌బరేలీలోని భూమౌ అతిధిగృహంలో ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ నియోజకవర్గ ఓటర్లకు కృతజ'తలు తెలియచేయనున్నారు. ఈ కార్యక్రమంలో అమేథీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కెఎల్.శర్మ సైతం పాల్గొననున్నారు. ఈ మేరకు అమేథీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రదీప్ సింఘాలు వెల్లడించారు. అయితే ఈ కృతజ్ఞతలు మొదట అమేథీ ప్రజలకు చెప్పాలని రాహుల్, ప్రియాంక గాంధీలు భావించారని, కానీ ఆ తర్వాత ఈ కార్యక్రమం రాయ్‌బరేలీకి మారిందని ప్రదీప్ వివరించారు. అమేథీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కెఎల్‌శర్మను గాంధీ కుటుంబం బరిలోకి దింపింది. ఆయన తన ప్రత్యర్థి బిజెపి నాయకురాలు స్మృతి ఇరానీపై గెలుపొందారు.

అమేథీ సైతం గాంధీ కుటుంబానికి మరో కంచుకోట అన్న విషయం విదితమే. గత ఎన్నికల్లో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ ఓటమి చవిచూశారు.

# రూ.20 లక్షల విలువైన గంజాయి పట్టివేత

## ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల విస్తృత తనిఖీలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** తెలంగాణను గంజాయి, డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్లను మంగళవారం లెక్కించనున్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు గంజాయిని తుదముట్టించడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా అక్రమార్కులు ఏదో విధంగా గంజాయి అక్రమ రవాణాకు సిద్ధపడుతూనే ఉన్నారు. దీంతో గంజాయి రవాణాను అడ్డుకోవడానికి ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అలుపెరుగని దీక్షతో గంజాయిని, డ్రగ్స్‌ను పట్టుకుంటూనే ఉన్నారు. తాజాగా, సోమవారం ఖమ్మం పట్టణంలో కొత్త బస్టాండ్ వెనుక ఉన్న ముళ్ల పొదల్లో దాచి ఉంచిన గంజాయిని పట్టుకున్నారు. ఖమ్మం కొత్త బస్టాండ్ వెనుక ఉన్న ముళ్ల పొదల్లో అక్రమార్కులు గంజాయిని మూడు సంచుల్లో దాచి ఉంచారనే సమాచారం అందింది. ఈ సమాచారం అందుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సుంకరి రమేష్ సిబ్బంది కలిసి ముళ్ల పొదల్లో ఉన్న సంచులను బయటకు తీశారు. అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. మూడు సంచుల్లో ఉన్న గంజాయిని తూకం వేయగా, 39.5 కిలోలుగా. దీని విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని సిఐ రమేశ్ తెలిపారు. ఒడిశా భువనేశ్వర్ ప్రాంతాల నుంచి ఈ గంజాయిని తీసుకునివచ్చి ఎవరికీ అనుమానం రాకుండా కొత్త బస్టాండ్ వెనుక ఉన్న ముళ్ల పొదలను ఎంచుకుని దాచి ఉంచారని పోలీసులు భావిస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు వస్తున్నారనే సమాచారంతో అక్రమ రవాణాదారులు పారిపోయినట్లు తెలియవచ్చింది. ఈ దాడిలో సిఐ రమేశ్‌తో పాటు సిబ్బంది బాబు సుధీర్, హరీష్, వెంకటేశ్, విజయ్, హన్మంతరావు, స్వరూప పాల్గొన్నారు. గంజాయిని పట్టుకున్న సిఐ, సిబ్బందిని డీసీ జనార్ధన్ రెడ్డి, ఏసీ గణేశ్, ఏఈఎస్ తిరుపతి అభినందించారు.

# నకిలీ మందుల తయారీని అణచివేస్తాం



## డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు నియామకపత్రాలు అందజేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నకిలీ మందుల తయారీని ఉక్కు పాదంతో అణచివేయడానికి చర్యలు చేపట్టిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. నకిలీ మందులను నియంత్రించడానికి నిరంతర పర్యవేక్షణ కోసం నూతనంగా డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌ల నియామకాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మెరిట్ ఆధారంగా ఎంపికైన 17 మంది డ్రగ్ ఇన్స్‌పెక్టర్లకు మంత్రి దామోదర నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌ను బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో నకిలీ మందుల తయారీని అరికట్టడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. నూతనంగా ఎంపికైన 17 మంది డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు శాఖ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నకిలీ మందుల నివారణకు నిరంతర పర్యవేక్షణ కోసం నూతన డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌ల నియామకాన్ని చేపట్టామన్నారు. ఎంతో బాధ్యతగా సమాజ హితం కోసం ఉద్యోగ విధులను నిర్వహించాలని నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులకు మంత్రి దామోదర రాజనర్సింహ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, ఇంచార్జి డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ ఆర్‌వి కర్ణన్, జేడీ రామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంతో ఎంపి బలరాంనాయక్ భేటీ



**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మర్యాదపూర్వంకగా కలిశారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిచిన బలరాం నాయక్‌కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి పెంపు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** సింగరేణి వ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా వేల మంది కార్మికుల పిల్లలు వేచి చూస్తున్న ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. త్వరలోనే సింగరేణి ఉద్యోగుల వయోపరిమితి పెంపు కల నెరవేరనుంది. అనేక ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల 35 నుంచి 40 ఏళ్ల వయో పరిమితి పెంపు సమస్యలను అనేక సార్లు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్య పరిష్కారమయ్యేలా ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ కృషి చేశారు. దీనివల్ల వేలాది మంది కార్మికుల పిల్లలు లబ్ది పొందే అవకాశం ఉంది. కార్మికుల హక్కుల కోసం పోరాడే యూనియన్ కేవలం ఐఎన్‌టీయూసీనేనని మరోసారి రుజువైందని ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ పేర్కొన్నారు.

# నేడు ఎడ్‌సెట్-2024 ఫలితాలు విడుదల

## మే 23న నిర్వహించిన పరీక్షకు 87 శాతం హాజరు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఎడ్ కాలేజీల్లో 2 సంవత్సరాల బిఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్-2024 పరీక్ష ఫలితాలు నేడు (మంగళవారం) విడుదల కానున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల చేయనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 23న పరీక్షను నిర్వహించగా.. పరీక్షకి 87 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎడ్‌సెట్ పరీక్షను తెలంగాణతోపాటు.. ఆంధ్రప్రదేశ్‌లోనూ నిర్వహించారు. పరీక్షకి రెండు రాష్ట్రాల నుంచి 33,879 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 29,463 పరీక్షకి హాజరయ్యారు. ఎడ్‌సెట్-2024కి 33,879 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 29,463 మంది పరీక్షకి హాజరయ్యారు. పరీక్షకి దరఖాస్తు చేసుకున్న వారిలో 87 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎడ్ సెట్-2024 పరీక్షని మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించింది. ఎడ్‌సెట్ ఫలితాలను నేడు విడుదల చేయనున్నారు.

# నేటితో ముగియనున్న ఇ సెట్-2024 కౌన్సెలింగ్ దరఖాస్తు ప్రక్రియ

## 14 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఇసెట్-2024 కౌన్సెలింగ్‌కి సంబంధించి మొదటి విడత దరఖాస్తుల ప్రక్రియ నేటి(మంగళవారం)తో ముగియనుంది. కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేసి స్లాట్ బుక్ చేసుకోవడం నేటితో ముగియనుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను సోమవారం ప్రారంభించగా.. మొదటి రోజు 4857 మంది హాజరైనట్టు అడ్మిషన్స్ కన్వీనర్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ వెబ్ ఆప్షన్లను ఈ నెల 14 వరకు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 18న సీటు అలాట్ మెంట్‌ను చేపట్టనున్నారు. ఇసెట్-2024లో అర్హత సాధించిన విద్యార్థులు త్వరగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ప్రారంభమైన పిజి ఇసెట్-2024 పరీక్షలు

## మొదటిరోజు 92శాతం హాజరు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పిజి ఇ సెట్-2024 పరీలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పరీక్షలకు 92.82 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్ష హైదరాబాద్‌తోపాటు వరంగల్‌లోనూ ప్రశాంతంగా జరిగినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కన్వీనర్ అరుణ కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను మార్చి 12న జారీ చేయగా.. పరీక్షలను ఈ నెల 10 నుంచి 13 వరకు నిర్వహించనున్నారు. మొత్తం 19 కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలను చేపట్టనున్నారు. పీజీఈసెట్-2024 నోటిఫికేషన్‌ను మార్చి 12న జారీ చేయగా.. మార్చి 16 నుంచి మే 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. పరీక్షలను హైదరాబాద్, వరంగల్‌న రీజినల్ కేంద్రాల్లో నిర్వహించనున్నారు. మొదటి రోజు(సోమవారం) పరీక్షలకు 12,938 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 12,077 మంది హాజరయ్యారు. పరీక్షలు ఈ నెల 13 వరకు ఆన్‌లైన్‌లో కొనసాగనున్నాయి.

# నేడు ఎస్‌ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రధాన పరీక్షలు పూర్తి

## 13తో ముగియనున్న పరీక్షలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రధాన పరీక్షలు నేటి(మంగళవారం)తో ముగియనున్నాయి. ఈ నెల 13తో పరీక్షలన్నీ పూర్తి కానున్నాయి. గత సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభం కాగా ఆరో రోజున బయలాజికల్ సైన్స్ పరీక్ష జరిగింది. ఈ పరీక్షకి 84.69 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్రంలో బయలాజికల్ సైన్స్ పరీక్షకి 22,911 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 19,403 మంది పరీక్షకి హాజరైనట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా రాష్ట్రంలో నమోదు కాలేదని తెలిపారు. పరీక్షలు ఈ నెల 13తో ముగియనున్నాయి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 51,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్(కంపోజిట్ కోర్సు) పరీక్షని మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు నిర్వహించగా.. మిగిలిన పరీక్షలను 9.30 నుంచి 12.30 వరకు యధావిధిగా నిర్వహించగా.. సైన్స్ పరీక్షను మాత్రం రెండు రోజులపాటు నిర్వహించారు. సైన్స్ పరీక్షలోని పార్ట్-1 ఫిజికల్ సైన్స్‌ను శనివారం ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించగా .. సోమవారం పార్ట్-2 బయాలజికల్ సైన్స్‌ను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. నేడు(మంగళవారం) సోషల్ స్టడీస్ పరీక్ష జరగనుంది.

# కౌలు రైతులకు వానకాలం నుంచే రైతుభరోసా అమలుచేయాలి

## సిపిఎం డిమాండ్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకి ఈ వానాకాలం నుంచే రైతు భరోసాని అమలు చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు సోమవారం జరిగిన సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం తీర్మానం చేసినట్టు పార్టీ తెలిపింది. రాష్ట్రంలో 20 లక్షల మందికిపైగా కౌలు రైతులు 30 శాతానికి పైగా వ్యవసాయం చేస్తున్నారని తెలిపింది. రైతుల ఆత్మహత్యల్లో సగం మంది కౌలు రైతులేనని గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో పంటల బీమా సౌకర్యం లేదని నాయకులు తెలిపారు. ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించే విధంగా పంటల బీమా అమలు చేయాలని కోరింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 2 లక్షల వరు రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేయాలని, రుణమాఫీ వెంటనే అమలు చేయగలిగితే వానాకాలం సాగు పెట్టుబడికి రైతులకు ఉపయోగం జరుగుతుందన్నారు. లేకపోతే మళ్లీ రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలోని విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, గత బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసిన సీపీఎం.. వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

# వర్ష ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,నజూన్ 10, ప్రభాతవార్త:** రానున్న వర్షాలు, వరదలు పరిస్థితిపై మంత్రి సీతక్క అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో వర్షాకాలంలో ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు ఉన్నాయని ముందస్తుగా గుర్తించి అవసరమైన చర్యలు తీసూకవాలన్నారు. మిషన్ భగీరథలో భాగంగా కొత్త కనెక్షన్‌లు, పాత కనెక్షన్‌లపై సమీక్షించారు. పురాతన భవనాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కుంటలు, చెరువులు, డ్యాంలు, రిజర్వాయర్లకు వస్తున్న వరదలపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుని చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల వల్ల పారిశుధ్యం పనులపై ప్రత్యేక దృష్టిసారించాలని, కలుషిత నీటి వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అవసరమైన చోట చర్యలు తీసుకోవాలన్నారు. హోటళ్లు, మార్కెట్‌లు, దుకాణాలలో నిల్వ ఉంచే వస్తువులపై నిఘా ఉంచాలన్నారు. వ్యాధుల ప్రబలే అవకాశం ఉంటే వాటిని తాత్కాలికంగా నిషేదించాలన్నారు. ఆరోగ్యశాఖ అధికారుల సహకారంలో ఓఆర్ఎస్ ప్యాకెంట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మహిళాశక్తి పథకం కింద పాఠశాల యూనిఫాం కట్టుడం దాదాపు పూర్తయిందని పాఠశాలలు ప్రారంభంలోనే విద్యార్థులకు యూనిఫాం అందించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శితో పాటు కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ అక్రమాలపై విచారణ వేగవంతం

## కమిషన్ ముందుకు ప్రభాకర్‌రావు, అర్వింద్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందాలు, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణ పనుల అక్రమాలపై కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ముందు బిఆర్ఎస్ హయంలో కీలకంగా వ్యవహరించిన ట్రాన్స్‌కో, జెన్కో సిఎండి డి ప్రభాకర్‌రావు. అప్పటి విద్యుత్ శాఖ ముఖ్య కార్యాదర్శిగా (ప్రస్తుతం ఇరువురు మాజీలు) పనిచేసిన అర్విండ్‌కుమార్‌లు హాజరయ్యారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ ఒప్పందం, ఇతర అంశాలపై వారి నుండి విచారణ కమిషన్ పలు వివరాలను సేకరించింది.

కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తెలంగాణకు విద్యుత్ సరఫరా చేసే విషయమై ఛత్తీస్‌గఢ్‌తో రాష్ట్ర విద్యుత్ అధికారులు ఒప్పందం చేసుకున్నారు. అలాగే అదే సమయంలో రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణ పనుల విషయంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఈ అవినీతి, అవకతవకలపై విచారణకు ప్రత్యేకంగా జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో నిజ నిర్ధారణ కోసం ఇప్పటికే కమిషన్ బహిరంగంగా ప్రజాభి ప్రాయాన్ని సేకరించింది. అలాగే ఈ అంశాలపై అవగాహన కలిగిన వ్యక్తులు, విద్యుత్ రంగ నిపుణులు, సంస్థల నుండి సూచలు, ఇతర సమాచారాన్ని తీసుకుంది.

# గోదావరిలో మునిగి ఇద్దరు మృతి

## అశ్వారావుపేటలో విషాదం

**అశ్వారావుపేట రూరల్, జూన్ 10, ప్రభాతవార్త:** అశ్వారావుపేట వాసులు గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి మరణించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పట్టణంలోని చిన్నంశెట్టిబజార్‌కు చెందిన 15 మంది ఎపిలోని వేలేరుపాడు మండలం కట్కూరు గ్రామంలో గల శివాలయం దర్శనానికి వెళ్ళారు. ఈ క్రమంలో ఆలయం వద్ద గల గోదావరి నదిలోకి స్నానానికి వెళ్ళిన క్రమంలో ప్రమాదవశాత్తు అల్లంశెట్టి నాగమణి(45), అల్లంశెట్టి తేజ శ్రీనివాసరావు(23)లు నీటిలో గల్లంతయ్యారు. గమనించిన తోటివారు గగ్గోలు పెట్టగా గజ ఈతగాళ్ళు వారి కోసం గాలించారు. కొంత సేపు తరువాత ఇరువురిని విగత జీవులుగా గట్టుపైకి తీసుకువచ్చారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కొడుకు మరణించడంతో కుటుం బంలో విషాదం అలముకుంది. నాగమణి అశ్వారావుపేటలో బత్తాయి జ్యూస్ వ్యాపారం చేస్తుండగా, శ్రీనివాసరావు కిరాణా దుకాణంలో పనిచేస్తున్నారు.

# గాయత్రీ సహకార బ్యాంక్‌లో యాదగిరి బ్యాంక్ విలీనం

## తెలుగు రాష్ట్రాల్లో 39 బ్రాంచీల ద్వారా సేవలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రెండు సహకార అర్బన్ బ్యాంకులు విలీనం అయ్యాయి. తెలంగాణలోని భువనగిరి జిల్లాలోని యాదగిరి లక్ష్మీనరసింహస్వామి కోపరేటివ్ అర్బన్ బ్యాంను జగిత్యాలలోని గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో విలీనం చేస్తూ రెండు బ్యాంకుల పాలకవర్గాలు నిర్ణాయం తీసుకున్నాయి.

ఈ మేరకు సహకార శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ విలీనం తదుపరి తక్షణం అంటే సోమవారం నుండి అమల్లోకి వస్తుందని గాయత్రీ బ్యాంకు సిఇఒ బి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 వ తేదీ నుండి లక్ష్మీ నరసింహస్వామి సహకార అర్బన్ బ్యాంక్ 6 బ్రాంచీలు గాయత్రి బ్యాంకు బ్రాంచీలుగా పనిచేయాలని వివరిం చారు. గాయత్రీ బ్యాంక్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 39 బ్రాంచీలతో ఖాతాదారులకు సేవలు అందిస్తోందన్నారు.

యాదగిరి అర్బన్ బ్యాంక్ గ్రాయత్రీలో విలీనం కావడంతో తమ బ్యాంకు బ్రాంచీలు 45కు చేరుకున్నాయని తెలిపారు. ఈ విలీనం తర్వాత 1,635.86 కోట్ల రూపాయల డిపాజిట్లు, 1,177 .82 కోట్ల రుణాలతో 2,813,68 కోట్ల రూపాయల మేర వ్యాపారానికి చేరుకున్నట్లు వెల్లడించారు. గాయత్రి బ్యాంకు 7.49 లక్షల మంది ఖాతాదారులతో దక్షిణాది రాష్ట్రాల్లోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు సంస్థాగత మార్పులు

## ఎన్పీడిసిఎల్ సిఎండి వరుణ్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు సంస్థాగత మార్పులు చేపట్టినట్లు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) సిఎండి కె వరుణ్‌రెడ్డి తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు తగ్గించేందుకు క్షేత్ర స్థాయిలో ప్రతీ ఒక్కరూ విధిగా భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం, నాసిరకం పరికరాలు, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం తదితర వాటితో విద్యుత్ ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని వివరించారు. వీటిని నివారించేందుకు అన్ని రకాల సంస్థాగత మార్పులతో పాటు, సర్కిళ్ల వారీగా డిఇలను నోడల్ సేఫ్టీ అధికారులుగా నియమించినట్లు వెల్లడించారు. ఎన్పీడీసీఎల్‌లో జీరో విద్యుత్ ప్రమాదాల సంస్తగా తీర్చిదిద్దేందుకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# నెహ్రూకు, మోడీకి ఏవిధంగా పోలిక?


## టిపిసిసి ఇంటలెక్చువల్ సెల్ చైర్మన్ అనంతుల శ్యామ్‌మోహన్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని నెహ్రూకి, ప్రధాని మోడికి ఏవిధంగా పోలిక ఉందని టిపిసిసి ఇంటలెక్చువల్ చైర్మన్ అనంతుల శ్యామ్ మోహన్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను ఓడించాలని చూశారన్నారు. అందుకే సీట్లు తగ్గాయని లేకపోతే పెరిగేవి అన్నారు. ఇండియా కూటమికి 100 సీట్లు కూడా రావని అని సర్వేలు చెప్పాయన్నారు. కానీ ప్రజలు 230 సీట్లలో గెలిపించారన్నారు. కాంగ్రెస్‌కు 100 సీట్లు వచ్చాయన్నారు. రాహుల్‌గాంధీ పాద యా త్ర వల్ల ఇన్ని సీట్లు సాధ్యమయ్యాయన్నారు. అనేక సంక్షేమ పథకాలు నెహ్రూ తీసుకుని వచ్చారని, పదేళ్లలో మోడీ ఏమి చేశారంటూ ప్రశ్నించారు.

# మావోయిస్టులు అమర్చిన బూబీట్రాప్స్ వెలికితీత

## ఒఎస్డీ సాయిమనోహర్, ఎఎస్పీ పరితోష్ పంకజ్

**చర్ల, ప్రభాతవార్త :** తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని అటవీ ప్రాంతాల్లో భద్రతా బలగాలను హతమార్చడమే లక్ష్యంగా చేసుకుని ఆదివాసీలు సంచరించే ప్రదేశాల్లో అమర్చిన బూబీట్రాప్స్‌ను పోలీసులు వెలికి తీసారు. మండలంలోని పూసుగుప్ప అటవీ ప్రాంతం, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుగా గల ప్రాంతాలలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం స్పెషల్ పార్టీ ఛత్తీస్‌ఘడ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా సోమవారం ఏరియా డామినేషన్ చేపట్టారు. ఏరియా డామినేషన్ ఆపరేషన్‌లో పోలీసులను హతమార్చడమే లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు సరిహద్దు ప్రాంతాల్లోని ఆదివాసీలు వారికి సంబంధించిన జంతువులు సంచరించే ప్రదేశాలలో అమర్చిన 70 బూబీట్రాప్స్‌ను గుర్తించారు. మావోయిస్టులు గుంతలు తవ్వి ఏర్పాటు చేసిన 70 బూబీ ట్రాప్స్ నుంచి 4396 పదునైన ఇనుప కడ్డీలను తొలగించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు,



ఆదివాసీలకు మంచి చేస్తున్నామని చెబుతూ వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టీ.సాయిమనోహర్ భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సంయుక్తంగా ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే అమాయకపు ఆదివాసీ ప్రజలు మావోయిస్టుల దుశ్చర్యల వలన నిత్యం బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఆదివాసీలు, జంతువులు సంచరించే ప్రాంతాలలో వారు అమర్చిన ఐఈడీలు, బూబీట్రాప్స్ వలన ఇప్పటికే చాలా మంది ప్రాణాలను కోల్పోవడం, తీవ్రంగా గాయాల పాలవ్వడం జరుగుతుందని అన్నారు. కావున సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల ములుగు జిల్లా వెంకటాపురం ఏరియాలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు అనే వ్యక్తి మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి మరణించడం జరిగిందని, ఆదివాసీల కోసమే మా పోరాటం అంటూ నీతులు వల్లించే మావోయిస్టు నాయకులు వ్యవసాయ రీతా అటవీ ఉత్పత్తుల సేకరణలో భాగంగా సంచరించే ఆదివాసీలకు తీవ్ర నష్టం కలిగేలా చేస్తున్నారన్నారు. సరిహద్దు ప్రాంతాలలో నివసించే ఆదివాసీ ప్రజలకు జరిగే నష్టానికి పూర్తి బాధ్యత మావోయిస్టు పార్టీ వహించాలని అన్నారు. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ సారథ్యంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో రియల్‌ఎస్టేట్, కొండలు, గుట్టలకు రైతుబంధు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్, కొండలు, గుట్టలకు రైతు బంధు ఇచ్చారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా రైతు బంధు ఇవ్వదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రుణమాఫీ ఆగస్టు 15వ తేదిలోగా చేసి తీరుతామన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావు స్పీకర్ ఫార్మట్‌లో రాజీనామా లేఖను సిద్ధం చేసుకోవాలన్నారు. హరీష్‌రావు ఇచ్చిన ఛాలెం జ్‌కు కట్టుబడి ఉండాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుతులకు అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి అన్నా రు. ఇప్పటి వరకు 68 మంది లక్షల మంది రైతులకు ఏడువేల ఆరువందల 25కోట్ల రైతు బంధు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. 2022-23లో వాళ్లు ఇచ్చిన తేది కంటే ముందు కాంగ్రెస్ నప్రభుత్వం అకౌంట్‌లో వేసిందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ తప్పదన్నారు. రైతు భరోసాకు విధి విదానాలు రూపొంది స్తున్నామన్నారు. ఆరుగ్యారంటీల అమలు చేయ డానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హరీశ్‌రావు తన ఉనికి కాపాడు కోవడానికి ప్రయ త్నం చేస్తున్నారన్నారు.

# ఆ సీనియర్స్‌కు మళ్లీ అవే మంత్రిత్వశాఖలు..

## మరికొందరికి మారిన శాఖలు



**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధానిమోడీ మూడోసారి పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత తన మంత్రిత్వశాఖల చేర్పులు, కూర్పులు మార్పుల్లో సీనియర్లను అలాగే కొనసాగించారు. మోడీని వెన్నంటి 2014నుంచి నిలిచిన బడా నాయకులందరికీ గత మంత్రివర్గంలో నిర్వహించిన శాఖలనే కొనసాగించారు. వీరంతా మోడీకి అత్యంత విధేయులుగా ఉంటూ ఎన్డీయేపై ఎలాంటి విమర్శలు వచ్చినా వెనువెంటనే ప్రతివిమర్శల దాడికి దిగి మోడీని అనుక్షణం కంటికి రెప్పలా చూసుకునేవారు. అందు కేనేమో ప్రధాని మోడీ ఈసారి వారి శాఖలజోలికి కూడా వెళ్లలేదు. దీనికితోడు 100 రోజుల కార్యాచరణ, విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల పెంపు, పన్నుల సరళీకరణ, ఆర్థిక వృద్ధి, రక్షణ వ్యవహారాలు అంతర్గత భద్రతతో పాటు సరిహద్దుల్లో భద్రత వంటివి కీలకం కావడంతో వీట న్నింటినీ సీనియర్లవద్దనే అలాగే కొనసాగించారు. అదే విధంగా పౌరసత్వసవరణ చట్టం, పౌరపట్టిక అమలు వంటివి కూడా ఇపుడు మోడీ ముందున్న తక్షణ బాధ్యతలు. వీటిని అమలుచేయాలి అంటే ఈశాఖల్లో పనిచేసిన పాతమంత్రుల సహకారం ఎంతైనా అవస రం. అందుకే ప్రధాని మోడీ దూరదృష్టితో ఆలోచించి పాతవారిని ఆశాఖల్లోనే కేటాయించారు. ప్రధాని మోడీ తర్వాత రెండోస్థానంలో నిలిచిన రక్షణశాఖకు మళ్లీ రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వం వహిస్తున్నారు. అలాగే గత ప్రభుత్వంలో 370వ అధికరణం రద్దు, పౌరసత్వ సవరణ బిల్లు, ఒకేదేశం ఒకే ఎన్నిక, జమ్ముకాశ్మీర్ లో ప్రత్యేకపాలన వంటివాటిని సమర్థంగా అమలు చేసేం దుకు తోడ్పాటునిచ్చిన అమిత్‌షాను హోంమం త్రిత్వశాఖ, సహకారశాఖల్లోనే కొనసాగించారు. మహా రాష్ట్రనేత నాగ్‌పూర్‌కేంద్రంగా ఎంపిగా గెలుస్తూ వస్తున్న నితిన్‌జైరామ్ గడ్కరీకి పాతప్రభుత్వంలోని శాఖలే వచ్చాయి. రోడ్డురవాణా, హైవేల శాఖమంత్రిగా కొన సాగేందుకు నిర్ణయించారు. మోడీ తొలికేబినెట్‌లో వైద్యఆరోగ్యశాఖ నిర్వహించి తర్వాత బిజెపి జాతీయ అధ్యక్ష పదవిని నిర్వహించిన జగత్‌ప్రకాష్ నడ్డాకు ఈ సారి మళ్లీ అదేశాఖ వచ్చింది. స్వర్గీయ మంత్రి అరు ణ్‌జైట్లీ తర్వాత ఆశాఖను సమర్థవంతంగా నిర్వహించిన మంత్రిగా నిర్మలా సీతారామన్‌కు పేరుంది. ప్రత్యక్ష ఎన్నికల్లో ఆమె పోటీచేయకపోయినా రాజ్యసభనుంచి ఆమె మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత కేబినెట్‌లో నిర్వహించిన ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలే మళ్లీ ఆమె పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా డాక్టర్ సుబ్ర హ్మణ్యం జైశంకర్ కూడా రాజ్యసభనుంచి వచ్చినవారే. ఆయనకు యధావిధిగా విదేశీ వ్యవహారాలశాఖనే అప్ప గించారు. అలాగే గత కేబినెట్‌లో పనిచేసిన పియూష్ వేద్ ప్రకాష్ గోయల్‌కు మళ్లీ అదేశాఖ వచ్చింది. వాణిజ్య మంత్రిత్వశాఖను సమర్థవంతంగా నిర్వహిం చారు. 2019 కేబినెట్‌లో మానవ వనరులు, విద్యా శాఖను నిర్వహించిన ధర్మేంద్రప్రధాన్‌కు మళ్లీ అదేశాఖ రాగా హర్‌దీప్‌సింగ్‌పూరీని కూడా పెట్రోలియం సహజ వాయుమంత్రిత్వశాఖలు వరించాయి. అదేవిధంగా గత కేబినెట్‌లో రైల్వేలు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలు నిర్వహించిన అశ్విని వైష్ణవ్‌కు ఆశాఖలకు తోడు ఈసారి సమాచార ప్రసారమంత్రిత్వశాఖ కూడా దక్కింది. అలాగే గత కేబినెట్‌లో నిర్వహించిన శాఖలు కాకుండా ఇతరశాఖలకు వెళ్లిన మంత్రులు కూడా ఉన్నారు. గత కేబినెట్‌లో న్యాయశాఖ నిర్వహించి అనంతరం పద వినుంచి తప్పుకున్న ఈశాన్యరాష్ట్రాలమంత్రి కిరెన్ రిజిజు ఈసారి పార్లమెంటరీ వ్యవహారాలు, మైనార్టీ వ్యవహారాల శాఖకు వచ్చారు. అలాగే గత కేబినెట్‌లో జి.కిషన్‌రెడ్డి ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి, పర్యాటకశా ఖలు నిర్వహిస్తే ఈసారి బొగ్గు,గనులు శాఖకు తరలి వెళ్లారు. అలాగే మన్సుక్ మాండవీయ వైద్య ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖలు పర్యవేక్షించారు. ఈసారి ఆయనకు కార్మిక ఉపాధికల్పన యువజన వ్యవహా రాలు, క్రీడలశాఖను అప్పగించారు. రాజస్థాన్‌నుంచి ఎన్నికైన సీనియర్‌నాయకుడు గజేంద్రసింగ్ షెకావత్ గత ప్రభుత్వంలో జలశక్తి జలవనరులశాఖను నిర్వహిస్తే ఈసారి కేవలం సాంస్కృతికశాఖ, పర్యాటకశాఖలకు నియమితులయ్యారు. అలాగే భూపేంద్రయాదవ్ కార్మిక శాఖనుంచి పర్యావరణపరిరక్షణ, అటవీశాఖ, వాతావ రణ మార్పులుశాఖను చేపట్టారు. గత కేబినెట్‌లో పౌర విమానయానశాఖను నిర్వహించిన గ్వాలియర్ యువ రాజు జ్యోతిరాదిత్య ఎం సింధియా ఈసారి కమ్యూని కేషన్స్, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి శాఖను స్వీకరిం చారు. మోడీ 2.0లో పార్లమెంటరీ వ్యవహారాలు శాఖ పర్యవేక్షించిన ప్రహ్లాద్‌జోషికి ఈసారి వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ, పునరుత్పత్తి విద్యుత్ శాఖలు కేటాయించారు.

# ఆ గొర్రెలన్నీ అక్రమమే!

>> సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం వాస్తవంలో గొర్రెలు, మేకల పెంపకం దారు లకు ఎంతగానో ప్రయోజనకరంగా వుంటుందని భావించగా ఇది కాస్త భారీ కుంభకోణానికి దారితీసింది. గొర్రెల పంపిణీతో మాంసం వినియోగం పెరగడంతో దానికి తగినట్టు గా గొర్రెలు, మేకల ఉత్పత్తి పెరగాలని భావించి అప్పటి సర్కారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టినా అధికారులు, కొందరు నాయకుల చేతివాటం వల్ల ఏకంగా 700 వందల కోట్ల రూపాయలు స్వాహా గా మారింది. గత జనవరిలో రట్టయిన గొర్రెల పంపిణీ నిధుల స్వాహా కేసు అంతకు ముందే గచ్చిబౌలి, నాంపల్లి పోలీసు స్టేషన్‌లో వేరు వే రుగా నమోదయ్యాయి. తెలంగాణలో మంచి బ్రీడ్ గొర్రెలను రైతులకు అందించేందుకు ఈ పథకం ప్రవేశపెట్టగా ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వెళ్లి మేలు రకం గొర్రెలను కొని ఇక్కడి రైతులకు సబ్సిడీగా అందించాల్సి వుంది. ఈ క్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు ఏపి సహా పలు రాష్ట్రాలకు వెళ్లి మేలు రకంగా భావించిన గొర్రెలను కొనుగోలు చేసి వాటిని వాహనాలలో తెలంగాణకు తరలించి ఇక్కడి రైతులకు సబ్సిడీ రూపంలో అంది ంచామని అప్పట్లో అధికారులు భారీగా ప్రచారం చేసుకున్నారు. అయితే ఇక్కడే స్కాంకు తెరలేచిందని ఏసిబి అధికారులు గుర్తించారు. గొర్రెల కొనుగోలు సమయంలో ఆయా రాష్ట్రాలకు చెందిన అధికా రులతో ఇక్కడి పశు సంవర్ధక శాఖ అధికారులు మాట్లాడకుండా మధ్యవర్తులు, దళారులతో మాట్లాడి వారిని గొర్రెల కొనుగోళ్లకు ముం దుగానే ఒప్పించి వారికి కమిషన్ ఇచ్చి, వారి ద్వారా తమకు నచ్చిన జీవాలను కొన్నారు. ఇందులో మేలు రకం జీవాలు ఎన్ని, మేలు రకం కానివి ఎన్ని అనేదానిపై లెక్కలు లేవని ఎసిబి అధికారుల విచారణలో తేలింది. దీని తరువాత వీటిని తెలంగాణలో తాము ఎంపిక చేసిన లబ్దిదారులకు ఇచ్చి ఫోటోలు దిగిన తరువాత వాటిని మరో బృందం లబ్దిదారులకు, ఆ తరువాత ఇంకో బృందం లబ్దిదారులకు ఇలా పది అంతకు ఎక్కువ సంఖ్యలో లబ్దిదారులకు ఇవ్వడం ద్వారా పశు సంవర్ధక శాఖ అ ధికారులు స్కాంకు పాల్పడినట్లు ఎసిబి అధికారులు తేల్చారు. ఈ క్రమంలో లబ్దిదారులకు కొంతమేర నగదు ఇచ్చి వారు ఎక్కడ ఎవరికీ చెప్ప కుండా చూసినట్లు తేలింది. గొర్రెల కోసం గట్టిగా కోరిన కొందరు లబ్దిదారులకు మాత్రమే గొర్రెలు, మేకలకు ఇచ్చారని, నగదుకు ఒకే అన్నవారికి కొంత మేర డబ్బులు ఇచ్చేసి ఎవరు మాట్లాడకుండా చేయగలిగారని, ఈ క్రమంలోనే దళారులు, మధ్యవర్తులతో పశు సంవర్ధక శాఖ అధికారులు కుమ్మక్కయ్యారని ఎసిబి గుర్తించింది. ఇందుకోసం సర్కారుకు ఇచ్చిన బిల్లు లన్నీ నకిలీవని, వాహనాల నంబర్లు కూడా నకిలీవని ఎసిబి విచారణలో తేలింది. ఈ పథకం కోసం సర్కారు అప్పట్లో నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చిం చగా ఇందులో 700 కోట్ల రూపాయలు దారి మళ్లినట్లు ఎసిబి తేల్చింది. దీనిపై మరింత లోతుగా విచారిస్తే ఇది మరింత పెరిగే వీలుందని ఎసిబి అధికారులు భావి స్తున్నారు. కొన్నిచోట్ల ముసలి జీవాలు, అనారోగ్యంతో వున్న జీవాలను లబ్దిదారులకు అంటగట్టారని ఎసిబి తేల్చింది. ఈ వ్యవహారమంతా అప్పట్లో గొర్రెలు, మేకల కొనుగోలుకు సంబంధించి సర్కారు ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా వున్న పశు సంవర్ధక శాఖ సిఈఓ సభావత్ రాంచందర్ నాయక్‌తో పాటు ఆ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ కుమార్‌లకు తెలిసే జరిగిందని ఎసిబి అధికారులు తేల్చారు. రైతులకు గొర్రెలు, మేకలు అందించకుండానే సరఫరా చేసినట్లు, సర్కారుకు తప్పుడు లెక్కలు ఇచ్చి 700 కోట్ల రూపాయల సర్కారు నిధులకు దళారులు, మధ్యవర్తులు, కొందరు పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఈ స్కాంలో నిధులను వీరిద్దరు కాజేశారని ఎసిబి అధికారులు విశ్వసిస్తున్నారు. వీరితో పాటు కొందరు రాజకీయ నాయకుల పాత్ర కూడా వుండివుంటుందని ఎసిబి అధికారులు భా విస్తున్నారు. ఈ క్రమంలోనే వీరిని మరింతగా విచారించేందుకు నిర్ణయించిన ఎసిబి అధికారులు సోమవారం కస్టడీలోకి తీసుకున్నారు. ఈ విచారణ మూడు రోజుల పా టు జరగనుంది. మొదటి రోజు ఆరు గంటల పాటు వీరిద్దరిని విచారించిన ఎసిబి అధికారులు ఈ స్కాంకు సంబంధించి మరింత సమాచారం రాబట్టినట్లు తెలిసింది. మరో వైపు ఈ కేసులో ప్రధాన నిందితుడుగా వున్న కొండాపూర్‌లోని లోలోనా డిలైవ్ కంపెనీ అధిపతి, కాంట్రాక్టర్ సయ్యద్ మోయిద్ అలియాస్ మొయిద్ ఇప్పటి వ రకు పట్టుబడలేదు. వీరి కోసం గాలిస్తున్నారు. వీరి కోసం లుకవుట్ నోటీసులు జారీచేశారు. దీంతో పాటు అప్పట్లో గొర్రెల పథకంలో లబ్ది దారులుగా వున్న వారిని కూడా విచారించాలని ఎసిబి భావిస్తోంది.

# రాష్ట్ర రహదారుల మరమ్మతులపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్

## 436 కి.మీ రోడ్ల మరమ్మతు చేపట్టాలని నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్10:** రాష్ట్రంలోని 436 కిలోమీట్ల మేర రోడ్ల మరమ్మతు పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. మరమ్మతులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసేందుకు రోడ్లు,భవనాల శాఖ అధి కారులు కసరత్తు చేస్తున్నారు. అధికారుల ప్రకారం, సాధారణంగా వర్షాకాలం ప్రారంభానికి ముందే రోడ్ల మరమ్మతులు చేపడుతారు. అయితే లోక్‌సభ ఎన్నికల కారనంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం మరమ్మతులు చేపట్టానికి టెండర్లను ఖరారు చేయలేకపోయింది. సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్(సిఆర్ఐఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.850 కోట్లు కేటాయించింది. అయితే గతేడాది రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగడంతో కేంద్రం నుంచి నిధులు వచ్చినా పనులు ఖరారు చేసే అవకాశం లేదు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కారణంగా అధికారులు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయలేకపోయారు. లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల మరమ్మతులు చేపట్టేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు యోచిస్తున్నట్లు సమా చారం. గతంలో వచ్చిన టెండర్లు పూర్తయ్యాయని, జూలై మొదటి వారంలో పనులు ప్రారంభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. త్వరితగతిన టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను కోరినట్లు సమాచారం. రాష్ట్ర రహదారుల నిర్వహణ, మరమ్మతు పనులను ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రోడ్ల మరమ్మత్తులకు సిఆర్ఐఎఫ్ నిధులను వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇంతలో సాధారణ మరమ్మత్తు, నిర్వహణ పనులు లేకపోవడంతో,రాష్ట్రంలోని అనేక రహదారులు గుంతలు,అసమాన పాచెస్‌ను అభివృద్ధి చేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇలాంటి రోడ్ల గుండా ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా ప్రయాణి కులు ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో రాష్ట్రంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున భారీ వర్షం,వరదల కారణంగా పెద్ద ఎత్తున రహదారులు దెబ్బతినే అవకాశం ఉంది.

# కేంద్ర మంత్రి అమిత్‌షాతో ఈటల రాజేందర్ భేటీ

## రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఖాయమయ్యేనా?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్10:** బిజెపి అగ్రనేత,కేంద్ర మంత్రి అమిత్‌షాను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఢిల్లీలో సోమవారంనాడు మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రిగా ప్రమాణం చేయడంతో అమిత్‌షాకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఈటల రాజేం దర్‌ను నియమించే అవకాశం ఉందన్న నేపథ్యంలో ఇరువురి భేటీకి ప్రాధాన్యత చోటు చేసుకుంది. కేంద్ర మంత్రి పదవి ఆశించిన ఈటలకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. పశ్చిమ బెంగాల్,తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవడంతో ఈ రెండు రాష్ట్రాలతో పాటు మరికొన్ని రాష్ట్రాల అధ్యక్షులను



న్యూఢిల్లీలో సోమవారం కేంద్రహోంమంత్రిని అమిత్‌షాను కలిసిన ఎంపి ఈటల రాజేందర్

మార్చే యోచనలో అధిష్ఠానం ఉంది. ఇప్పటికిప్పుడు మారుస్తుందా లేక సంస్థాగత బలోపేతం తర్వాత మారుస్తారా అనేది రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవడంతో రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం కొంతమంది నాయకులు ఢిల్లీలో ఉండి లాబీ యింగ్ చేస్తుంటే పార్టీ శ్రేణుల్లో ప్రెసిడెంట్ పదవి ఎవ రికి దక్కుతుందనే ఆసక్తి నెలకొంది. మరోవైపు కేంద్ర మంత్రి పదవి ఆశించి భంగపడిన ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టబెట్టాలనే యోచనలో హైకమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. కిషన్‌రెడ్డి సారథ్యంలో శాసనసభ, సార్వత్రిక ఎన్నికలకు వెళ్లిన బిజెపి మంచి సీట్లు,ఓట్లు సాధించింది. రెండోసారి మంత్రివర్గంలో కిషన్‌రెడ్డి ఎంపిక కావడంతో రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించి ఈటలకు ఈ బాధ్యతలు కట్టబెడతారని విశ్వసనీయ సమాచారం. అలాగేకేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణం చేసిన బండి సంజయ్ ఇప్పటికే జాతీయ ప్రధాన కార్య దర్శిగా వ్యవహరిస్తున్నారు. తాజాగా కేంద్ర మంత్రి అయిన నేపథ్యంలో ఒక పదవికే పరిమితం చేస్తారని చర్చ జోరుగా నడుస్తోంది.

# ఎపి కేబినెట్‌లో జనసేనకు ఎన్ని?



### పవన్‌తో పాటు నాదెండ్ల, మండలి, కొణతాలకు అవకాశం!

### బిజెపి నుంచి సుజనా చౌదరి సత్యకుమార్‌కు బెర్తులు!

### టిడిపి నుంచి సీనియర్ నేతలు అచ్చెన్న, గోరంట్లతో పాటు 18 మంది కొత్తవారు!



**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మంత్రి వర్గం ఏర్పాటుపై టిడిపి అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కసరత్తు ప్రారంభించారు. మంత్రి వర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు పంచాయతీరాజ్ ,సినిమాటోగ్రఫి మంత్రిత్వశాఖలతో పాటు ఉపముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తారనే కథనాలు బలీయంగా ప్రచారంలో ఉన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి గాను, పవన్ ఉపముఖ్యమంత్రిగాను మంత్రి వర్గంలో ఉంటే మంత్రివర్గంలో మరో 24మందికి అవకాశం ఉంది. మిగిలిన పదవుల్లో టిడిపితో పాటుగా జనసేన,బిజెపిలకు అవకాశం కల్పించా ల్సిన నేపథ్యంలో నేపథ్యంతో చంద్రబాబు ఆయా పార్టీల నాయకత్వంతో చర్చిస్తూ, అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతను ఇస్తూ కేబినెట్ కూర్పు చేయనున్నారు. ప్రధాని మోడీ, కేంద్రమంత్రివర్గ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు సోమవారం నేరుగా విజయవాడ నగర సమీపంలోని ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకు న్నారు. బుధ వారం ఆయన విజయవాడ (గన్నవరం) దగ్గర్లోని ఐటీపార్కు ప్రాంత మైదానంలో ఏర్పాటు చేసే భారీ బహిరంగసభలో సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయి.ఇక మంత్రి వర్గంలో జిల్లాల వారికి ఎవరెవరికి అవకాశం కల్పించాలనే దానిపై చంద్రబాబు కసరత్తు ముమ్మరం చేసారు.సీనియర్ నేతలతో చర్చలు ఆరంభించారు.ఇప్పటికి జెఎస్పీకి ఎన్ని మంత్రి పదవులు ఇవ్వాలి,బిజెపి నుంచి ఎందరికి అవకాశం కల్పించాలనే అంశంపై ఆయన ఆ రెండు పార్టీల నాయ కులతో చర్చించి ఒక అవగాహనకు వచ్చారు.పవన్‌తో కలిపి జనసేనకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చే అవకాశం ఉం దంటున్నారు.భారతీయ జనతా పార్టీకి ఒక మంత్రి పదవి దక్కే అవకాశం ఉందంటున్నారు.జనసేనలో మండలి బుద్ధప్రసాద్, కొణతాల రామకృష్ణ, నాదెండ్ల మనోహర్‌లకు కచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందనే ప్రచారం జరుగుతుంది. మిగిలిన ఒకరు ఎవ్వరో వెల్లడి కావాల్సి ఉంది,బిజెపి నుంచి యలమంచిలి సత్యనారా యణ (సుజన చౌదరి)/ సత్యకుమార్‌లో ఒక్కరికి ఛాన్స్ లభించే అవకాశం ఉందంటున్నారు. భాగస్వామ్య వర్గాలకు మంత్రి పదవులు కేటాయించిన తరువాత టిడిపిలో 20మందికి మంత్రిపదవులు లభించేఅవకాశంఉంది.అచ్చెన్న నాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి వంటి ఇద్దరు ముగ్గురు సీనియర్స్‌కు తప్పించి మంత్రివర్గంలో సీనియర్ నేతలకు అవకాశం దక్కకపోవచ్చు అంటున్నారు. ఎక్కువగా యువకులకు, వారిలో కనీసం ముగ్గురు తగ్గకుండా మహి ళలకు అవకాశం కల్పించాలనుకుంటు న్నారంటున్నారు. నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, వంగల పూడి వనితల్లో ఒకరి స్త్రీశిశుసంక్షేమ శాఖ ఇస్తారం టున్నారు.అయితే జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గతంలో రెండు పర్యాయాలు ఎంఎల్ఏగా చేసారు.ఇప్పుడు తాజాగా ఎంఎల్ఏగా ఎన్నిక య్యారు. టిడిపి రాష్ట్ర కోశాధికారిగా ఉన్న తాతయ్యకు వైశ్యసామాజిక వర్గంలో మంచిపట్టు ఉంది. ఆయనకు మంత్రి పదవి ఇస్తే సౌమ్యకు మంత్రి పదవి దక్కే అవకా శంలేదు.ఏలూరు జిల్లా నుంచి మాజీ మంత్రి పార్ధసారధికి, ఎన్టీఆర్‌జిల్లా నుంచి విజయవాడ తూర్పు ఎంఎల్ఏ గద్దె రామ్మోహనరావు/వసంత కృష్ణప్రసాద్/ బొండా ఉమామహే శ్వరరావుల్లో ఒక్కరికి అవకాశం దక్కేవీ లుంటుందం టున్నారు.కృష్ణాజిల్లాలో బందరు శాసన సభ్యుడు కొల్లు రవీంద్రకుగాని, పెనమలూరు శాసనస భ్యుడు బోడే ప్రసాద్‌గాని అవకాశం లభించే అవకాశం ఉంది.చంద్రబాబు పార్టీ పరంగా కాకుండా మంత్రివర్గంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా మంత్రి పదవులు ఇచ్చే ఆలోచన చేస్తున్నారంటున్నారు. ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి,బిజెపి,జనసేన కూట మికి మొత్తం అసెంబ్లీ స్థానాలు 175లో 164 లభిం చాయి,వీటిలో జనసేనకు 21 స్థానాలు,బిజెపికి 8 స్థానాలు లభించాయి.వీరి నుంచి సీఎంతో కలిపి 26 మంది మంత్రివర్గం ఏర్పాటు కావాల్సి ఉంది.మొదట మంత్రివర్గంలో పవన్ చేరతారా? అనే అంశంపై అను మానాలు వ్యక్తమైనప్పటికి,ఆయన ఢిల్లీలో ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారం అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రమంత్రి వర్గంలో చేరుతు న్నట్లు స్పష్టం చేసారు.ఈ క్రమంలో పవన్‌తో పాటు బిజెపి నాయకత్వం రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణం విషయంలో పూర్తి స్వేచ్ఛను చంద్రబాబుకు ఇస్తున్నట్లు ప్రకటించారు.అంతే కాకుండా అవసరమనుకుంటే ఒక్కటి,రెండు మంత్రి పదవులు వదులకోవడానికి జనసేన సముఖత తెలిపింది. అటువంటి సందర్భంలో స్పీకరు/డిప్యూటీ స్పీకరు అవకాశాలు కల్పించాలని కోరినట్లు చెబుతున్నారు.

ఇక చంద్రబాబు టిడిపి నుంచి మంత్రి పదవులు ఎంఎల్ఏలకే ఇస్తారా!, ఎంఎల్సీలకు అవకాశం కల్పిస్తారా అనే అంశం చర్చనీ యాంశంగా ఉంది. మంత్రి వర్గ కూర్పు జరిగిన తరువాత ఈ నెల11 చంద్రబాబు తెలుగుదేశం శాసనసభ పక్ష సమావేశంలోను తన నిర్ణయం ప్రకటిస్తారు.ఆ తరువాత ఎన్డీఏకి చెందిన ఎంఎల్ఏల సమావేశంలోను ఆయన మంత్రివర్గానికి ప్రతిపాదించిన వారి వివరాలు తెలుసుకుం టారు.ఈ నెల12వ తేదీ ఉదయం నిర్దేశిత షెడ్యూల్‌ను అనుసరించి ఉదయం 11.27 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారు.ఆ వెంటనే మంత్రి మండలి సభ్యులు చేస్తారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వీరందరితో ప్రమాణం చేయిస్తారు.

# ఏపీకి రూ.5,655 కోట్లు, తెలంగాణకు రూ.2937 కోట్లు

## పన్నుల పంపిణీ వాటాలను విడుదల చేసిన కేంద్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్10:** కేంద్ర ప్రభుత్వం సోమ వారంనాడు పన్నుల పంపిణీ కింద రాష్ట్రాలకు వాటాలను రూ.1,39,750 కోట్లను విడుదల చేసింది. అందులో తమ ఎన్డీయే భాగస్వాములైన ఆంధ్ర ప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు కూడా భారీ ఎత్తున పన్నుల వాటాను విడుదల చేసింది.ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ,ఉత్తరప్రదేశ్,బిహార్ రాష్ట్రాలకు నిధులు విడుదల చేసింది.ఆంధ్రద్రేశ్‌కు రూ.5,655 కోట్లను విడుదల చేసింది. తెలం గాణకు రూ.2,937.58 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు 25,069కోట్లు,బిహార్‌కు రూ.14,056కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ఆయా రాష్ట్రా ల ముఖ్యమంత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్థికంగా ప్రధాని మోడీ అండగా నిలిచారని తెలిపారు.

# సిఎం హోదాలో రేపు తిరుమలకు చంద్రబాబు

**తిరుమల, జూన్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బుధవారం ఉదయం ప్రమాణస్వీకారం చేయనున్న తెలు గుదేశం అధినేత నారా చంద్ర బాబు నాయుడు బుధవారం (రేపు) సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. ప్రమాణస్వీకారం అనం తరం కులదైవమ్, ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వ రస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకోనున్నారు. బుధవారం సాయంత్రం కుటుంబంతో కలసి తిరుమలకు రానున్న చంద్రబాబు ఆ రాత్రికి ఇక్కడే బస చేస్తారు. గురువారం ఉదయం వెంకన్నను దర్శించుకోనున్నారు.


**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీచేయబడిన నోటీసు**

(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశములతో ప్రచురించబడినది)

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి **ఆల్ ఇండియా జనతా పరివార్** (పార్టీ పేరు) అధ్యక్షులు/జనరల్ సెక్రెటరీ అయిన శ్రీ/శ్రీమతి/కుమారి **కటకం కమలాకర్** గారు తమ పార్టీని "రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా" తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చెసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో (1) శ్రీ/శ్రీమతి/కుమారి **కొమ్ముల శ్రీనివాస్‌గారు ఉపాధ్యక్షులు** (2) శ్రీ/శ్రీమతి/కుమారి **కొమ్ముల మధులతగారు ప్రధాన కార్యదర్శి** (3) శ్రీ/శ్రీమతి/కుమారి **కటకం సాహిత్యగారు కోశాధికారి**, ప్రధాన కార్యవర్గ సభ్యులు, మరియు పార్టీ యొక్క ప్రధాన కార్యాలయము 6-3-650, నోవ ఇఎన్‌టి హాస్పిటల్ ప్రక్కన, గ్రౌండ్ ఫ్లోర్, షాప్ నెం.8, సోమాజీగూడ, హైదరాబాద్, తెలంగాణ. సదరు పార్టీ రిజిస్ట్రేషనుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, DTCP భవనము, A.C. గార్డ్స్, హైదరాబాద్-500 004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు **ఆల్ ఇండియా జనతా పరివార్** (పార్టీ పేరు)ను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

సం/-. అధ్యక్షులు/జనరల్ సెక్రటరీ
ఆల్ ఇండియా జనతా పరివార్ (రాజకీయ పార్టీ పేరు).

**తెలంగాణ ప్రభుత్వం**
**జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ కార్యాలయము, నిర్మల్**
**టెండరు ప్రకటన**

లేఖ సంఖ్య. Rc.No.B1/83/TMREIS/TENDERS/NRML/2024 తేది: .06.2024

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, నిర్మల్ జిల్లా పరిధిలోని (05) మైనారిటీ గురుకుల పాఠశాలలు మరియు జునియర్ కాలేజీలకు అనగా 1. నిర్మల్ (బాలుర-1) 2. నిర్మల్ (బాలికల) 3. ఖానాపూర్ (బాలుర-1) 4. భైంసా (బాలుర) 5. ముథోల్ (బాలికల)లకు 2024-25 విద్యాసంవత్సరమునకు అవసరమైన ఆహార పదార్థాలు (1.కిరాణసరుకులు 2. కూరగాయలు 3. పండ్లు 4. కోడి గుడ్లు మరియు 5.స్కిన్‌లెస్ చికెన్) సరఫరాకుగాను ఆసక్తి గల నిర్మల్ జిల్లా పరిధిలోని స్థానికుల నుండి క్రింద పేర్కొన్న సీల్డ్ టెండర్లు విడివిడిగా కోరబడుచున్నవి.

| క్రం. సం. | ఆహార పదార్థాలు | ధరావతు రుసుము (ప్రతి ఒక్క ఇన్ని ట్యూబ్‌కి) |
|---|---|---|
| 1. | కిరాణ సరుకులు | రూ.1,00,000/- |
| 2. | కూరగాయలు | రూ.15,000/- |
| 3. | పండ్లు | రూ.15,000/- |
| 4. | కోడి గుడ్లు | రూ.15,000/- |
| 5. | స్కిన్ లెస్ చికెన్ | రూ.15,000/- |

1. పైన పేర్కొన్న ప్రతి టెండరు అంశానికి సంబంధించి పూర్తి వివరాలతో కూడిన టెండరు దరఖాస్తులను పొందుటకు రుసుము రూ.2500/- "DEMAND DRAFT" లను District Minorities Welfare Officer, Nirmal పేరున, చెల్లుబాటు అగునట్లు తీసి అట్టి Demand Draft ను జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ కార్యాలయము, (C/o ROOM No.F3, IDOC., NIRMAL) నందు సమర్పించి టెండరు ఫారములు పొందగలరు.
2. ఇట్టి టెండరు ఫారములు తేది: 10.06.2024 నుండి 14.06.2024 సాయంత్రం 4.30 గంటల వరకు కార్యాలయ పని దినాలలో పొందగలరు.
3. టెండర్ సమర్పించుటకు చివరి తేది: 15.06.2024 సాయంత్రం 04.30 గంటల వరకు.
4. సీల్ టెండర్లు కలెక్టర్ కార్యాలయము, నిర్మల్ నందు తేది: 20.06.2024 రోజున ఉ.11.00 గంటలకు తెరువబడును.
5. తేది: 20.06.2024 రోజున కొనుగోలు కమిటీ సమావేశంలో వస్తువుల యొక్క నమూనా (Samples)తో యుక్తముగా హాజరగుటకు కోరనైనది.
6. ప్రతి వస్తువు ధరలో రవాణా చార్జీలు, ప్యాకింగ్ చార్జీలు ఇతర పన్నులు అన్ని కలిపి నమోదు చేయగలరని కోరనైనది.
7. ఇట్టి టెండర్లు సమర్పించుటకు టెండర్ ఫారంలో పూర్తి నియమ నిబంధనలు వర్తించునని తెలుపనైనది.

గమనిక: ఇట్టి టెండర్ ఏదైనా కారణం చేతనైన వాయిదా వేయుటకు (లేదా) పూర్తిగా రద్దు పర్చుటకు దిగువ సంతకందారులకు పూర్తి అధికారం కలదని తెలుపనైనది.

సం/-. జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి, నిర్మల్
సం/-. అదనపు పాలనాధికారి (ఆర్)/ఛైర్మెన్, జిల్లా కొనుగోలు కమిటీ, నిర్మల్.

DIPR.No.311-PP/CL/Advt/1/2024-25 తేది: 10.06.2024


# హరీష్‌కు కీలక బాధ్యతలు?

>> జిల్లా మెదక్‌లోనూ బిఆర్ఎస్‌కు కలిసి రాలేదు. ఇక త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. పార్టీ కేడర్ పూర్తిగా నిరుత్సాహంలో ఉంది. దీంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి మార్పుపై కెసిఆర్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిఆర్ఎస్‌కు ప్రతికూలంగా రావడంతో గులాబీ బాస్ కెసిఆర్ నిరాశకు గురయ్యారు. బిఆర్ఎస్ నేతలకు ఎన్నికల ఫలితాలు నిరాశ కలిగించాయి. దీంతో పార్టీలో కీలక పదవుల్లో మార్పులు చేయాలని కెసిఆర్ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను పార్టీలో కీలక బాధ్యతల నుంచి మార్చాలని గులాబీ బాస్ ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కెటిఆర్ స్థానంలో కుటుంబంలోని మరొకరికి కేటాయించాలా లేదా బయట వ్యక్తులకు అప్పగించాలా అనే దానిపై కెసిఆర్ సమాలోచనలు చేస్తున్నారని సమాచారం.

ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు హరీశ్‌రావు పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. హరీశ్‌కు అప్పగించినా కుటుంబ సభ్యులకే మరోసారి పదవి ఇచ్చారనే విమర్శలు ఎదురయ్యే చాన్స్ ఉంది. దీంతో హరీశ్‌తో పాటుగా ఎస్సీ, బీసీ సామాజిక వర్గాల నుంచి ఎవరినైనా ఒకరిని ఎంపిక చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురాగలిగే నాయకులు ఎవరనే దానిపై గులాబీ బాస్ ఫోకస్ చేశారని తెలుస్తోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ క్వీన్‌స్వీప్ చేసింది. ఈసారి కూడా అదే తరహాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసేందుకు పార్టీ కీలక పోస్టుల్లో మార్పులు చేయాలని కెసిఆర్ యోచన చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపడే ప్రయత్నం చేస్తోంది. ఇందుకోసం కెటిఆర్ స్థానం హరీశ్‌కు అప్పగించాలనే ఆలోచనలో కెసిఆర్ ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది.

మరోవైపు హరీశ్‌రావు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు స్వీకరించేందుకు సానుకూలంగా లేనట్లు తెలుస్తోంది. కెసిఆర్ నేరుగా రంగంలోకి దిగి హరీశ్‌కు బాధ్యతలు అప్పగిస్తే అంగీకరించే అవకాశం ఉంటుంది. దీంతో ఇప్పుడు కెసిఆర్ తీసుకునే నిర్ణయాలతో జోష్ వస్తుందా అనే ఆశతో పార్టీ కేడర్ ఆసక్తిగా అధిష్ఠానం తుది నిర్ణయం కోసం వేచి చూస్తోంది.

# పోరాడి ఓడిన బంగ్లాదేశ్

## నాలుగు పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా గెలుపు

**న్యూయార్క్ జూన్ 10:** టి20 ప్రపంచ కప్‌లో 21వ మ్యాచ్ అత్యంత ఆసక్తికరంగా సాగింది. దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్‌లమధ్య జరిగిన ఈ మానయచ్‌లో చివరి వరకూ బంగ్లాజట్టు పోరాడినా కేవలం నాలుగు పరు గుల తేడాతో ఓటమి చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన దక్షిణాఫ్రికాను బంగ్లాదేశ్ బౌలర్లు తక్కువ స్కోరుకే కట్టడిచేయగలిగారు. ఆరు వికెట్ల నష్టానికి 113 పరుగులుచేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన బంగ్లాదేశ్ ఏడు వికెట్ల నష్టానికి నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 109 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో దక్షిణాఫ్రికా 4 పరుగుల తేడాతో విజయం సాధించినట్లయింది. టి20 టోర్నీలో ప్రత్యర్థులను తక్కువ స్కోరుకు కట్టడిచేస్తున్న దక్షిణాఫ్రికాకు న్యూయార్క్ పిచ్‌పై షాక్ తగిలింది. ఈ మ్యాచ్‌లో బంగ్లా బౌలర్లు సఫారీలను నిలువరించారు. తంజిమ్ హసన్ షకిబ్ 18 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసాడు సంచలన స్పెల్ వేయడంతో దక్షిణాఫ్రికా టాప్‌గన్స్ పెవిలియన్‌కు పరుగులు తీసారు. 23 పరుగులకే దక్షిణాఫ్రికా నాలుగు కీలక వికెట్లు పడినదశలో హెన్రిచ్ క్లాసెన్ 46, డేవిడ్ మిల్లర్29 పరుగులుచేసి అడ్డుగోడలా నిలిచారు. ఐదో వికెట్‌కు 79 పరుగులు



జోడించి జట్టుపరువు నిలిపారు. దాంతో నిర్ణీత 20 ఓవర్లలో దక్షిణాఫ్రికా ఆరువికెట్ల నష్టానికి 113 పరు గులు చేయగలిగింది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బానయటింగ్ తీసుకుంది. బౌన్స్ అవుతున్న పిచ్‌పై బంగ్లా పేసర్లు వికెట్లవేట మొదలుపెట్టడంతో ఎక్కువసేపు ఎవ్వరూ క్రీజులో నిలవలేదు. ఓపెనర్ రీజా హెం డ్రిక్స్‌ను ఎల్బీగా వెనక్కిపంపిన షకిబ్ మరో ఓపెనర్ క్వింటన్‌డీకాక్‌ను 18 పరుగులవద్ద బౌల్డ్‌చేసి సఫారీ జట్టుకు పెద్దషాకిచ్చాడు. 19 పరుగులకే రెండు వికెట్లుకోల్పోయిన సఫారీని తస్కిన్ మరోషాక్ ఇచ్చాడు. కెప్టెన్ ఎయిడెన్‌మార్క్‌రమ్‌ను నాలుగు పరుగుల వద్దనే బౌల్డ్‌చేసాడు. కాసేపటికే యువకిశోరం ట్రిస్టన్‌స్టబ్స్ సైతం ఔట్‌కావడంతో సఫారీకి కష్టాలు తప్పలేదు.




# ఘనంగా ఎల్‌ఎల్‌పి ప్రొడక్షన్ నం.1 ప్రారంభం




యువ కథానాయకుడు అవినాష్ తిరువీధుల, సిమ్రాన్‌చౌదరి జంటగా సిల్వర్‌స్క్రీన్ సినిమాస్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా స్క్రిప్ట్ సూపర్‌విజన్ డైలాగ్స్‌తో కార్తి దర్శకత్వంలో శాంత నూపతి, ఆలపాటి రాజా, అవినాష్ బుయాని, అంకిత్‌రెడ్డి నిర్మిస్తున్న 'ప్రొడక్షన్ నం.1' చిత్రం హైదరాబాద్‌లోని సారథి స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. హీరో, హీరోయిన్‌లపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ప్రముఖ నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ కెమెరా స్విచాన్ చేయగా, ప్రముఖ దర్శకుడు బాబీ ఫస్ట్‌షాట్‌కు దర్శకత్వం వహించారు. హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ శ్రీనివాసరెడ్డి క్లాప్ కొట్టారు.

అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో నిర్మాతల్లో ఒకరైన శాంత నూపతి మాట్లాడుతూ.. మంచి సినిమా తీయాలనే కోరికతో అమెరికా నుంచి వచ్చాము. దాదాపు నాలుగు సంవత్స రాలకుపైగా ప్రయత్నం చేస్తున్నాం. మధ్యలో కరోనా వల్ల చాలాటైం వేస్ట్ అయ్యింది. దాదాపు 30 కథలు దాకా విన్నాము. మా రైటర్ విశ్వజిత్ చెప్పిన ఈ లైన్ బాగా నచ్చింది. దీనికి తోడు సాయిమాధవ్ బుర్రా గారు మా సినిమాకు డైలాగ్స్ రాయడం మరింత ప్లస్ అవుతుంది. మంచి హిట్ సినిమాకు కావాల్సినవి అన్నీ ఇందులో ఉన్నాయి. మంచి టెక్నీషియన్స్ కుదిరారని అన్నారు.

దర్శకుడు మాట్లాడుతూ.. ఇది నాకు తొలి సినిమానే అయినా మంచి కథ, ఆర్టిస్టులు, టెక్నీషియన్లు దొరకడం వల్ల చాలా నమ్మకంగా ఉన్నాను. ఫస్ట్ సినిమాకే టాప్ టెక్నీషియన్స్ సెట్ కావడం నా లక్‌గా భావిస్తున్నా. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఇది ట్రీట్ లాంటిది. 10వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుంది. మొత్తం మూడు షెడ్యూల్స్ ఉంటాయి. నన్ను నమ్మి ఇంత మంచి అవకాశం ఇచ్చిన నిర్మాతలకు థ్యాంక్స్ అన్నారు.

హీరో అవినాష్ మాట్లాడుతూ.. సినిమాలంటే నాకు చాలా పిచ్చి. నేను చదువుకు కేటాయించే సమయం కన్నా.. సినిమాల్లో గడిపిన సమయమే ఎక్కువ. నిర్మాతలు నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్స్. మంచి కథ సెట్ అవడం, దానికి టాప్ టెక్నీషియన్లు పనిచేస్తుండటం మా యూనిట్ అదృష్టంగా భావిస్తున్నా. తప్పకుండా హిట్ ఫిల్మ్ ఇస్తామని అన్నారు. హీరోయిన్ సిమ్రాన్ చౌదరి మాట్లాడుతూ.. మరో మంచి సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్. నా క్యారెక్టర్‌కు నటనకు మంచి స్కోప్ ఉందన్నారు. రచయిత విశ్వజిత్ మాట్లాడుతూ.. ఈ లైన్ ఒకే అవ్వగానే సినిమా స్టార్ట్ చేయలేదు. రియాల్టీ చెక్ కోసం ఆరు జిల్లాల నుంచి వివిధవర్గాలకు చెందిన దాదాపు 150 మందిని సెలక్ట్‌చేసి, వారికి కథ చెప్పగా అందరూ చాలా బావుందని ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు. ఆ తర్వాత పలు వర్క్‌షాపులు నిర్వహించి కాన్ఫిడెంట్‌గా షూటింగ్‌కు వెళ్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమానికి నిర్మాతలు అంబిక కృష్ణ, దామోదర ప్రసాద్, తుమ్మలపల్లి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్ నాయుడులతో పాటు పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు హాజరయ్యారు. అవినాష్, సిమ్రాన్ చౌదరి, నందు, శివాజీరాజా, సత్య, హర్షవర్ధన్, టార్జాన్, హర్ష, భాషా, ఆమని, ఈటివి ప్రభాకర్, సమ్మెట గాంధీ తదితరులు ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.

స్క్రిప్ట్ సూపర్‌విజన్, డైలాగ్స్: సాయిమాధవ్ బుర్రా, కెమెరా: ఎ.విశ్వనాథ్, కథ, స్క్రీన్‌ప్లే : విశ్వజిత్ పూరేటి, సంగీతం: వివేక్‌సాగర్, ఎడిటర్ : చోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : తోలేటి యువ కృష్ణ, ప్రొడక్షన్ డిజైనర్ : నాగేంద్ర తంగళ్ల, ఆర్ట్ : కె.వి.రమణ, అడిషనల్ డైలాగ్స్: నిఖిల్ టాగూర్, ధర్మా (ఎస్‌డిటి), పిఆర్‌ఒ : సురేష్ కొండేటి,నిర్మాతలు: శాంత నూపతి, ఆలపాటి రాజా, అవినాష్ బుయాని, అంకిత్‌రెడ్డి, దర్శకత్వం : కార్తీ.

# అమల అక్కినేని చేతుల మీదుగా 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' టీజర్ లాంచ్



చైతన్యరావ్, హెబ్బాపటేల్ జంటగా నటిస్తున్న సినిమా 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. ఈ చిత్రాన్ని న్యూ రీల్ ఇండియా బ్యానర్‌పై కెకెఆర్, బాలరాజ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాని ప్రయోగాత్మకగా ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ కామెడీగా దర్శకుడు బాల రాజశేఖరుని రూపొందించారు. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా ఈ నెల 21న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ అవుతుంది. ఈ నేథ్యంలో టీజర్‌ను అమల అక్కినేని విడుదల చేశారు. ఈ సందర్భంగా అమల మాట్లాడుతూ యాక్టింగ్, స్క్రీన్‌ప్లే రైటింగ్‌లో ప్రొఫెసర్‌గాబాల అమెరికాలో చాలా కాలం పనిచేశారు. అమెరికాలో ఉన్న ఆయనకు ఏదో ఒక రోజు తెలుగు సినిమాకు దర్శకత్వం వహించాలని ఉండేది. ఆయనక కల ఈ హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాతో నెరవేరినందుకు సంతోషంగా ఉంది. మా అన్నపూర్ణ కాలేజ్ ఫాకల్టీలు, స్టాఫ్, స్టూడెంట్స్‌ను ఈ మూవీ టీమ్‌లోకి తీసుకున్నందకు సంతోషంగా ఉంది. సినిమా టీజర్ ఫన్నీగా, రొమాంటిక్‌గా ఉందన్నారు.

దర్శకుడు బాల రాజశేఖరుని మాట్లాడుతూ చాలాకాలం అమెకాలో ఉన్న నన్ను అమలగారు, నాగార్జున గారు ఇండియా తీసుకొచ్చారు. అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియాకు డీన్‌గా బాధ్యతలు అప్పగించారు. వాళ్ల ప్రోత్సాహంతో దర్శకుడిగా నాఫస్ట్ మూవీ హనీమూన్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభించాను. అక్కినేని కుటుంబం నుంచి లభిస్తున్న సపోర్ట్‌కు హనీమూన్ ఎక్స్‌ప్రెస్ మూవీ టిమ్ తరఫున నా కృతజ్ఞతలు. మంచి రొమాంటిక్ కామెడీ మూవీగా హనిమూన్ ఎక్స్‌ప్రెస్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు జూన్ 21న థియేటర్స్‌లో రిలీజ్ అవుతుంది. ఈ సినిమాలో చతన్యరావు, హెబ్బాపటేల్, తనికెళ్ల భరణి, సుహాసిని, అరవింద్ కృష్ణ, అలీ తదితరులు నటిస్తున్నారు.

# మరోసారి రానున్న ఉపేంద్ర 'ఎ'



ఉపేంద్ర సినిమాల్లో 'ఎ' ఒక సంచలనం. 1998లో విడుదలైన ఆ సినిమా అప్పట్లో ఘన విజయాన్ని అందుకుంది. ఉపేంద్ర నటన, ఆయన దర్శకత్వం గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. చందు ఎంటర్‌టైన్‌మెంట్, ఉప్పి క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాయి. నిర్మాత లింగం యాదవ్ మాట్లాడుతూ 26 ఏళ్ల కిందట ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం అప్పట్లోనే 20 కోట్లకు పైగా వసూళ్ల సాధించి సంచలనం విజయం సాధించింది. కన్నడ పరిశ్రమలో ఓ ప్రత్యేకమైన ట్రెండ్‌ను సెట్‌చేసిన ఈ సినిమా, ఇటీవలే మరోసారి విడుదలై మంచి స్పందనని సొంతం చేసుకుంది. తెలుగు ప్రేక్షకుల్నీ అదే స్థాయిలో అలరిస్తుందని ఆశిస్తున్నాం అన్నారు.



ఉషా పరిణయం చిత్రం నుంచి

# 'ఆకాశానికే జాబిలి అందం..' లిరికల్ సాంగ్ విడుదల

తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో ఒకరైన కె. విజయభాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టాడు. నువ్వే కావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషాపరిణయం బ్యూటిఫుల్ టైటిల్‌తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటీఫుల్ అనేది ఉపశీర్షిక. విజయ్‌భాస్కర్ క్రాఫ్టట ప్రొడక్షన్స్ పతాకంపై కె. విజయ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందుతునన ఈ చిత్రంలో విజయ్‌భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా నటిస్తుండగా, తాన్వీ ఆకాంక్ష అనే అచ్చతెలుగు అమ్మాయి హీరోయిన్‌గా పరిచయం కాబోతుంది. తాజాగా ఈ చిత్రం నుంచి ఆకాశానికే జాబిలి అందం.. భూగోళానికే నాచెలి అందం అంటూ కొనసాగే ఓ ప్రేమ గీతాన్ని ఈ చిత్రం నుంచి తొలి లిరికల్ సాంగ్‌గా విడుదల చేశారు. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీత సారథ్యంలో రూపొందిన ఈ పాటకు అలరాజు సాహిత్యం అందించారు. ఆర్.ఆర్. ధ్రువన్ ఈ ప్రేమ గీతాన్ని ఆలపించారు. ఈ సదర్భంగా దర్శక, నిర్మాత విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం ప్రేమకు నేనిచ్చే డెఫినిషన్. ఇదొక మంచి లవ్‌స్టోరి, సినామా లవర్స్‌కు విందుభోజనంలా వుంటుంది. అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో వున్నాయి. ఈ సినిమా సంగీతంలో ధ్రువన్ విశ్వరూపం చూస్తారు అన్నారు. ఈ చిత్రంలో శ్రీకమల్, తాన్వి ఆకాంక్ష, సూర్య, రవి, శివతేజ, అలీ, వెన్నెల కిషోర్, శివాజీ రాజా, ఆమని, తదితరులు నటించారు.

# యువరాణిలా మృణాల్.. ఎందరి మనసులు దోచిందో!



హీరోయిన్ మృణాల్ ఠాకూర్.. సీతారామం మూవీతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన విషయం తెలిసిందే. హను రాఘవపూడవిఇ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం.. 2022లో రిలీజ్ అయ్యి బ్లాక్‌బస్టర్ హిట్ అయింది. ఈ మూవీతోనే టాలీవుడ్ ఆడియన్స్‌కు పరిచయం అయిన మృణాల్.. తొలి సినిమాలో తన అందం, అభినయంతో అందరినీ కట్టిపడేసింది. సీతామహాలక్ష్మిగా అందరి మనసుల్లో నిలిచిపోయింది. తెలుగులో ఫస్ట్ మూవీతో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇడస్ట్రీలో ఓ రేంజ్‌లో క్రేజ్ కూడా దక్కించుకుంది. వరుస అవకాశాలు వచ్చినా.. ఆచితూచి అడుగులు వేసింది. సీతారామం తర్వాత.. నేచురల్ స్టార్ నానీతో కలిసి హాయ్ నాన్నాలో యాక్ట్ చేసింది. ఆ సినిమాతో మరోహిట్ తన ఖాతాలో వేసుకుని.. తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. ఇక రీసెంట్‌గా ఫ్యామిలీ స్టార్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# బాలకృష్ణ 'ఎన్‌బిహెచ్ 109' సినిమా

నందమూరి బాలకృష్ణ సినిమా వస్తుందంటే తెలుగునాట ఉండే సందడే వేరు. 'న్యాచురల్ బోర్న్ కింగ్'గా, 'గాడ్ ఆఫ్ మాసెస్' గా తెలుగునాట తిరుగులేని ఫాలోయింగ్ ఆయన సొంతం. ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఎన్నో చిత్రాలను, పాత్రలను బాలకృష్ణ అందించారు. ముఖ్యంగా మాస్‌ని మెప్పించే సినిమాలను అందించడంలో ఆయన దిట్ట. ఇటీవల వరుస విజయాలతో దూసుకుపోతున్న బాలకృష్ణ, తన 109వ చిత్రం 'ఎన్‌బికె109'తో మాస్‌ని అలరించడానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లితో చేతులు కలిపారు.

తెలుగు చిత్రసీమలో అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థలో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తోంది. జూన్ 10వ తేదీ బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా.. ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. 'జాలి, దయ, కరుణ లాంటి పదాలకు అర్థం తెలియని 'అసురుడు' అంటూ పవర్‌ఫుల్ డైలాగ్‌తో బాలకృష్ణ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంది.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 8న 'ఎన్‌బికె 109' నుండి ఇప్పటికే చిత్ర బృందం ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేయగా విశేష స్పందన లభించింది. ఇక ఇప్పుడు బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక గ్లింప్స్ మరింత ఆకర్షణగా ఉంది.

సంచలన స్వరకర్త ఎస్.థమన్ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, విజయ్‌కార్తీక్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. గ్లింప్స్‌లో వారి పనితనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయ్ కార్తీక్ విజువల్స్ కట్టిపడేస్తున్నాయి. ఎస్.థమన్ నేపథ్య సంగీతం గ్లింప్స్‌ని మరోస్థాయిని నిలబెట్టింది. నిరంజన్ ఎడిటింగ్, అవినాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీడియోల్ ఈ చిత్రానికి ప్రతినాయక పాత్రలో నటిస్తున్నారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,ఫార్చ్యూన్స్‌ఫోర్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు.




# తెలంగాణ ఒగ్గుకథ కల్చర్ హైలైట్‌గా 'యేవమ్'

ఈ పాశ్చాత్య పోకడలో తెలుగదనం వున్న సినిమాలు, తెలుగువారి సంప్రదాయాలు చూపించే సినిమాలు చాలా అరుదుగా వస్తున్నాయి. సహజత్వంతో కూడిన ఈ అంశాలను హైలైట్ చేస్తూ చూపించే సినిమాలను తెలుగు ప్రేక్షకులు కూడా ఆదరిస్తున్నారు. తాజాగా యేవమ్ చిత్రంలో తెలంగాణ ఒగ్గు కథ కల్చర్‌ని హైలైట్ చేస్తూ, తెలంగాణ సంస్కృతిలోని ముఖ్యమైన అంశమైన ఒగ్గు కథను ఈ చిత్రంలో చూపించారు యేవమ్ చిత్ర దర్శకుడు ప్రకాష్ దంతులూరి. ఈ ్తరరంలో ఓ కీలక సన్నివేశం వచ్చేటప్పుడు ఆ సన్నివేశంలోని గాఢతను తెలంగాణ ఒగ్గుకథతో చెబుతున్నారు. ఈ కథలోని హిందూ సంప్రదాయంలోని గ్రామ దైవాల గొప్పగదనాన్ని ఒగ్గు కథలో కూడా ఈ చిత్రంలో చూపించారు. ఒగుగనన కథను సినిమాలో ముఖ్యాంశంగా చేర్చిన కమర్షియల్ సినిమా అనిచెప్పొచ్చు. ఈ ఒగ్గు కథను కూడా రియల్‌గా ఒగ్గుకథలను పాడే ఒగ్గు కథ కళాకారుల చేతనే చెప్పించడం విశేషం. దర్శకుడు మాట్లాడుతూ ఈ ఒగ్గుకథతో కథలోని గాఢతను, సన్నివేశంలోని సారాంశంను చెప్పించడంతో ప్రేక్షకులు కథలో ఇన్‌వాల్వ్ అవ్వడమే కాకుండా వారికి కొత్త అనుభూతిని కలిగిస్తుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ట్రైలర్‌కు మంచి స్పందన వస్తుంది. ఈ నెల 14న విడుదల కాబోతున్న ఈ చిత్రం అందరిని అలరిస్తుందనే నమ్మకం నాకుందన్నారు. ప్రకాష్ దంతులూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో చాందిని చౌదరి, దిని చైదరి, వశిష్ట సింహా, భరత్ రాజ్, ఆషు రెడ్డి ముఖ్యతారలు. ఈ చిత్రానికి నవదీప్, వన్ గోపరాజు నిర్మాతలు.




# శ్రీలక్ష్మీమూవీస్‌లో విలన్‌గా విద్యుత్ జమ్వాల్



శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మి మూవీస్ నిర్మిస్తున్న మ్యాసీవ్ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తెలుగు, తమిళ్ గ్రాండ్‌గా రూపొందుతున్న ఈ మూవీలో ట్యాలెంటెడ్ యాక్టర్ విద్యుత్ జమ్వాల్ పవర్‌ఫుల్ విలన్ రోల్ పోషిస్తున్నట్లు మేకర్స్ తాజాగా ఎనౌన్స్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్‌లో విద్యుత్ జమ్వాల్ జాయిన్ అయ్యారు. ఈ మేరకు మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ వీడియోలో విద్యుత్ జమ్వాల్ గన్ షూట్ చేస్తూ కనిపించడం చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంది. దర్శకుడు ఏఆర్ మురగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్, యూనిక్ సెట్టింగ్‌తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. వరుసగా బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందిస్తున్న హీరో శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్, మ్యాసీవ్ మూవీ. శివకార్తికేయన్ యూనిక్, స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తారు.

# మేని ఛాయ కోసం పంచదార!



ఆరోగ్యంగా ఉండాలంటే తీపికి.. అందులోనూ ప్రత్యేకించి పంచదారకు దూరంగా ఉండాలన్నది తెలిసిందే. కానీ ఆరోగ్యానికి చెరుపు చేసే పంచదార సౌందర్య పరిరక్షణలో మాత్రం కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు.

మరి అది ఎలాగో చూద్దాం రండి..

**లేలేత అధరాలకు....**
సాధారణంగానే పెదవుల మీద కొద్దిగా చక్కెర రాస్తే మృతకణాలు తొలగిపోయి మృదువుగా మారతాయి. కొద్దిగా చక్కెర తీసుకుని అందులో పాలు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో రోజూ రాత్రి పూట పడుకొనే ముందు



పెదువులకు మెల్లగా మర్దన చేసుకుంటే గులాబీల్లాంటి లేలేత అధరాలు సొంతమవుతాయి. అయితే ఈ చిట్కా ఎప్పుడో ఓసారి కాకుండా రెండు లేదా మూడు రోజులకోసారి పాటిస్తేనే సత్ఫలితాలు పొందవచ్చు.

**ఎసెన్షియల్ ఆయిల్‌తో..**
చర్మం పొడిబారి నిర్జీవంగా మారినప్పుడు చక్కెరని ఉపయోగించి తిరిగి దాన్ని సాధారణ స్థితికి తీసుకురావచ్చు. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో మీకు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మళ్లీ కొత్త కళను సంతరించుకుంటుంది.

వృద్ధాప్య ఛాయలు రానీయకుండా...
చర్మం ముడతలు పడటం, సన్నని గీతలు కనిపించడం. వంటి లక్షణాలు ద్వారానే వయసు పైబుతోందన్న విషయం పైకి తెలుస్తుంది. చక్కెరని ఉపయోగించడం వల్ల



చర్మం ముడతలు పడకుండా కాపాడుకోవచ్చు. అలాగే చక్కెర సన్నని గీతలు కూడా కనిపించకుండా చేస్తుంది.

దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో నిమ్మరసం వేసి ముఖానికి రాసుకోవాలి. ఆరిన తర్వాత తడి గుడ్డతో తుడుచుకోవాలి. ఇది సూర్యరశ్మిలో ఎక్కువ సమయం ఉండటం వల్ల ఎదురయ్యే ట్యానింగ్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలకు కూడా చక్కని పరిష్కారంగా ఉపయోగపడుతుంది.

**మేని ఛాయ కోసం...**
చర్మం రంగుని పెంచుకోవాలనుకునేవారు కొద్దిగా గంధం తీసుకుని అందులో రోజ్‌వాటర్, చక్కెర చెంచా చొప్పున వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ◻

# తనలా బాల్యంలేని వాళ్లకు అండగా..




**'శూర్పణఖలా ముక్కూచెవులూ కోసి పంపిస్తాం.. వివస్త్రను చేసి ఊరంతా ఊరేగిస్తాం.. ముక్కలు ముక్కలుగా నరికి నీ ఆనవాళ్లే కనిపించకుండా చేస్తా'.. ఇలాంటి బెదిరింపులే కాదు, ఎన్నో దాడులకూ గురయ్యారు డాక్టర్ కృతి భారతి. కానీ ఆవేమీ ఆమె యజ్ఞాన్ని ఆపలేకపోయాయి. కాబట్టే వేలమంది చిన్నారులు బాల్యవివాహాల నుంచీ, మరెంతో మంది నరకప్రాయమైన జీవితం నుంచీ బయటపడ్డారు.**

అర్ధరాత్రి.. తలుపునెవరో దబదబా బాదుతున్నారు. ఎవరని అడిగితే సమాధానం లేదు. రెట్టించి అడిగితే ఎక్కిళ్లతో కూడిన ఏడుపు. కంగారుపడిన కృతి తలుపు తీస్తే.. పదహారేళ్లమాయి. లోపలికి తీసుకెళ్లి, ఆమె దుఃఖం ఆగేవరకూ అలాగే పొదివి పట్టుకున్నారామె. తేరుకున్నాక నెమ్మదిగా తన గురించి చెప్పిందా అమ్మాయి. ఏడాది వయసులో పెళ్లైందామెకు. పదహారేళ్లు వచ్చాయని తల్లిదండ్రులు ఆమెను అత్తారింటికి పంపాలనుకున్నారు. కట్టుకున్న వాడికి 69 ఏళ్లు. నేను వెళ్లను, చదువుకుంటానంటే బెదిరించి మరీ పంపే ఏర్పాట్లు చేస్తున్నారు. కృతి గురించి తెలుసుకున్న ఆ చిన్నారి అర్ధరాత్రి ఇంటి నుంచి పారిపోయింది. చిమ్మ చీకటిలో ఎడారిలో కాలినడకన ప్రయాణించి కృతిని చేరుకుంది. ఆమె కథనంతా విన్న కృతి చలించిపోయారు. ఆమె తరఫున పోరాడి, ఆ వివాహం రద్దయ్యేలా చేశారు. ఆపై చదువు చెప్పించి, జీవితంలో స్థిరపడే వరకూ తోడు నిలిచారు. ఇలా ఒక్కరూ ఇద్దరూ కాదు. ఎంతోమంది బాల్యవివాహాలు రద్దవ్వడానికి కారణమయ్యారీమె ఇంత చేస్తున్న కృతిదీ విషాదగాథే !

**పక్షవాతానికి గురై....** కృతిది రాజస్థాన్ బోధ్‌పుర్. కడుపులో పడగానే వాళ్లమ్మను నాన్న వదిలేశారు. అబార్షన్ చేయించుకొని మరో పెళ్లి చేసుకోమని ఎంతోమంది సలహా లిచ్చినా తల్లి వినలేదు. దీనికితోడు అనారోగ్యం తలెత్తి కృతికి ఏడో నెలలోనే జన్మనిచ్చారు. పుట్టకముందే తండ్రి దూరమ య్యాడు. తల్లి అనారోగ్యానికీ కారణమైందని ఆమెను అంతా నష్టజాతకురాలని పిలిచేవారు. కనిపిస్తే చీదరించుకునేవారు. ఆకారణంగా కొట్టేవారు. చాలదన్నట్టు నాలుగో తరగతిలో ఉండగా కృతికి పక్షవాతం వచ్చింది. వైద్యులు ఎవరో విషమిచ్చారన్నారు. అంతా బతకదన్నా వాళ్లమ్మ మాత్రం చిన్నారి కృతికి చేయించని వైద్యం లేదు. అలా బతికి బయటపడ్డారు కృతి. తనలా అందమైనబాల్యం లేనివాళ్లకు అండగా నిలవాలని చిన్నప్పుడే నిర్ణయించుకున్నారు. చదువుపై దృష్టిపెట్టి, సైకాలజీలో పిజి, పిహెచ్‌డి చేశారు. ఎన్‌జిఒలతో కలిసి కౌన్సెలింగ్ కూడా చేసేవారు. తొలికేసు రేప్‌కి గురైన 9 ఏళ్లమ్మాయిది. ఆ ట్రామా నుంచి బయటపడేస్తే సరిపోదు, న్యాయం అందించాలనుకున్నారామె. బెదిరింపులకు తలొగ్గకుండా నిలిచారు కూడా. తరవాత 2011లో 'సారథి ట్రస్ట్' ప్రారంభించి బాలకార్మికులు, రేప్‌కి గురైనవారు ఇలా ఎందరి తరఫునో పోరాడుతున్నప్పుడు ఆ చిన్నారి పెళ్లికూతురు ఈమె తలుపు తట్టింది.

**అవగాహన కలిగిస్తూ..** పెళ్లిళ్లు రద్దు చేయడం కాదు.. వాటిని జరగకుండా ఆపాలనుకున్నారామె. వలంటీర్లను ఏర్పాటు చేసుకొని వీటిపై పోరాడటం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ముక్కు, చెవులు కోసేస్తాం, చంపేస్తాం, గ్యాంగ్ రేప్ చేస్తామంటూ బెలోడు బెదిరింపులు, కొన్నిసార్లు దాడులూ జరిగాయి. అయినా ఒక చిన్నారి జీవితం కంటే అవేమీ పెద్దవి కాదు అంటారామె. అయితే పెళ్లి ఆపడంతోనే సమస్య తీరదు అని గ్రహించారు కృతి. ఆ అమ్మాయిని నష్టజాతకురాలు. పెళ్లి ఆగిపోయిందని హింసించేవారు. వెలేసేవారు కూడా. ఆ అమ్మాయిలకు కౌన్సెలింగ్ చేసి, చదువు, ఒకేషనల్ ట్రెనింగ్ వంటివి ఇస్తున్నాం. వాళ్ల కాళ్లమీద



వాళ్లు నిలబడేలా చేస్తున్నాం. మేమెల్లి ఆపడం కాదు, తల్లిదండ్రులకే ఆ స్పృహ రావాలని అవగాహన కార్యక్రమాలతో బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నాం. ఓ హెల్ప్‌లైన్‌నీ ఏర్పాటు చేసుకున్నాం. ఈ క్రమంలో చావు అంచుల వరకూ వెళ్లినా కొనసాగుతున్నా అంటారు 37 ఏళ్ల కృతి. వీధిబాలలు, దివ్యాంగులు, హెచ్ఐవి బాధిత చిన్నారులు, వ్యసనాలకు అలవాటుపడ్డ వారిని చేరదీసి, చదువు చెప్పించడం, మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాలు వంటివెన్నో చేస్తున్నారు. తన సంపాదన దీనికే కేటాయిస్తున్నారామె. 2020లో సిబిఎస్ఈ ఈవిడ కథను పాఠంగా చేర్చింది. జెనీవా సెంటర్ ఫర్ హ్యూమన్ రైట్స్ నుంచి గ్లోబల్ యూత్ హ్యూమన్ రైట్స్ ఛాంపియన్ సహా మరెన్నో పురస్కారాలు అందుకున్నారు. జాతీ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో కృతి స్పీకర్ కూడా. ◻


## చెలి చిట్కా

డైనింగ్ టేబుల్ మధ్యలో పుదీనా **ఆకును ఉంచితే ఆ వాసనకు ఈగలు, దోమలు దగ్గరకు రావు.** ◻

# వెండి వస్తువులు కొత్తగా..

**వర్షాకాలంలో వెండి వస్తువులు నల్లగా మారే అవకాశాలు ఎక్కువ. ఇందుకు కారణం గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటమే.** ఇలా గాల్లోని తేమతో జరిగే రసాయనిక చర్య వల్ల వెండి నల్లగా మారిపోతుంది. ఫలితంగా అది మెరుపుని కోల్పో తుంది అందుకే వెండి వస్తువులను వీలైనంత వరకు గాలి తేమ తగలని ప్రదేశంలో భద్రపరచాలంటారు. అయితే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఒక్కోసారి ఇవి నల్లగా మారి మెరుపు కోల్పోతుంటాయి. ఇలాంటప్పుడు కొన్ని ఇంటి చిట్కాలతో తిరిగి వాటిని మెరిపించ వచ్చుంటు న్నారు నిపుణులు.

**వేడి నీళ్లతో...** వెండి నగలు, వస్తువులపై బాగా మురికి పేరుకు పోయినప్పుడు వేడి నీళ్లతో దాన్ని సులభంగా శుభ్రం చేయచ్చు. ఇందుకోసం రెండు కప్పుల వేడి నీళ్లలో కొద్దిగా డిటర్జెంట్ పౌడర్‌ని కలపాలి. ఆ తర్వాత శుభ్రం చేయాలనుకుంటున్న వెండి వస్తువుల్ని అందులో కొద్దిగా కాసేపు ఉంచాలి. అనంతరం బయటకు తీసి, మెత్తని బ్రష్‌తో సన్నితంగా రుద్దాలి. ఆ తర్వాత పొడిగా ఉన్న మొత్తని వస్త్రంతో



తుడిచేస్తే ఫలితం ఉంటుంది.

**ఉప్పు నీళ్లతో..** కాస్త నల్లగా మారిన వెండి వస్తువుల్ని ఉప్పు నీళ్లతో సులభంగా శుభ్రం చేసుకోచ్చు. కొన్ని నీళ్లు తీసుకని అందులో కొద్దగా ఉప్పు కలపాలి. దానిలో నల్లగా మారిన వెండి వస్తువుల్ని కాసేపు ఉంచాలి. ఆ తర్వాత మెత్తటి బ్రష్‌తో రుద్దిదతే నలుపు పూర్తిగా వదిలిపోయి పూర్వపు మెరుపును సంతరించుకుంటాయి.

**టూత్‌పేస్ట్‌తో...** టూత్‌పేస్ట్‌లో ఉండే క్యాల్షియం వెండి వస్తువులను ధగధగలాలా చేస్తుంది. ఈ క్రమంలో కొద్దిగా పేస్ట్‌ని తీసుకుని దాన్ని వెండి వస్తువుకు పల్చని పొరలా పూయలి. టూత్‌పేస్ట్ పూర్తిగా ఆరిపోయే దాకా ఆగాలి. ఆ తర్వాత టిష్యూ పేపర్‌తో తుడిచి నీటితో శుభ్రం చేసేయాలి. ఇలా చేస్తే వాటి మెరుపు తిరిగొస్తుంది. ఇంకా వెండి వస్తువుల నలుపు పూర్తిగా వదలకపోతే ఇది పద్ధతిని మరోసారి పాలో అయితే సరి. ◻

# వాముతో ఆరోగ్యం..

ఒంట్లో కాస్త నలతగా అనిపిస్తే చాలు వెంటనే డాక్టరు. మెడికల్ షాప్ అంటూ పరుగులు పెడుతుంటాం. నిజానికి మన వంటిల్లే ఔషధాల గని అని మీకు తెలుసా! డబ్బాలో ఉండే వాము అనేక అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వామును తీసుకపోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు అందడంతో పాటు బరువూ తగ్గుతారు.



◆ ఎండల్లో మాంసాహారం తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రతకి బయట ఉష్ణోగ్రత తోడై డయేరియా, మలబద్ధకం, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. వీటి నుంచి ఉపశమనం పొందాలంటే. గ్లాసు నీటిలో చెంచా వామువేసి సగం అయ్యేవరకు మరిగించి గోరువెచ్చగా తాగితే అజీర్తి తగ్గుతుంది. ◆ నెలసరి సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి మూడు పూటలా వామునీటిని తాగితే ఫలితం ఉంటుంది.

◆ బరువు తగ్గడానికి గ్లాసు నీళ్లలో చెంచా వాము రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం తేనె కలిపి పరగడుపున తాగితే సరి. ◻

# ప్రధాని ప్రమాణ స్వీకారానికి హాజరు..

**అవకాశం ఇస్తే చాలు..** మగువలు తమని తాము నిరూపించుకోవడమే కాదు చరిత్రనూ లిఖించగలుగుతారు. ఇందుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కి లోకోపైలట్లుగా వ్యవహరిస్తున్న ఐశ్వర్య ఎస్. మీనన్, సురేఖాయాదవ్‌లే ఉదాహరణ. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడోసారి బాధ్యతలు చేపట్ట నున్న వేళ ప్రమాణ స్వీకారమహోత్స వానికి వీరిద్దరికీ ఆహ్వానం లభించింది.




వీరిలో ఐశ్వర్య దక్షిణ చెన్నై డివిజన్ సీనియర్ అసిస్టెంట్ లోకో పైలట్. ఆమె ప్రస్తుతం వందే భారత్ రైలుని నడుపుతున్నారు. కచ్చితత్వం, చురుకుదనంతోపాటు రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థపై లోతైన పరిజ్ఞానంతో అధికారుల మన్ననలెన్నో అందుకున్నారు. వందేభారత్‌లో పాటు జనశతాబ్ది వంటి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను నడిపి రెండు లక్షలకు పైగా ఫుట్‌ప్లేట్ గంటలను పూర్తిచేసి రికార్డూ సాధించారు. ఈమెతో పాటు ఆసియాలోనే తొలి మహిళా పైలట్‌గా గుర్తింపు పొందిన సురేఖాయాదవ్‌ది మహారాష్ట్రలోని సతారా. 1988లో భారతదేశపు తొలి మహిళా రైలు డ్రైవర్‌గా చరిత్ర సృష్టించిన ఆమె తన కెరియర్‌లో ఎన్నో అవార్డులూ, రివార్డులూ అందుకున్నారు. సెమీ హైస్పీడ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కి మొదటి మహిళా లోకో పైలట్ కూడా. ఈ ఘనతలే వీరిద్దరికీ ప్రత్యేక ఆహ్వానాన్ని అందించాయి. ◻




# పెద్దవారిని పలకరిస్తున్నారా !

ఇంట్లో నానమ్మను ఉపయోగపడని సామానుగా పోలుస్తూ.. పిల్లలు హేళన చేస్తుంటారు. అలాగే భావిస్తూ వాళ్లకు పలక రింపు కరవైతే ఇంటిల్లిపాదీ మధ్య ఉంటూనే వృద్ధులు ఒంటరి తనాన్ని అనుభవిస్తారు. గతకాలానికి సంబంధించిన వివేసా లను మనకు అందించే వారథుల్లాంటి పెద్ద వాళ్లను సంరక్షిం చాలి. అప్పుడే మరింత కాలం వాళ్లు సంతోషంగా జీవిస్తారు. ఏదైనా ప్రత్యేకదినం లేదా నూతన సంవత్సరం అంటూ జీవితంలో తీర్మానాల పట్టిక తయారు చేస్తుంటాం. కెరియర్, ఆరోగ్యం కోసం ఇకపై ఎలా ఉండాలో ప్రణాళిక లు వేసుకుంటాం. అలాగే ఇంట్లో వృద్ధుల సంరక్షణ కోసంకూడా మనకు మనం కొన్ని తీర్మానాలు చేసుకోవాలి. ఇంటిల్లిపాది ఉండగా, ఎవరో ఒకరే కాకుండా ప్రతి ఒక్కరూ



వాళ్లతో ఆత్మీయంగా ఉండాలి. ముఖకవళికలను బట్టి వారి మనసులో ఏముందో గుర్తించడం పిల్లలకూ నేర్పించాలి. శారీరక, మానసికారోగ్యానికి సంబంధించి వారిలో కలిగే చిన్న మార్పును కూడా కనిపెట్టాలి. రోజులో వాళ్ల కోసం కొంత సమయాన్ని కేటాయించాలని తీర్మానం చేసుకుంటే, ఆ సంభాషణలో వారి మనసు అర్థమవుతుంది. పలకరించి కాసేపు మాట్లాడితే చాలు. వారి మనసులో గూడుకట్టుకున్న ఒంటరితనం క్షణాల్లో దూరమవుతుంది.

**అనుభవాలను చెప్పిస్తే..** రోజు వారి నుంచి ఒక జీవితానుభవాన్ని అడిగి తెలుసుకోవాని మనకు మనమే తీర్మానం చేసుకోవాలి. కనీసం వారికి తెలిసిన వ్యక్తుల గురించి వాట్లాడమనడం లేదా ఏదైనా పౌరాణికగాథను చెప్పమనడం.. వంటివన్నీ వారిని మానసికంగా ఉత్తేజితులను చేస్తాయి. ఉత్సాహంగా గతకాలాన్ని నెమరువేసుకుంటారు. అప్పటి అనుభవాలను పంచుకుంటారు. అది వారిని సంతోషంగా ఉంచి ఆరోగ్యాన్ని పెంచుతుంది.

**కాసేపు నడిస్తే...** ఇంటి వరండా లేదా గార్డెన్‌లో పది నిమిషాలు వారిని నడిపించాలనే తీర్మానం తీసుకోవడం కూడా మంచిది. అది వారికి వ్యాయామం అవుతుంది. చెట్ల మధ్య నడిచేటప్పుడు వాళ్ల మనసంతా తేలికగా మారుతుంది. గతంలో వారు చేపట్టిన బాధ్యతలు, పిల్లల పెంపకంలో వాళ్లు తీసుకున్న జాగ్రత్తలను ప్రశంసిస్తూ, ప్రస్తుతకాలంలో వారు గుర్తించిన మార్పులను చెప్పమనాలి. ఇప్పటి పిల్లలు తీసుకోవాల్సి న జాగ్రత్తలతోపాటు సలహాలు, సూచనలూ తీసుకోవాలి. ఇవన్నీ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి. తామెందుకూ పనికిరావడంలేనే ఆత్మన్యూనత ఉంటే దాన్నుంచి బయటపడతారు.

**స్నేహం చేయాలి..** వాళ్ళను స్నూహితులుగా స్వీకరించాలి. ప్రేమించాలి. కెరియర్ లేదా నిత్యజీవితంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళనలను వారితో పంచుకోవచ్చు. సమస్య వివరించి పరిష్కారాన్ని చెప్పమంటే చాలు. అనుభవంతో వాళ్లందించే సలహాలూ ఎంతో ఉపయోగ పడతాయి. జీవితంలో లక్ష్యాలను చేరుకునేలా చేస్తాయి. వారిని అనుభవాలు పాఠాలై ముందుకు నడిపిస్తాయి. వారి నుంచి దొరికే నిస్వార్థమైన ప్రేమతో మనకూ కష్టం వస్తే చెప్పడానికి ఒకరున్నారనే భరోసావస్తుంది. ◻

# పూజ పునస్కారాలు



**చిన్న పిల్లలకు అంటే 5** ఏండ్ల నుంచి 10 ఏండ్ల లోపు వారికి స్నానం చేసి, దేవుని ముందు నిలబడి సరస్వతీ నమస్త్యుభ్యం అను శ్లోకాన్నీ 'తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్' అను పద్యాన్ని చెప్పు, నీకు బాగా విద్య వస్తుంది అని చెబుతాం. వారు ఇంకొంత పెద్దవారై పై తరగతులకు వెళితే త్వరగా ప్రార్థన ముగించి, పుస్తకాలు తీసుకొని హోం వర్క్ చేసి, చదువుకో అంటాం. వారు ఇంకా పై తరగతులకు పోతే దైవాన్ని స్మరించి వారు చదవాల్సి న దానికి, రాయాల్సి న దానికి సమయాన్ని వినియోగిస్తారు. విద్యను ఆర్జిస్తారు. అంతే గానీ ఇంకా శ్లోకాలు, పద్యాలు వల్లించుకొంటూ కూర్చుంటే ఆ శ్లోకాలు, పద్యాలు కంఠస్థం రావచ్చేమో గానీ విద్యరాదు అలాగే బాలనయంలో 'లక్ష్మీ! క్షీర సముద్ర రాజ తనయా' అని చెప్పుకొంటూ ఉంటే పర్వాలేదు, కానీ పెద్దవడైనా లక్ష్మీదేవిపై స్తోత్రాలు చేసుకొంటూ పూజాగదికి పరిమితమైతే బంగారు నాణేల వర్షకురవదు. వాడు శ్రమించి ఏదో ఒక పని చేయాలి. అలాగే ఆధానయత్మిక పథంలో ప్రారంభదశలోపూజలు, పునస్కారాలు, కీర్తనలు, సంధ్యావందనాలు ఉంటే తప్పులేదు. కానీ వయసు పెరుగుతున్న కొద్దీ ఆ పూజ పునస్కారాల, కీర్తనల-సంధానయవందనాదులు తరత్వాన్నీ గ్రహించి ముందుకు వెళ్ళాలిగానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు వాటిలోనేచిక్కుకొని అక్కడే నిలబడరాదు. ఒకసారి మునిపు వేళ అయింది. కొందరు భక్తులు శ్రీ రామకృష్ణులతో బహుశ మీరిప్పుడు సంధ్యవార్చుకుంటారేమో! అన్నారు. అప్పుడు శ్రీ రామకృష్ణులు వారితో లేదు అలాంటిది ఏమీ లేదు. అవన్నీ ప్రాథమిక దశలో కాస్తో కూస్తో చేయవలసి ఉంటుంది. అటు పిమ్మట పంచపాత్ర ఉద్ధరిణి పుచ్చుకొని సంధ్యావందనాది కర్మలు, నియమనిష్టలు పాటించవలసి అవసరం లేదు అన్నారు. (పుట 232 శ్రీరామకృష్ణ కథామృతం-01)

- రాచమడుగు శ్రీనివాస్

ఆధ్యాత్మికం

# చేపల ఫ్రై రుచిగా..

✹ ముందుగా చేప ముక్కలను 20 నిమిషాలు పాలలో నానబెట్టా, తర్వాత పాలు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీచు వాసన తగ్గడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. ✹ చేపముక్కలకు మసాలా పట్టించేటప్పుడు కొద్దిగా శనగపిండి లేదా బియ్యప్పిండిని జోడిస్తే.. ఫ్రై కరకలడుతుంది.

✹ ఉల్లిపాయల్లో తగినంత తేమ ఉంటుంది కనుక మసాలా పేస్ట్‌ను గ్రైండ్ చేసేందుకు నీళ్లు అవసరం లేదు. దానికి బదులు చెంచా నిమ్మరసం ఉపయోగించవచ్చు.

✹ ఉల్లి, అల్లం, వెల్లుల్లి పేస్టు, పసుపు, కారం ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, ఉప్పు కలిపి ముద్దలా చేయాలి. చేపముక్కలకి ఈ మిశ్రమాన్ని పట్టించి అరగంట ఫ్రిజ్‌లో పెట్టాలి. 4. ఫిష్ ఫ్రై యథాతథంగా చేపలతో చేయొద్దు, చేపలను ముక్కలుగా కోసి చేస్తేనే భాగుంటుంది. దీనికి ఎక్కువ నూనె అవసరం లేదు. ✹ నూనె మరీ వేడిగా ఉంటే నానబెట్టిన చేప ముక్కలు పాత్రకు అంటుకుంటాయి. తగినంత సెగలో వేయించాలి.



✹. ఎక్కువ మోతాదులో చేయాల్సివస్తే అనీ ఒకసారే వద్దు. కొన్ని కొన్ని ముక్కల చొప్పున వేయించండి. ఎక్కువ మొత్తంలో ముక్కలు వేసేనత నూనె ఎక్కువ పీల్చుకుంటుంది. పైగా ముక్కలు సరిగా వేగవు.

✹. చేపముక్కలను రెండు వైపులా బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వహ్వా అనిపించే రుచి రావాలంటే పావుగంట పడుతుంది. ◻

# దాయాదుల పోరులో భారత్‌దే ఆధిక్యత




## ఇప్పటి వరకూ పాక్‌తో 8 సార్లు ఢీ
## 6 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం
## ఒకే ఒక్కసారి పాక్ గెలుపు
## డ్రాగా మరొక మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో దాయాదుల పోరులో భారత్‌దే పైచేయిగా అవుతూ వస్తోంది. చిరకాల శత్రువు పాకిస్థాన్‌ను టీమిండియా మట్టి కరిపిస్తోంది. ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్, 9వ ఎడిషన్‌లో భాగంగా న్యూయార్క్‌లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆదివారం పాక్‌తో జరిగిన ఉత్కంఠ సమరంలో టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. వరుణుడు ఆటంకాల నడుమ ఆలస్యంగా మొదలైన ఈ మ్యాచ్‌లో భారత్ చేసింది 119 పరుగులే. బ్యాటింగ్‌కు అనుకూలించని పిచ్ అయినా సరే ఈ మాత్రం స్కోరును కాపాడుకోవడం కష్టంగానే అనిపించింది. 120 పరుగుల స్వల్ప ఛేదనతో బరిలోకి దిగిన పాక్‌కు లక్ష్యం ఎదురుగా కనిపిస్తుండగా నెమ్మదిగా అడుగులు వేసింది. 12 ఓవర్లు ముగిసే సరికి బంతికో పరుగు చొప్పున 72 పరుగులు వచ్చేశాయి. మిగిలిన 48 బంతుల్లో, చేతిలో 8 వికెట్లు ఉండగా, చేయాల్సింది 48 పరుగులే. కానీ అప్పుడే ఒక్కసారిగా మ్యాచ్ మలుపు తిరిగింది. పాండ్యా, బూమ్రా బౌలింగ్ దెబ్బకు పాక్ పరుగు తీయడమే గగనంగా మారిపోయింది. ఒక్కో పరుగు కోసం శ్రమించిన పాక్ జట్టు వరుసగా వికెట్లు కోల్పోయింది. అద్భుతమైన ఆటతో ఒత్తిడి పెంచిన భారత్ చివరి వరకూ దానిని కొనసాగించింది. ఫలితంగా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులకే పరిమితమై ఓటమి పాలైంది. దీంతో ఇప్పటి వరకూ పాక్‌తో జరిగిన పోరులో టీమిండియా ఏకంగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించినట్లయింది. కాగా టీ 20 ప్రపంచ కప్ ప్రారంభమైన 2007 నుండి ప్రస్తుత 2024 టోర్నీ వరకూ మొత్తం 9 ఎడిషన్లు జరిగాయి. ఇందులో భారత్, పాక్ జట్లు 8 సార్లు తలపడ్డాయి. పాకిస్థాన్ కేవలం ఒకే ఒక్క మ్యాచ్‌లో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఒక మ్యాచ్ డ్రా ముగిసింది. ప్రారంభ టి20 వరల్డ్ కప్-2007లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ డ్రా అవ్వగా, ఇందులో బాల్‌ఔవుట్‌తో 3-0తో ఇండియా గెలిపింది. తొలి టీ ప్రపంచ కప్6-2007లో భారత్ పాకిస్థాన్‌తో రెండు సార్లు తలపడింది. మొదటి మ్యాచ్ టై అయింది. బౌల్ ఔట్ ద్వారా భారతన మ్యాచ్‌ను గెలుచుకుంది. తర్వాత ఫైనల్స్‌లో పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ 5 పరుగుల తేడాతే విజయం సాధించి తొలిసారి వరల్డ్ కప్ చాంపియన్‌గా నిలిచింది. అలాగే 2012లో శ్రీలంకలో జరిగిన టీ 20 ప్రపంచ కప్‌లో భారత్ సూపర్ 8 స్టేజ్‌లో పాకిస్తాన్‌ను ఢీ కొట్టింది. ఇందులో టిమిండియా 8 వికెట్ల తేడాతో సునాయాసంగా విజయం సాధించింది.

2014లో జరిగిన వరల్డ్ కప్ టోర్నీలో సూపర్ 8లో భారత్, పాక్ మధ్య పోరు జరిగింది. మరో సారి పాకిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో టీమిండియా ఈజీ విక్టరీ అందుకుంది. 2016లో టి20 ప్రపంచ కప్‌కు భారత్ ఆతిథ్యం ఇంచ్చింది. గ్రూప్ స్టేజ్‌లో ఈడెన్ గార్డెన్స్‌లో పాక్, భారత్ పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో మరోసారి ఇండియా ఆధిపత్యం ప్రదర్శించి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 2021 వరల్డ్ కప్‌లో ఎట్టకేలకు మొదటి సారిగా పాకిస్థాన్ భారత్‌పై గెలుపొందింది. బాబర్ అజామ్ కెప్టెన్సీలోని పాక్ జట్టు ఇండియాపై 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఇక టి20 వరల్డ్ కప్-2022లో భారత్, పాక్ మధ్య ఉత్కంఠ పోరు జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 159 పరుగులు చేసింది. ఛేజింగ్‌కి దిగిన భారత్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే కోహ్లి, పాండ్యా పార్టనర్‌షిప్ భారత్‌ను తిరిగి ఆటలోకి తీసుకువచ్చింది. 18 బంతుల్లో 48 పరుగులు చేయాల్సి ఉండగా, చివరిబాల్‌కు సిక్స్‌కొట్టిన కోహ్లీ టీమిండియాకు ఘన విజయం అందించాడు.




## ఛాంపియన్‌షిప్ సాధించిన
## తొలి భారతీయ ఫైటర్‌గా పూజా

**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ పూజా తోమర్ ఫైటింగ్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించిన తొలి భారతీయ ఫైటర్‌గా సరికొత్త రికార్డు సాధించింది. అల్టిమేట్ ఫైటింగ్ చాంపియన్‌షిప్ (ఎఎఫ్‌సి)లో బౌట్ గెలిచి చరిత్ర సృష్టించింది. లూయిస్‌విల్లే వేదికగా జరిగిన ఈ గేమ్‌లో బ్రెజిల్ ఫైటర్ రేయాన్నే అమండా డోస్ శాంటోస్‌ను 30-27, 27-30, 29-28 తేడాతో ఓడించి పూజా విజేతగా నిలిచింది. తొలి రౌండ్‌లో ప్రత్యర్థిపై పూజా పైచేయి సాధించగా, రెండో రౌండ్‌లో మాత్రం అమండా డోస్ శాంటోస్ అద్భుతమైన కమ్ బ్యాక్ ఇచ్చింది. ఇక ఫలితాన్ని తేల్చే మూడో రౌండ్‌లో ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. అయితే ఫైనల్ బెల్ మోగే సమయానికి పూజా వరుస కిక్‌లతో అమండా డోస్ శాంటోస్‌ను వెనక్కి నెట్టింది.

కాగా 28 ఏళ్ల పూజా ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్‌నగర్ లోని బుధానా గ్రామంలో జన్మించింది. పూజా వుషు (చైనీస్ యుద్ధ కళ)తో తన పోరాట క్రీడా ప్రయాణాన్ని పూజా తోమర్ ప్రారంభించింది. వుషుగేమ్‌లో పూజ పలు జాతీయ టైటిళ్లను సొంతంచేసుకుంది. ఆ తర్వాత 2012లో సూపర్ ఫైట్ లీగ్‌తో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌లో ఎంట్రీ ఇచ్చింది.

## నార్వే చెస్ టోర్నీ విజేత కారల్ సన్
### మూడో స్థానంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నీల భారత్ టీనేజ్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద మూడో స్థానంలో నిలిచాడు. నార్వేలోని స్టావెంజర్‌లో జరిగిన నార్వే చెస్ టోర్నీలో ఆఖరిదైన 10వ రౌండ్‌లో అమెరికా గ్రాండ్ మాస్టర్ హికరు నకమురాతో క్లాసికల్ గేమ్‌ను ప్రజ్ఞానంద డ్రాగా ముగించాడు. అయితే ఆర్‌మగెడాన్‌లో నకమురాపై ప్రజ్ఞానంద గెలిచాడు. మొత్తం 14.5 పాయింట్లతో ప్రజ్ఞానంద తృతీయ స్థానం దక్కించుకున్నాడు. ఇక వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్ సన్ 17.5 పాయింట్లతో విజేతగా నిలిచాడు. అలాగే నకమురా 15.5 పాయింట్లలో రెండో స్థానం సంపాదించుకున్నాడు. కాగా మహిళల విభాగంలో భారత్ స్టార్లు వైశాలి 12.5 పాయిట్లు, కోనేరు హంపి 10 పాయింట్లతో వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. 19 పాయింట్లతో చైనా గ్రాండ్ మాస్టర్ జు వెన్ టైటిల్‌ను అందుకుంది.




## వరల్డ్ పారా అథ్లెట్‌లో సౌరభ్‌కు రెండు స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెట్ గ్రాండ్ ప్రిలో భారత్‌కు రెండు స్వర్ణాలు లభించాయి. భారత్ యువ పారా అథ్లెట్ సౌరభ్ శర్మ సత్తా చాటి ప్రత్యర్థుల్లో దడ పుట్టించాడు. స్విట్జర్లాండ్‌లోని నోట్విల్ వేదికగా జరుగుతున్న వరల్డ్ పారా అథ్లెట్ గ్రాండ్ ప్రిలోని టీ 12 విభాగం (దృష్టి లోపం)లో 155 మీటర్లు, 5000 మీటర్ల రేసులలో పసిడి పరుగులు తీశాడు. స్వర్ణ పతకాన్ని ముద్దాలన్న పట్టుదల, కసితో ఉన్న ఈ అథ్లెట్ అలవోకగా ఈ రెండు రేసుల్లో విజయం సాధించి బంగారు పతకాలు సాధించాడు.

## ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ విజేత అలోక్‌రాజ్



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్‌లో ఫైనల్ చేరిన తొలిసారే స్పెయిన్ స్టార్ అలోక్‌రాజ్ ఛాంపియన్‌గా రికార్డు సాధించాడు. ఆద్యంతం పట్టుదల కోల్పోకుండా ఆడిన స్పెయిన్ టెన్నిస్ స్టార్ కార్లోస్ అల్‌కరాజ్ కెరీర్‌లో మూడో గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను దగ్గించుకున్నాడు. పారిస్‌లో ముగిసిన టెన్నిస్ సీజన్ రెండో గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఫ్రెంచ్ ఓపెన్‌లో 21ఏళ్ల అల్‌కరాజ్ చాంపియన్‌గా అవతరిం చాడు. 4 గంటల 19 నిముషాల పాటు జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ మూడో ర్యాంక్ అల్‌కరాజ్ 6-3, 2-6, 5-7, 6-1, 6-2తో ప్రపంచ నాలుగోర్యాంకర్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌పై విజయం సాధించాడు. విజేతగా నిలిచిన అల్‌కరాజ్‌కు 24 లక్షల యూరోలు (21 కోట్ల 71 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్‌లోచేరిన ఇద్దరు స్టార్ ఆటగాళ్ల మధ్య జరిగిన సమరం హోరాహోరీగా సాగింది. తొలి సెట్‌లో అలకరాజ్ పై చేయి సాధించగా, రెండో సెట్‌లో జ్వెరెవ్ పుంజుకున్నాడు మూడో సెట్‌లో ఒక దశలో జ్వెరెవ్ 2 -5తో వెనుబడ్డాడు. అయితే జ్వెరెవ్ సంయమనం కోల్పోకుండా ఆడి వరుసగా ఐదు గేమ్‌లు గెలిసి సెట్‌ను 7-5తో సొంతం చేసుకుని టైటిల్ దిశగా అడుగులు వేశాడు. నిర్ణాయక ఐదో సెట్‌లోనూ అల్‌కరాజ్ తన జోరు కొనసాగించాడు. రెండు సార్లు జ్వెరెవ్ సర్వీస్‌ను బ్రేక్‌చేసి తనసర్వీస్‌లను నిలబెట్టుకొని ఈ స్పెయిన్ స్టార్‌నచివరకు విజయకేతనం ఎగురవేశాడు.

## విప్రో చేతికి భారీ ప్రాజెక్ట్!

**ముంబై, జూన్ 10:** వరుస అనిశ్చితుల వల్ల ఖర్చులు తగ్గించుకునేందుకు పలు దేశాలు మార్గాలను వెతుకుతున్నాయి. దీంతో అవి ఐటి సేవలపై వెచ్చించే మొత్తంలో భారీ క్షీణత ఏర్పడింది. ఈ నిర్ణయం ఐటి కంపెనీల ఆదాయాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అయితే పాశ్చాత్య దేశాల్లోని దిగ్గజ సంస్థలతో పోలిస్తే భారతీయ ఐటి కంపెనీల పరిస్థితి కొంత మెరుగ్గా ఉందని చెప్పవచ్చు. దేశీయ ఐటి మేజర్ విప్రో అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. వేలాది కోట్ల విలువైన భారీ ప్రాజెక్టును చేజిక్కించుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా లేఆఫ్స్ కొనసాగుతున్న వేళ, సంస్థ ఉద్యోగులకు ఈ న్యూస్ మంచి భరోసా ఇస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




అమెరికాకు చెందిన ఓ ప్రముఖ కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్ నుంచి ఈ డీల్ చ్చినట్లు విప్రో పేర్కొంది. ఆ సంస్థ ఉత్పత్తుల డెవలప్‌మెంట్‌తో పాటు నిర్వహణ సేవలు కూడా అందించనున్నట్లు చెప్పింది. కాగా ఈ భారీ ఒప్పందం విలువ 4,175 కోట్లు అని వెల్లడించింది. 5 యేళ్ల పాటు సదరు కంపెనీకి తాము సర్వీస్ ఆఫర్ చేయనున్నట్లు స్పష్టం చేసింది. సంస్థను వేగంగా వృద్ధిపథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని విప్రో కొత్త సిఇఒ శ్రీనివాస్ పలియా ఇటీవల ప్రకటించారు. ఇందులో భాగంగా ఇప్పుడు భారీ డీల్ సొంతం చేసుకుంది. ఇది కంపెనీ ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## ఉద్యోగులకు స్టార్టప్‌లు బెస్ట్

**ముంబై, జూన్ 10:** పలు దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు గత మూడేళ్లుగా ఉద్యోగులకు లేఆఫ్స్ చెబుతున్నాయి. ఇబ్బడి ముబ్బడిగా సిబ్బంది సంఖ్యలో కోతలు విధిస్తున్నాయి. దీంతో ఏం చేయాలో అర్థం కాక ఉద్యోగులు తలలు పట్టుకుంటున్నారు. గతంలో కరోనా వల్ల ఇబ్బందులు తలెత్తి తప్పనిసరి పరిస్థితుల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. అయినా సరే అదే పంథాను అనుసరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫ్రెషర్స్‌కు ఉద్యోగాలు అందని ద్రాక్షగా మారాయి. కానీ విచిత్రంగా దిగ్గజ కంపెనీలకు ప్రస్తుతం స్టార్టప్స్ రిప్లేస్ చేస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి సాంకేతికతలలో నైపుణ్యం కలిగిన కొత్త వారిని రిక్రూట్ చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఫౌండిట్ సర్వే ప్రకారం గత యేడాది కాలంలో స్టార్టప్‌ల సంఖ్య 37శాతం పెరిగింది. దీంతో ఉద్యోగాల కల్పన కూడా 14శాతం వృద్ధి చెందినట్లు తెలుస్తోంది. దాదాపు అన్ని స్టార్టప్‌లు సగానికిపైగా ఫ్రెషర్స్‌ని రిక్రూట్ చేసుకుంటున్నాయి. ఐటి రంగంలోనూ ఫ్రెషర్స్ నియామకాల్లో 23శాతం మేర వృద్ధి కనిపించింది.

ఇక ఎడ్‌టెక్, ఫిన్ టెక్, మీడియా రంగాల్లో నియామకాలు పెరుగుతూ పోతున్నాయి. వీటితో పాటు ఆర్థిక సేవలు, బీమా రంగాల్లోనూ కొన్ని కంపెనీలకు పెద్దపీట వేస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోతిలాల్ ఓస్వాల్ దాదాపు 5వందలమందిని ఇదేవిధంగా క్యాంపస్ నుంచి రిక్రూట్ చేసుకుంది. ఈస్థాయిలో ఫ్రెషర్స్‌కు స్టార్టప్స్ అవకాశాలు కల్పించడానికి కారణాలులేకపోలేదు. అంకుర సంస్థలన్నీ పెద్ద మొత్తంలో వెచ్చించి ఉద్యోగులను నియమించుకునే పరిస్థితి ఉండదు. ప్రస్తుతం మంచి బూమ్‌లో ఉన్న టెక్నాలజీలకు సంబంధించిన నిపుణుల కోసం భారీగా ప్యాకేజీలు ఆఫర్‌చేయాల్సి ఉంటుంది. కానీ ఫ్రెషర్స్‌కి అంత ఇవ్వాల్సిన అవసరం ఉండదు.


## బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ!

**న్యూఢిల్లీ, జూన్ 10:** బజాజ్ ఫైనాన్స్ అనుబంధ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ ఐపిఒ కోసం సెబీకి దరఖాస్తు చేసుకుంది. రూ.7వేల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఇందులో రూ.4వేల కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజా షేర్లుగా జారీ చేయనుంది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ మాతృ సంస్థ బజాజ్ ఫైనాన్స్‌కు చెందిన రూ.3వేల కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. అప్పర్ లేయర్ కలిగిన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు 2025 నాటికి స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అవ్వాలని ఆర్‌బిఐ నిబంధనలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో బజాజ్ హౌసింగ్ ఐపిఒకు సిద్ధమవుతోం ది. సమీకరించిన నిధులను భవిష్యత్తు మూలధన అవసరాలకు కంపెనీ వెచ్చించనుంది. ఇప్పటికే ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ఇండియా షెల్టర్ ఫైనాన్స్ స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్టయ్యాయి. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ నాన్ డిపాజిట్ టేకింగ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీగా రిజిస్టర్ అయ్యింది. ఇల్లు, కమర్షియల్ ప్రాపర్టీ ఆస్తుల కొనుగోలు, నిర్మాణానికి ఈ సంస్థ రుణాలను అందిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,731 కోట్ల నికర లాభాన్ని కంపెనీ ప్రకటించింది. కోటాక్ మహీంద్రా కేపిటల్ కంపెనీ లిమిటెడ్, బోఫా సెక్యూరిటీస్ ఇండియా లిమిటెడ్, ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, గోల్డ్‌మన్ శాక్స్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్ ఈ పబ్లిక్ ఇష్యూకు బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి.




## ఆర్‌బిఐ నివేదికలో అన్‌క్లెయిమ్ డిపాజిట్స్

**న్యూఢిల్లీ, జూన్ 10:** భారతీయ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొత్తం పెరుగుతోంది. భారతీయ రిజర్వ్ బ్యాంకు వార్షిక నివేదికలో ఈ సమాచారం అందించింది. భారతీయ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని మొత్తం 26శాతం పెరిగింది. 78,213 కోట్లు బ్యాంకుల్లో ఉన్నాయి. ఎవరూ దానిని క్లెయిమ్‌చేయలేదు. మార్చి 2023 వరకు డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌లో రూ.62,225 కోట్లు జమ అయ్యాయి. బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం, 2022 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.32,934 కోట్లుగా ఉన్నాయి. కానీ దానితో పోలిస్తే 2023 మార్చి చివరి నాటికి ఈ మొత్తం రూ.42,272 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో 28శాతం వృద్ధి నమోదైంది. ఈ సారి ఆర్‌బిఐ వార్షిక నివేదికలో క్లెయిమ్ చేయని మొత్తం 26శాతం పెరిగి రూ.78,213 కోట్లకు చేరుకుంది. అన్‌క్లెయిమ్ చేయని డిపాజిట్లు అంటే వివిధ బ్యాంకులు వార్షిక ప్రాతిపదికన ఖాతాలను సమీక్షిస్తాయి. ఏ బ్యాంకు ఖాతాల్లో ఎలాంటి లావాదేవీలు లేవు. గత 10 సంవత్సరాల్లో ఏ డిపాజిటర్ కూడా ఏదైనా ఫండ్‌ను డిపాజిట్ చేయనట్లఇతే లేదా ఏదైనా ఖాతా నుంచి ఏదైనా మొత్తాన్ని విత్‌డ్రా చేయకపోతే, ఈ కాలంలో ఖాతాలో ఉన్న మొత్తాన్ని అన్‌క్లెయిమ్ చేయని డిపాజిట్‌గా పరిగణిస్తారు. ఇది కాకుండా, బ్యాంకులు ఈ మొత్తానికి సంబంధించి కస్టమర్లను సంప్రదించడానికి కూడా ప్రయత్నిస్తాయి. క్లెయిమ్ చేయని ఖాతాలను బ్యాంకులు ఆర్‌బిఐకి నివేదిస్తాయి. ఈ మొత్తం అన్‌క్లెయిమ్ చేయని డిపాజిట్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌కు జమ చేయబడుతుంది. మీమొత్తం బ్యాంకులో క్లెయిమ్ చేయకుండా పడి ఉంటే, మీరు ఆర్‌బిఐ యుడిజిఎఎం పోర్టల్ దారా క్లెయిమ్ చేయవచ్చు. ఈ పోర్టల్‌కి వెళ్లి డిపాజిట్ చేసిన మొత్తాన్ని సులభంగా క్లెయిమ్ చేసుకోవచ్చు. యుడిజిఎఎం పోర్టల్‌లో మీ రిజిస్ట్రేషన్ తర్వాత, మీరు లాగిన చేయడం ద్వారా క్లెయిమ్ చేయని మొత్తాన్ని తనిఖీ చేయవచ్చు. మీరు క్లెయిమ్‌ను కూడా ఫైల్ చేయవచ్చు. లేదా సంబంధిత బ్యాంక్‌ని సంప్రదించవచ్చు.




## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కీలక నిర్ణయం..

**ముంబై, జూన్ 10:** ప్రైవేట్ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకుగా హెచ్‌డిఎఫ్‌సి తన కస్టమర్లకు సేవలందిస్తోంది. తాజాగా ఇటీవల ఓ కీలక ప్రకటన చేసింది. దీని వల్ల ఎంతో మంది ప్రభావితం కానున్నారు. తనకు కొంత మార్జిన్ తగ్గినా వినియోగదారుకలు బెనిఫిట్ అందించాలని చూస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న వారికి ఈ న్యూస్ ఊరటనిస్తుంది. ఎందుకంటే కొత్తగా రుణాలు తీసుకుంటున్న, ఇప్పటికే లోన్ పొందిన వారిపై కొంత భారాన్ని తగ్గించాలని బ్యాంకు భావిస్తోంది. రుణాలపై వడ్డీరేట్లను సవరించాలని చూస్తోంది. ఎంసిఎల్‌ఆర్ దిగిరావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఎంసిఎల్‌ఆర్ రేట్లు 8.95శాతం నుంచి 9.5శాతం మధ్య కొనసాగుతున్నాయి. అయితే రెండేళ్ల కాలానికి లెండింగ్ రేట్లను 5 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు హెచ్‌డిఎఫ్‌సి వెల్లడించింది. కాగా ఇతర రుణ రేట్లు మాత్రం యధాతథంగా కొనసాగుతాయని పేర్కొంది. బ్యాంకులు ఎంసిఎల్‌ఆర్ కంటే తక్కువ వడ్డీకి రుణావుల ఇవ్వవు. కాబట్టి దాన్ని కనీస వడ్డీ రేటుగా భావించవచ్చు. హోం లోన్ వంటి దీర్ఘకాలిక రుణాలు పొందిన వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భారీ మొత్తంలో చెల్లించాల్సిన ఇఎంఐ భారం కొంత తగ్గుతుంది. తద్వారా అదికాస్తా తొందరగా పూర్తి అవుతుంది.




## వాణిజ్యం

### ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు అలర్ట్..

**న్యూఢిల్లీ, జూన్ 10:** పన్ను చెల్లింపుదారులందరూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఐటిఆర్ అంటే ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయాలి. అటువంటి పరిస్థితిలో ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడానికి చివరి తేదీని ఆదాయపుపన్ను ఫారమ్‌లను విడుదల చేసింది. ఆడిట్ చేయని వారి కోసం ఐటిఆర్ ఫైల్ చేయడానికి చివరి తేదీ 31 జులై 2024. గడువు తేదీకి ముందు అంటే 31 జులై 2024లోపు రిటర్న్‌ను ఫైల్ చేస్తే, మీరు చాలా ప్రయోజనాలను పొందుతారు. మొదటి ప్రయోజనం ఏమిటంటే మీరు దీనికి ఎటువంటి అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. మీరు సాధారణంగా టిడిఎస్‌ని కూడా క్లెయిమ్ చేసుకోవచ్చు. మీరు ఆదాయం గురించి పూర్తి




సమాచారాన్ని సమర్పించవచ్చు. కానీ ఏదైనా సమాచారం లేకపోయినప్పటికీ, ఆదాయపు పన్ను స్టేట్‌మెంట్‌ను సమరించడానికి మీకు డిసెంబర్ 31, 2024 వరకు సమయం ఉంటుంది. ఐటిఆర్ ఫైల్ చేయడానికి అవసరమైన కొన్ని పత్రాలను కలిగి ఉండడం చాలా ముఖ్యం. ఐటిఆర్ ఫైల్ చేయడానికి ఆదాయ రుజువు అవసరం. డబ్బు ఎక్కడి నుంచి వస్తుంది అనే పూర్తి వివరాలు మీ దగ్గర ఉండాలి. ఇది కాకుండా, మీరు ఏదైనా బీమా, వైద్య బీమా, గృహ రుణం, పెన్షన్ పథకంలో డిపాజిట్లు, భూమి అమ్మకం, ఇతర వనరుల నుంచి వచ్చే ఆదాయం వంటి ఏవైనా తగ్గింపులను ఎక్కవ చేశారు వంటి మొత్తం సమాచారాన్ని ఆదాయపు పన్ను శాఖలకు సమర్పించడం ముఖ్యం. ఏఐఎస్ అంటే ఆదాయపు పన్ను శాఖ వార్షిక సమాచార ప్రకటన ఉంది. అందులో మీ వద్ద ఉన్న సమాచారం ఆదాయపు పన్ను శాఖ వద్ద కూడా ఉంది. అందుకే క్రాస్ చెక్ చేయడం ముఖ్యం.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.